జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 206 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 27-10-2026 పేజీలు 15 వేల 5/-

## ప్రధాని మోదీ తప్పుకునేదే లేదు..

### ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ కౌంటర్




**న్యూఢిల్లీ, అక్టోబర్ 26 :** ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తాజాగా ఘాటుగా స్పందించింది. 'దేశ వ్యతిరేక శక్తులకు మేము చెప్పేదేంటంటే.. ప్రధాని మోదీ తప్పుకునే ప్రసక్తే లేదు' అని ఎక్స్ వేదికగా కామెంట్ చేసింది. ఇటీవల పట్నాలో బిహార్ తొలి ముఖ్యమంత్రి శ్రీకృష్ణ సింగ్ జయంతి కార్యక్రమంలో ఖర్గే మాట్లాడుతూ ప్రధాని మోదీతో పాటూ ఆయన తండ్రి కూడా తప్పుకోవాల్సిందే అని వ్యాఖ్యానించడం కాంట్రవర్సీకి దారి తీసిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ పదవి నుంచి తప్పుకోరంటూ సభకు వచ్చిన ఓ వ్యక్తి పెద్దపెట్టున నినాదాలు చేయడంపై ఖర్గే ఈ మేరకు కామెంట్ చేశారు. ఖర్గే వ్యాఖ్యలపై హోం మంత్రి అమిత్ షా కూడా ఆదివారం మండిపడ్డారు. ప్రధాని మోదీ, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పదే పదే అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖర్గే వ్యాఖ్యలు అన్ని హద్దులూ దాటాయని చెప్పారు. రాహుల్ గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ పదే పదే మర్యాద మరిచి హద్దు మీరుతోందని చెప్పారు. ఖర్గే క్షమాపణ చెప్పాలంటూ బీజేపీ శ్రేణులు కూడా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో నిరసనలకు తెరతీశాయి. బీజేపీ విమర్శలపై కాంగ్రెస్ నేత పవన్ ఖేరా కూడా స్పందించారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే వచ్చి వెళ్లిన నేపథ్యంలో జరిగిన శుద్ధీకరణ కార్యక్రమానికి బీజేపీ క్షమాపణలు చెప్పాలని అన్నారు. ప్రధాని మోదీ సిద్ధాంతాలకు మూలమైన ఆర్ఎస్ఎస్‌ను ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారని చెప్పారు.

## హైదరాబాద్‌లో బాలిక అదృశ్యం

- 13 ఏళ్ల సమ్రీన్ బేగం కోసం గాలింపు
- మహిళతో కలిసి వెళ్లినట్లు సీసీటీవీలో గుర్తింపు
- కుమార్తె ఆచూకీ కోసం తల్లి విజ్ఞప్తి

16

# తుమ్మిడిహెట్టి బ్యారేజీపై కీలక చర్చలు

## 152 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి తెలంగాణ ప్రతిపాదన

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవేంద్ర ఫడ్నవీస్ భేటీ
- ముంపు భూములకు పరిహారం చెల్లించేందుకు సిద్ధం
- అధ్యయనానికి అధికారుల కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదన



**హైదరాబాద్, అక్టోబర్ 26 :** తెలంగాణ సాగునీటి అవసరాలకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక చర్చలు జరిగాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముంబైలోని సహ్యాద్రి ప్రభుత్వ అతిథి గృహంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశమైంది. ఈ భేటీలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికా రులు పాల్గొన్నారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం, దాని ఎత్తు, నీటి లభ్యత, ముంపు ప్రభావం, సాంకేతిక అంశా లపై సమగ్రంగా చర్చించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేం దుకు ఇరు రాష్ట్రాలు పరస్పర సహకారంతో పనిచేయా ల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించారు. సమావే శం ప్రారంభంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజెంటేషన్ ద్వారా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చారిత్రక, సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రస్తావిస్తూ, అపారమైన సహజ వనరులు ఉన్నప్పటికీ ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోయి ఉందని తెలిపారు. ముఖ్యంగా గిరిజనులు, ఆదివాసీలు సాగునీరు, తాగునీరు, ఉపాధి అవకాశాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహారాష్ట్ర ప్రతినిధి బృందం దృష్టికి తీసుకెళ్లారు. 1975 అక్టోబర్ 6న అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మహారాష్ట్ర ముఖ్య మంత్రి ఎస్.బి. చవాన్ మధ్య కుదిరిన ఒప్పందం నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టు కోసం జరిగిన ప్రయత్నాలను వివరించారు. ఐదు దశాబ్దాలుగా అనేక ప్రతిపాదనలు, చర్చలు జరిగినప్పటికీ ఆశించిన పురోగతి సాధించలేక పోయామని పేర్కొన్నారు. 2016లో బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయిస్తూ ఒప్పందం కుదిరిందని గుర్తుచేస్తూ, ఆ ఎత్తుతో తెలంగాణ తాగునీరు, సాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరడం కష్టమని వివరించారు. ప్రస్తుత విద్యుత్తు అవసరాలు, పంపింగ్ వ్యయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులు, ప్రాజెక్టు నిర్వహణ ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తుతో నిర్మించే ప్రతిపాదన ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి వివరించారు. సాధ్యమైనంత వరకు గురుత్వాకర్షణ శక్తితో నీటిని తరలించే అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యుత్తు వినియోగం, నిర్వహణ వ్యయాన్ని తగ్గించవచ్చని తెలిపారు. బ్యారేజీ ఎత్తు పెంపు వల్ల మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో అమల్లో ఉన్న భూసేకరణ నిబంధనలు, పరిహార విధానం ప్రకారం ప్రభావిత రైతులకు న్యాయం చేస్తామని వెల్లడించారు. ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు అందించడంతోపాటు తాగునీటి అవసరాలను తీర్చేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

మిగతా 16లో...



## ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై వివాదం

- ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ ఫిర్యాదు
- ఓట్ల నమోదు ప్రక్రియలో అక్రమాలంటూ ఆరోపణలు
- రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిపై ఫిర్యాదు చేసిన నేతలు
- సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి

16 లో..



## మీ బాధను అర్థం చేసుకుంటా..

### ఢిల్లీ వ్యాపారులకు రాహుల్ హామీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 26 :** ఢిల్లీలో ప్రతి వ్యాపారికీ అండగా ఉంటానని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారు. ఢిల్లీ వ్యాపారుల బాధను అర్థం చేసుకుంటున్నామని ఎక్స్‌లో ఆయన హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం మెట్రో సేవలను నిలిపివేసి, రహదారులను మూసివేసి, దేశ రాజధాని ఢిల్లీని దిగ్బంధం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఓటు చోరీ జరిగితే ఏదీ సురక్షితం కాదన్నారు. 'మీ (వ్యాపారులు) దుకాణం, మీ పొదుపు, మీ పిల్లల భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడతాయి. ఓటుచోరీ ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నేను విజ్ఞప్తి చేస్తున్నా. ఆయనను తొలగిస్తే 30 సెకన్లలోనే ఆందోళనలు ఆగిపోతాయి' అని రాహుల్ పేర్కొన్నారు.

# ఆరేళ్ల బాలికపై అఘాయిత్యం..



- చిన్నారి మృతి - ప్రకాశం జిల్లాలో హృదయవిదారక ఘటన
- అమ్మమ్మ వద్ద ఉంటున్న చిన్నారిపై దారుణం
- నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన స్థానికులు
- ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు

**ఒంగోలు, అక్టోబర్ 26 :** ప్రకాశం జిల్లాలోని నాగులుప్పలపాడు మండలం చదలవాడ ప్రాంతంలో ఆరేళ్ల బాలికపై లైంగిక దాడి జరిగి, అనంతరం చిన్నారి మృతి చెందినట్లు వెలుగులోకి వచ్చిన ఘటన తీవ్ర కలకలం రేపింది. తల్లిదండ్రులు కూలీ పనుల నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లడంతో బాలిక తన అమ్మమ్మ వద్ద ఉంటున్నట్లు సమాచారం. అదే కాలనీకి చెందిన ఆనంద్ అనే వ్యక్తి ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఇంటి బయట నిద్రిస్తున్న చిన్నారిని తీసుకెళ్లినట్లు ఆరోపణలు వచ్చాయి. అనంతరం బాలికపై అఘాయిత్యానికి పాల్పడి ఆమె మరణానికి కారణమైనట్లు ప్రాథమిక సమాచారం వెల్లడిస్తోంది. చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటన గురించి తెలుసుకున్న స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అందిన సమాచారం ప్రకారం, నిందితుడు బాలికను ఇంటి బయట నుంచి తీసుకెళ్లిన అనంతరం లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాత చిన్నారి మృతదేహాన్ని ఇంటి సమీపంలో ఉన్న కుర్చీలో కూర్చోబెట్టి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. చిన్నారి కనిపించకపోవడం, అనంతరం జరిగిన పరిణామాలతో స్థానికులు అప్రమత్తమై నిందితుడిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. బాలిక మరణానికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఘటన అనంతరం స్థానికులు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, స్థానికుల నుంచి వివరాలు తెలుసుకుంటున్నారు. నిందితుడిపై వచ్చిన ఆరోపణలను నిర్ధారించేందుకు అవసరమైన ఆధారాలను సేకరిస్తున్నారు. పోస్టుమార్టం నివేదికతో పాటు ఇతర సాక్ష్యాల ఆధారంగా బాలిక మరణానికి గల కారణాలను నిర్ధారించే అవకాశం ఉంది. చిన్నారి తల్లిదండ్రులు ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లిన నేపథ్యంలో ఆమె అమ్మమ్మ వద్ద ఉంటున్నట్లు తెలిసింది. కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆవేదనకు కారణమైంది. బాలికల భద్రత, పిల్లలపై నిఘా, పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై అప్రమత్తత ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. అయితే చిన్నారుల భద్రత బాధ్యతను కుటుంబాలపైనే పరిమితం చేయకుండా, సమాజం మొత్తం బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నేరాలకు సంబంధించిన వాస్తవాలు అధికారిక విచారణ ద్వారా వెలుగులోకి రావాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. నిందితుడి పాత్ర, ఘటనకు దారితీసిన పరిస్థితులు, సేకరించిన ఆధారాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. చిన్నారి మృతికి సంబంధించిన పూర్తి వివరాలను నిర్ధారించేందుకు పోస్టుమార్టం నివేదిక, సాక్షుల వాంగ్మూలాలు కీలకం కానున్నాయి. పిల్లలపై లైంగిక దాడుల వంటి నేరాల విషయంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఘటనకు సంబంధించి అధికారికంగా వెల్లడయ్యే వివరాల ఆధారంగానే తుది నిర్ధారణకు రావాల్సి ఉంటుంది.

### ఎస్ఐఆర్ సహా అన్ని నిర్ణయాలు

# ఏకగ్రీవంగానే తీసుకున్నాం

### ఈసీ అఫిడవిట్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 26 :** సీఈసీ పనితీరుపై దాఖలైన పిటిషన్‌పై ఎన్నికల సంఘం తాజాగా సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. ఎస్ఐఆర్‌తో సహా అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది. కేవలం ఒకే ఒక్క వార్తా కథనం ఆధారంగా పిటిషన్ వేశారని సుప్రీంకోర్టుకు ఈసీ తెలిపింది. సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించిన అఫిడవిట్‌ను ఈసీ సమర్పించింది. జూన్ 2025, అక్టోబర్ 2025, మే 2026 నాటి మూడు ఎస్ఐఆర్ ఉత్తర్వులు కమిషన్ ఏకగ్రీవ నిర్ణయాలేనని తెలిపింది. ఫైళ్ల కదలిక సమయంలో సీఈసీ లేదా కమిషనర్లు రాసే నోట్స్, సూచనలు తుది నిర్ణయాలు కావని స్పష్టం చేసింది. ఫైళ్లు ఇద్దరు కమిషనర్లకు చేరిన తర్వాతే సీఈసీ వద్దకు వెళ్తాయని తెలిపింది. అందరి అభిప్రాయాల ఆధారంగా తుది నిర్ణయం ఉంటుందని తెలిపింది. అధికార పరిధి దాటి ఉత్తర్వులు జారీ చేసే ఏ అధికారిపైన అయినా కఠిన చర్యలు ఉంటాయని కూడా తెలిపింది. జూలై 28న డిప్యుటేషన్‌పై ఉన్న ఓ అదనపు కార్యదర్శి జారీ చేసిన పని విభజన ఉత్తర్వు నేపథ్యంలో ఈ కామెంట్స్ చేసింది. ఉత్తర్వు వెలువడిన మరుసటి రోజే కేబినెట్ సెక్రటరీకి




ఇద్దరు ఈసీలు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఆ తరువాత జూలై 30న ఇద్దరు ఈసీల ఉమ్మడి ఆదేశాలతో జూలై 28 నాటి ఆదేశాల అమలు నిలిచిపోయింది. డిక్లరేషన్ ఫారం గురించి కూడా ఈసీ కీలక వ్యాఖ్యలు చేసింది. ఫారం-6ను సవరించే అధికారం కేంద్రానిదేనని తెలిపింది. ఎస్ఐఆర్ (ూ×=) డిక్లరేషన్ పూర్తిగా వేరొక పత్రమని స్పష్టం చేసింది. అక్టోబర్ 21 నుంచి ఆన్‌లైన్‌లోనూ ఫారం-6, డిక్లరేషన్ వేర్వేరుగా కనిపించేలా మార్పులు చేసినట్టు వెల్లడించింది. మ్యాపింగ్ కాని ఓటర్లకు విచారణకు రావాల్సిన పనిలేదని తెలిపింది. బీఎల్ఓలే ఇళ్లకు వెళ్లి పత్రాలు సేకరిస్తారని ఈసీ పేర్కొంది. ఈఆర్ఓ (జు=ూ) ఆదేశం లేకుండా ఈసీఐనెట్‌లో ఒక్క ఓటు కూడా చేర్చడం లేదా తొలగించడం జరగదని చెప్పింది. ఈసీఐనెట్ భద్రత కోసం ఐఐటీ, ఐఐఎస్సీ నిపుణులతో ఓ కమిటీని ఏర్పాటు చేసినట్టు కూడా ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో తెలిపింది.

### బంగాళాఖాతంలో తీవ్రతుఫాన్‌గా

# బలపడిన 'అర్నబ్'

**అమరావతి, అక్టోబరు 26 :** బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా 'అర్నబ్' బలపడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. రానున్న 12 గంటల్లో అతి తీవ్ర తుఫాన్‌గా మారే అవకాశం ఉందని తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా తుఫాన్ కదులుతోందని చెప్పారు. విశాఖపట్నం, గోపాల్‌పూర్‌కు 490



కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపారు. కాకినాడకు 560 కిలోమీటర్ల, మచిలీపట్నానికి 660, బాపట్లకు 730 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని వివరించారు. ఎల్లుండి ఉదయం బాపట్ల - విశాఖపట్నం మధ్య యానాం సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ప్రఖర్ జైన్ తెలిపారు. గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అన్నారు. రేపు(మంగళవారం), ఎల్లుండి (బుధవారం) రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని చెప్పారు. అక్కడక్కడా అత్యంత భారీ వానలు పడతాయని వెల్లడించారు. రేపు (మంగళవారం) కోస్తా తీరం వెంబడి గంటకు 90 నుంచి 100 వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు. చెట్లు, భారీ హోర్డింగులు, శిథిల భవనాల వద్ద ఉండవద్దని హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్ష సూచన ఉందని తెలిపారు. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, అనకాపల్లి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ప్రఖర్ జైన్ అన్నారు. పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# ముంబైలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కీలక సమావేశం



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 26:** తెలంగాణకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీకి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తో సమావేశమయ్యారు.ముంబైలోని సహ్యాద్రి ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన ఈ భేటీలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు .తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంపై ఈ సమావేశంలో కీలకమైన చర్చలు జరిగాయి. బ్యారేజీ ఎత్తు పెంపు, నీటి లభ్యత, ముంపు ప్రభావం, ఇతర సాంకేతిక అంశాలపై సమగ్రంగా చర్చించారు.సమావేశం ప్రారంభంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రజెంటేషన్ ద్వారా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, సంస్కృతి, గిరిజనుల జీవన పరిస్థితులు, ఆర్థిక వెనుకబాటతనాన్ని మహారాష్ట్ర ప్రతినిధి బృందం దృష్టికి తీసుకెళ్లారు.సుసంపన్నమైన చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉన్నప్పటికీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడిపోయిందని తెలిపారు. గిరిజనులు, ఆదివాసీలకు అభివృద్ధి ఫలాలు అందలేదన్నారు. ఆర్థిక అవకాశాలు లేకపోవడం, వెనుకబాటుతనం కారణంగా గతంలో నక్సలిజం వంటి సమస్యలు తలెత్తిన పరిస్థితులను వివరించారు.ఆ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు 1975 అక్టోబర్ 6న అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, ఎస్ బీ చవాన్ గారి మధ్య కుదిరిన ఒప్పందం నుంచి.. వివిధ దశల్లో జరుగుతున్న ప్రయత్నాలను తెలిపారు. 5 దశాబ్దాలుగా అనేక ప్రతిపాదనలు, చర్చలు జరిగాయని గుర్తుచేశారు. అయినప్పటికీ ఆశించిన పురోగతి సాధించలేకపోయామన్నారు.2016లో తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయిస్తూ ఒప్పందం కుదిరిందని గుర్తుచేశారు. అయితే, ఈ ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తే తెలంగాణ ప్రాంత తాగు, సాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరవని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ప్రస్తుత విద్యుత్ అవసరాలు, ఇంధన వ్యయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రాజెక్టు నిర్వహణ వ్యయం కూడా ముఖ్యమైన అంశమన్నారు. అందుకే గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.ఈ పరిస్థితుల్లో తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తుతో నిర్మించడమే అత్యంత ప్రయోజనకరమైన ప్రత్యామ్నాయమని వివరించారు. సాంకేతిక, నిర్వహణ, ఆర్థిక అంశాల పరంగా ఈ ప్రతిపాదనకు ఉన్న ప్రాధాన్యాన్ని మంత్రి తన ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.బ్యారేజీ నిర్మాణంతో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. మహారాష్ట్రలో అమల్లో ఉన్న భూసేకరణ నిబంధనలు, ఆ రాష్ట్ర పరిహార విధానం ప్రకారం రైతులకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు.

**రెండు రాష్ట్రాలకు వారధి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ – మహారాష్ట్ర మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేశారు. పూర్వ హైదరాబాద్ సంస్థానంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రస్తావించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధానంగా వెనుకబడిన అటవీ ప్రాంతమని తెలిపారు.అక్కడి గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను మహారాష్ట్ర సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కొమురం భీమ్ సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాటాన్ని గుర్తుచేశారు. ఆ పోరాట కాలం నుంచి ఆదిలాబాద్ ప్రాంత ప్రజలు సాగు, తాగునీటి సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపా .దశాబ్దాలుగా వారి ఆకాంక్షలు నెరవేరలేదని, ఆదిలాబాద్ గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని కోరారు.దేశ రక్షణ, జాతీయ వ్యూహాత్మక ప్రయోజనాల పరంగా ఆదిలాబాద్ ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యతను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయం అందుబాటులోకి వస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఊతమిస్తుందని తెలిపారు .మహారాష్ట్ర లోని సరిహద్దు ప్రాంతాలకూ ప్రయోజనం కలుగుతుందని వివరించారు. విమానాశ్రయంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో రవాణా సదుపాయాలతో పాటు ఆర్థిక కార్యకలాపాలు, అభివృద్ధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదన్నారు. రెండు రాష్ట్రాలను భౌతికంగా అనుసంధానించే వారధిగా కూడా నిలుస్తుందన్నారు.వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి రెండు రాష్ట్రాల సహకారం అవసరమన్నారు. పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సహకరించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.

**సానుకూలంగా స్పందించిన మహారాష్ట్ర సీఎం**

తెలంగాణ ప్రతిపాదనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. సరిహద్దులోని ఆదిలాబాద్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తన అమ్మమ్మ తెలుగు మాట్లాడతారని ఈ సందర్భంగా ప్రస్తావించారు.తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును పెంచాలన్న తెలంగాణ అభ్యర్థనను మరోసారి పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే, తుది నిర్ణయానికి వచ్చే ముందు పలు అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక, పర్యావరణ, పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు.మహారాష్ట్రకు, తమ ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకపోతే 148 మీటర్ల ఎత్తు ఒప్పందాన్ని పున: పరిశీలించేందుకు అభ్యంతరం లేదన్నారు. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫడ్నవీస్ స్పష్టం చేశారు. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.స్నేహభావం, సోదరభావంతో మంచి పొరుగు రాష్ట్రాలుగా ముందుకు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. గతంలో ఇతర రాష్ట్రాలతో మహారాష్ట్ర పలు అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకుందని గుర్తుచేశారు. పరస్పర చర్చలు, సహకారంతో ఆయా సమస్యలకు పరిష్కారం కనుగొన్నామని వివరించారు.తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో కేంద్ర జల సంఘం జఔజ తన పరిధిలో అవసరమైన అధ్యయనాలు చేపడుతుందని తెలిపారు. సాంకేతిక పరిశీలనలు కొనసాగిస్తుందన్నారు.ఈలోపు రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ఫడ్నవీస్ ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యతపై కమిటీ సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములు, ప్రభావిత ప్రాంతాలను పరిశీలించాలన్నారు. పరిహారం, ఇతర సాంకేతిక అంశాలను కూడా అధ్యయనం చేయాలని చెప్పారు.ముంపు ప్రభావం, ప్రభావిత భూముల విస్తీర్ణంపై రెండు రాష్ట్రాల అంచనాలను పరిశీలించాలని సూచించారు. ఇరు రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైతే ప్రత్యామ్నాయాలను కూడా అధ్యయనం చేయాలన్నారు. రెండు రాష్ట్రాల అధికారులు, సాంకేతిక నిపుణులు సంప్రదింపులు జరపాలని సూచించారు. తదుపరి సమావేశాల నిర్వహణ, కాలపరిమితులను నిర్ణయించాలన్నారు. ప్రాజెక్టుపై ముందుకు వెళ్లేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.దేశంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఇరువురు ముఖ్యమంత్రులు పునరుద్ఘాటించారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. గిరిజనులు, ఆదివాసీలు, అభివృద్ధి అవకాశాలు అందని వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

# పిల్లలకు పోషకాపరం అందుతోందా

## పోషకాహార లోపం ఎందుకు కొనసాగుతుంది -అనురాధ రావు - బాలల హక్కుల సంఘం ప్రెసిడెంట్

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 26:** 2006 సంవత్సరం నుండి ప్రపంచవ్యాప్తంగా పిల్లల ఆకలి, పోషకాహర లోపం పరిస్థితులను గ్లోబల్ హంగర్ ఇండెక్స్ అంచనా వేస్తుంది అని అనురాధ రావు - బాలల హక్కుల సంఘం ప్రెసిడెంట్ తెలిపారు.ఈ సూచితో అంచన వేయడానికి నాలుగు అంశాలను పరిశీలిస్తారు.(1): పిల్లల్లో పోషకాహరం తగినంతగా అందని వారి శాతం.(2): ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో వయసుకు తగ్గ ఎత్తు లేకపోవడం.(3): ఐదు సంవత్సరాల లోపు పిలల్లో ఎత్తుకు తగిన బరువు లేక పోవడం.(4): ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటు.తాజా గణాంకాలు:(1): 9.8శాతం జనాభ పోషకాహర లోపంతో బాధపడుతున్నారు.(2): 29.3శాతం ఐదేళ్ళ లోపు పిల్లల్లో వయసుకు తగ్గ ఎత్తు లేరు.(3): 19% ఐదేళ్ళ లోపు పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు లేరు.(4): 2.7% ఐదేళ్ళ లోపు పిల్లలు మరణిస్తున్నారు.2026 సం॥నికి గ్లోబర్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం 122 దేశాల్లో భారతదేశం 100వ స్థానంలో ఉంది, 24.1 స్కోరుతో తీవ్రత వర్గంలో మన దేశం ఉంది అంటే తీవ్ర పోషకాహర లోపం ఉన్న పిల్లల వరుసలో.ఒక వైపు అభివృద్ధి చెందింది, దూసుకెళ్తున్నాం అభివృద్ధిలో అని చెబుతున్నాం, ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించాం .79 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో ఇంకా పిల్లలకు పౌష్టికాహరం అందించలేని దేశంగా గుర్తింపు మెచ్చుకున్నాం. కాని మన దేశ భవిష్యత్తు అయిన పిల్లల విషయంలో మనం వెనుక బడి ఉన్నాం అని తెలుస్తుంది .దీనికోసం ప్రభుత్వ పథకాలు లేవా అంటే ఉన్నాయి , పోషణ్ అభియాన్, ౹ాశింష్టుఅ 2.0 వంటి పథకాలు ఉన్నాయి. నిధులు విడుదల చేస్తున్నారు.అంగన్ వాడి సెంటర్స్ ద్వారా ఈ పథకాలు అమలు చేస్తున్నారు. కాని పిల్లలకు అవి అందుతున్నాయా?ఈ అంగన్ వాడి సెంటర్స్ పిల్లలను గుర్తిస్తున్నారా? ఎవరికి ఆహారం అందడం లేదు, పోషకాహర లోపంతో ఉన్న పిల్లలు ఎక్కడెక్కడ ఉన్నారు, వారికి కావల్సిన వైద్యం, ఆహారం అందిస్తున్నారా? ఈ గణాంకాలు చూశాక పుర్తిగా పర్యవేక్షణ లోపం అని బాలల హక్కుల సంఘం భావిస్తున్నది.పిల్లల్లో పోషకాహర లోపానికి కారణం పేదరికం, ఆహర భద్రత లేక పోవడం, పారిశుధ్య సమస్యలు, వైద్యం అందక పోవడం లాంటి అనేక సమస్యలు ఉన్నాయి. అన్ని




శాఖలు సమన్వయంగా పనిచేస్తే ఖచ్చితంగా సమస్యను అధిగమించవచ్చు. పిల్లలకు పౌష్టికాహరం అందించడం దానం కాదు, అది వారి హక్కుదేశభి వృద్ధి అంటే కేవలం పెద్ద భవనాలు, రహదారులు, వందే భారత్ రైళ్ళు, మంత్రులు విదేశాల పర్యటనలు కాదు.ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఆకలితో విద్యకు దూరం కాకుడదు. పోషకాహ లోపంతో భవిష్యత్తును కోల్పోకూడదు. పిల్లల హక్కులు కేవలం కాగితాలకు పరిమితం కాదు, వారి జీవితాల్లో అమలు ఉన్నప్పుడే వారి ఎదుగుదల కనిపిస్తూంది. దేశ సంపద అయిన పిల్లలకు పోష కాహరం అందించ లేకపోతే అభివృద్ధికి అర్థం లేదు.పిల్లల హక్కుల కోసం మనం మన గొంతు విసిపిద్దాం. మీ ప్రాంతాల్లో అంగన్ వాడి సెంటర్స్ నాణ్యమైన పోషకాహారాన్ని పిల్లలకు అందిస్తున్నారా? కామెంట్ రూపంలో తెలపండి .అన్ని పథకాలు ఉన్నాయి కాని ఫలితాలు ఎక్కడ?

# దుమ్ము ధూళితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు

**మెడికల్ కళాశాల చుట్టూ 66 ఫీట్ల రోడ్డు నిర్మాణం**

**ఒక లేయర్ బీటీ వేయాలని విజ్ఞప్తి చేస్తున్న కాలనీవాసులు**

**దుమ్ము లేవకుండా నీరు పోయడం వలన వృధా అవుతున్న నీరు**

**జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 26**

జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు అయింది మెడికల్ కళాశాల చుట్టూ దాదాపు 66 పిట్ల వెడల్పుతో నాణ్యతతో కూడిన రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.. అయితే రోడ్డు విస్తరణ జరుగుతున్నప్పుడు రోడ్డుపై కంకర డస్ట్ పోసి నీటితో రోడ్డును తడుపుతూ రోడ్డు లెవెల్ పనులు సాగుతున్నాయి. దీనికి తోడు డివైడర్ల నిర్మాణం పూర్తయిన తర్వాత బీ .టి..వేయాలనేది గుత్తేదారు ఉద్దేశం కావచ్చు..కానీ ఇంతవరకు బాగానే ఉన్నా కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న దారి కావడం వలన రోడ్డుపై వచ్చి పోయే వారు స్థానికులు కాలనీవాసులు దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆ పరిసర ప్రాంతాలలో ప్రజలు దుమ్ము ధూళితో సావాసం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.. ఇప్పటికే చాలామంది జలుబు దగ్గు లాంటి సమస్యలు ఎదుర్కొంటున్నట్టు తెలుస్తుంది.. నాణ్యతతో కూడిన రోడ్డు నిర్మాణాన్ని ఎవరు తప్పు పట్టలేరు కానీ దుమ్ము దూలి వలన ఇబ్బందులు ఎదుర్కోవడం మాత్రం గమనించాల్సిన అంశం.. కావున సంబంధిత గుత్తేదారు రోడ్డుపై ఒక లేయర్ బీటీ వేసి ఆ తర్వాత డివైడర్ నిర్మాణ పనులు చేపట్టాలని.. అలా చేయడం వలన దుమ్ము ధూళితో పాటు ఎలాంటి ఇబ్బందులు కూడా తలెత్తే ఆస్కారం లేదు అలా చేయాలని పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు..

**రోజుకు దాదాపు పది ట్యాంకర్ల నీరు అవసరం..**

రోడ్డు మరియు డివైడర్ల నిర్మాణ పనులు జరుగుతుండడం వలన రోడ్డుపై దుమ్ము , ధూళి లేవకుండా ఉండటానికి గాను ప్రతిరోజు రోడ్డుపై ట్యాంకర్ల ద్వారా నీరు చల్లి దుమ్ము లేవకుండా నివారించే ప్రయత్నాలు చేస్తున్న కూడా అది రోడ్డు తడిగా ఉన్నంత వరకు మాత్రమే సాధ్యమవుతుంది.. అంత పెద్ద రోడ్డుకు నీరు సరఫరా చేయాలంటే దాదాపు ప్రతిరోజు దాదాపు పది ట్యాంకర్ల నీటి అవసరముంటుంది.

**అంటే దాదాపు లక్ష లీటర్ల నీరు వృధాగా రోడ్డుపై పోతుంది అన్న మాట..**



అసలే ఎల్.నీ.నో.. ప్రభావం వలన వర్షాలు లేక భూగర్భ జలాలు ఇంకి పోతున్నాయి.. రాను రాను నీటి ఎద్దడి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.. కాంట్రాక్టర్ తన సొంత బోరు నుండి నీటిని తోడుకొని తీసుకువచ్చిన భూగర్భ జలాలు ఆ ప్రాంతంలో ఇంకిపోయే అవకాశం ఉంటుంది.. కాబట్టి దానికన్నా ఉత్తమమైన మార్గం బీటీ రోడ్డు వేయడం అలా చేయడం వలన ఇటు నీరు వృధా కాకుండా ఉండటమే కాకుండా దుమ్ము, ధూళి లేవకుండా ఉండే ఆస్కారం ఉంటుందని జగిత్యాల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన - కలెక్టర్ మను చౌదరి

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 26** ఈ నెల 30న ఘట్కేసర్ మండలం పోచారంలోని ఇన్ఫోసిస్ నూతన భవన ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి ఏర్పాట్లను సోమవారం పరిశీలి ంచిన జిల్లా కలెక్టర్ మను చౌదరి.రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నిర్వహించే ఇన్ఫోసిస్ నూతన భవన ప్రారం భోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు, ఇన్ఫోసిస్ కంపెనీ అధికారులకు కలెక్టర్ అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



సిఎం హెలిక్యాప్టర్ ద్వారా రానున్నం దున అందుకు అవసరమైన హెలిప్యాడ్ నిర్మాణానికి కావల సిన ఏర్పాట్లను పరిశీలించి, తీసుకోవలసిన జాగ్రత్తలు, సలహాలను ఆర్ అండ్ బి అధికా రులకు సూచించారు. అలాగే సిఎం చేసే భవన ప్రారంభోత్సవ కార్యక్రమం, సమావేశం సంబంధించి ఇన్ఫోసిస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విఐపిలు ఎంతమంది ఉంటారని, సమావేశానికి ఎంత మంది హాజరవుతారని తెలుసుకొని అందుకు అనుగుణంగా భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు తెలియజేసారు. ముఖ్యమంత్రి ద్వారా నిర్వహించే కార్యక్రమాల గురించి విపులంగా తెలుసుకొని ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్ర`మానికి గాను ఇన్ఫోసిస్ అధికారులకు సంబంధిత శాఖల అధికారులకు పూర్తి సహాయ సహాకారాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, ఘట్కేసర్ ఎంఆర్ఓ చంద్రశేఖర్, జిల్లా ఆర్ అండ్ బి ఈఈ జలంధర్, ఇన్ఫోసిస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సుజాతను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు.

**పర్వతగిరి అక్టోబర్ 26, మీడియా టుడే**



పర్వతగిరి మండలం, శ్రీనగర్ గ్రామానికి చెందిన చౌటపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ గరికపాటి రామారావు సతీమణి సుజాత హనుమకొండలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు.ఈ సందర్భంగా సుజాత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను తెలుసుకొని, త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు. అనంతరం గరికపాటి రామారావు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో చౌటపల్లి సొసైటీ చైర్మన్ అత్తి కుమారస్వామి, డైరెక్టర్ దేవేందర్, వడ్లకొండ గ్రామశాఖ అధ్యక్షుడు డెక్క అనిల్ కుమార్, సోమారం గ్రామశాఖ అధ్యక్షుడు చౌదం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నీనో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

**వర్ధన్నపేట, అక్టోబర్ 26, మీడియా టుడే:**



ఎల్ నీనో ప్రభావం దృష్ట్యా ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి వర్ధన్నపేట టీం లీడర్ గొలుసుల రంజిత్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనలు, వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐ డపి ఆర్ వారి ఆధ్వర్యంలో వర్ధన్నపేటలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాకారులు ఆట, పాటలు మరియు మాటల ద్వారా ప్రజలకు ఎల్ నీనో తీవ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం టీం లీడర్ గొలుసుల రంజిత్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎల్ నీనో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ప్రజలు, రైతులు ప్రతి ఒక్కరూ తాగునీటిని, వాడుక నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి.కరెంటును అవసరమైన మేరకే ఉపయోగిస్తూ పొదుపు చేయాలి.ఎల్ నీనో కారణంగా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున, రైతులు ఎక్కువ నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా ఆరుతడి (తక్కువ నీటి) పంటలను సాగు చేసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఇజ్జగిరి గణేష్, బరిగెల వెంకటేశ్వర్లు, ఆకుల పెల్లి కుమార్, అంకం రామనాథం, మోరే సంపత్, బోడ పరమేష్, గౌరారపు రాజు, మాటేటి అనితలతో పాటు స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

# కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యురాలిని చేయడం సరికాదు

**బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే భద్రకాళి అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేయాలి.**

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్య.**

**వర్ధన్నపేట అక్టోబర్ 26 మీడియా టుడే**



సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటే, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యురాలిగా చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్య అన్నారు. కరువు ప్రభావంతో ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులపై అప్రమత్తం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడితే, రాజకీయాల కోసం విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు.కరోనా కష్టకాలంలో అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలిచిందని సాంబయ్య గుర్తుచేశారు. కరువు పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రతిపక్ష నాయకులు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో సుమారు కోటి 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారని, అక్టోబర్ నెలలో విద్యుత్ డిమాండ్ 13 వేల మెగావాట్లుగా ఉండేదని సాంబయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 2025లో సుమారు రెండు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిందని, అక్టోబర్ నెలలో 20 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసిందని తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతతోనే తమ ప్రభుత్వం కరువు ప్రభావాలపై ముందస్తు హెచ్చరికలు చేస్తోందని వివరించారు.బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ, మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తూ రాజకీయాలు చేస్తున్నారని సాంబయ్య విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.దమ్ము, ధైర్యం ఉంటే భద్రకాళి అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేయాలికాంగ్రెస్ పార్టీ వల్లే కరువు వచ్చిందని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ నాయకులకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి పాదాల చెంతకు వచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే కరువు ఏర్పడిందని ప్రమాణం చేసి చెప్పాలని రాయపురం సాంబయ్య సవాల్ విసిరారు. కరువు వంటి అంశాలపై రాజకీయాలు చేయకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిపక్షాలు సహకరించాలని ఆయన కోరారు.

# సామాజిక ఉద్యమాలతో సమాజంలో మార్పు తీసుకొస్తున్న మంద కృష్ణ మాదిగ

**మంద కృష్ణ మాదిగ ఉద్యమాలకు రావెళ్ల కృష్ణారావు అభినందనలు..**

**కోదాడ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు మర్యాదపూర్వక భేటీ.**

**కోదాడ, అక్టోబర్ 26 (మీడియా టుడే)–:**



ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేస్తున్న సామాజిక ఉద్యమాలు అభినందనీయమని కోదాడ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలనే లక్ష్యంతో మంద కృష్ణ మాదిగ సాగిస్తున్న పోరాటాలు సామాజిక చైతన్యానికి దోహదపడు తున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను కోదాడ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో మంద కృష్ణ మాదిగ చేపడుతున్న సామాజిక ఉద్యమాలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృషి గురించి ప్రస్తావించారు. సమాజంలో సమానత్వం సాధించాలన్న లక్ష్యంతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్న మంద కృష్ణ మాదిగ సేవలను రావెళ్ల కృష్ణారావు అభినందించారు.దశాబ్దాలుగా సామాజిక వివక్ష, అసమానతలు ఎదుర్కొంటున్న వర్గాలకు న్యాయం జరగాలంటే నిరంతర సామాజిక చైతన్యం, ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాలు అవసరమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం తదితర రంగాల్లో సముచిత అవకాశాలు లభించినప్పుడే సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమాలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని రాష్ట్ర, జాతీయ స్థాయిలో విస్తృత చర్చకు తీసుకువచ్చాయని, సామాజిక న్యాయం కోసం సాగిన పోరాటాల్లో ఆయన కీలక పాత్ర పోషించారని రావెళ్ల కృష్ణారావు కొనియాడారు. అట్టడుగు వర్గాల సమస్యలను సమాజం దృష్టికి తీసుకెళ్లడంలో, వారి హక్కుల కోసం ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆయన కృషి ప్రశంసనీయమని అన్నారు.సామాజిక సమానత్వం, మానవ హక్కులు, అణగారిన వర్గాల గౌరవప్రదమైన జీవనం కోసం సాగించే ఉద్యమాలకు ప్రజాస్వామ్య సమాజంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని పేర్కొంటూ, మంద కృష్ణ మాదిగ భవిష్యత్తులోనూ సామాజిక న్యాయం కోసం తన పోరాటాన్ని కొనసాగించాలని రావెళ్ల కృష్ణారావు ఆకాంక్షించారు.ఈ మర్యాదపూర్వక భేటీ సామాజిక సమస్యలపై చర్చించడానికి, అణగారిన వర్గాల అభ్యున్నతి ప్రాధాన్యాన్ని గుర్తుచేసుకోవడానికి ఒక సందర్భంగా నిలిచింది.

## ఉమ్మడి జిల్లా స్థాయిలో ఖేడ్ మైనారిటీ గురుకుల విద్యార్థుల పతకాల పంట

### - రాష్ట స్థాయికి దూసుకెళ్లిన కుస్తీ వీరులు



సంగారెడ్డి జిల్లా నిజాంపేట పాఠశాల మైదానంలో ఈ రోజు జరిగినటువశీటి ఉమ్మడి మెదక్ జిల్లా నా+ఖీ కుస్తీ పోటీల్లో ఖేడ్ పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-19 విభాగంలో ఐదుగురు విద్యార్థులు (ఫహీం, శివ, అమన్, అయాన్, ఘామేష్) బంగారు పతకాలు,ఒకరు (రేహాన్) వెండి పతకం సాధించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని, ఈ ఐదుగురు రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక అయినట్లు జిల్లా కళాశాలల SGF ప్రధాన కార్యదర్శి గణపతి, కుస్తీ కోచ్ మూడ్ జైపాల్, పీడీ విఠల్ నాయక్ తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పీడీ లు పి.ఇ.టి లు మరియు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## పొలంలోకి వెళ్లేందుకు దారి కావాలి

**దారికి అడ్డంగా కంచవేశారు**

**ఎవరు మమ్మల్ని ఏం చేయలేరు ఉంటూ బెదిరిస్తున్నారు..**

**సర్పంచ్ కూడా ఏం పీక్కుంటావో పీక్కో అంటున్నాడు..**



శుభోదయం జగిత్యాల-అక్టోబర్ 26జగిత్యాల జిల్లా మల్యాలమండలం మానల గ్రామంలో బల్మూరి విద్యాసాగర్ రావు అనే వృద్ధునికి తన సోదరులతో గతంలోనే ఆస్తి పంపకాలు జరిగాయి. అయితే ఆస్తి పంపకాలు జరిగిన క్రమంలో ఆయన తన మూడెకరాల పొలం కి వెళ్లేందుకు గాను దాదాపు 15 ఫిట్ల వెడల్పుతో దారి ఉంది.. గత కొంతకాలంగా ఆ దారిని కబ్జా చేసి అందులో నిర్మాణాలు చేయాలని కొంతమంది ప్రయత్నించారు.. అనుకున్నది తడువుగా పొలానికి వెళ్లకుండా కంచ వేశారు దానితోపాటు రాళ్లతో గోడల నిర్మించారు.. అయితే అలా పొలంలోకి వెళ్లకుండా దారి మూసి వేయడంతో తను పొలంలోకి ఎలా వెళ్లాలంటూ ఆయన కంచవేయడానికి వచ్చిన వారిని ప్రశ్నించిన ఎలాంటి ప్రయోజనం లేదు.. గతంలోనే సోదరులమైన మా మధ్య పంపకాలు మా మధ్య జరిగాయని మూడు ఎకరాల పొలంకు వెళ్లేందుకు గాను 15 ఫీట్ల దారి ఉంది అని బల్మూరి విద్యాసాగర్ రావు ఈరోజు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు..బల్మూరి వెంకట్ మరియు రాహుల్ లు పొలంలోకి వెళ్లకుండా కంచ వేయడమే కాకుండా రాళ్ల ను గోడల పేర్చారని ఈ విషయంపై గ్రామపంచాయతీలో పోలీస్ స్టేషన్లో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన లాభం లేకపోవడం మాత్రమే కాకుండా ఇతరుల చేత బెదిరింపులకు గురి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ ఎవరు మమ్మల్ని ఏమి చేయలేరు అంటున్నారు..ఈరోజు ప్రజావాణి లో ఫిర్యాదు చేయడం జరిగింది.. దీనిపై సంబంధిత జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చర్యలు తీసుకోవాలని ఆయన అంటున్నారు

## నఫీసియా మసీదు అధ్యక్షుడిగా అబ్దుల్ రజాక్ ఖురేషీ విజయం



జగిత్యాల మీడియా టుడే -అక్టోబర్ 26

జగిత్యాల పట్టణంలోని నాలుగు మసీదుల అధ్యక్ష ఎన్నికల ఫలితాలను ఎన్నికల కమిటీ ప్రకటించింది. నఫీసియా మసీదు అధ్యక్షుడిగా అబ్దుల్ రజాక్ ఖురేషీ వరుసగా మూడోసారి విజయం సాధించారు. త్రాసు గుర్తుపై పోటీ చేసిన ఆయనకు 140 ఓట్లు లభించగా, తొమ్మిది ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఖమర్ మసీదు అధ్యక్షుడిగా మహ్మద్ అబ్దుల్లా 128 ఓట్లతో 58 ఓట్ల మెజార్టీ సాధించారు. హమిదియా మసీదు అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ మాలిక్ 155 ఓట్లతో 67 ఓట్ల మెజార్టీతో గెలిచారు. జలీలీ మసీదు అధ్యక్షుడిగా ఎండీ తఫ్జీమ్ ఉద్దీన్ 113 ఓట్లతో తొమ్మిది ఓట్ల మెజార్టీ సాధించారు.అబ్దుల్ రజాక్ ఖురేషీ విజయంతో మద్దతుదారులు సంబరాలు చేసుకున్నారు. నూతన, పాత కమిటీ సభ్యులు ఆయనను పూలమాలలతో సన్మానించారు. మసీదు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు, ముస్లిం సమాజ ఐక్యత కోసం అందరి సహకారంతో పనిచేస్తానని ఖురేషీ తెలిపారు.

## అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ప్రేమకుమార్

కూకట్‌పల్లి, అక్టోబర్ 26 (మీడియా టుడే)



మోతీనగర్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు జనసేన రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.బ్రహ్మశ్రీ పి.జి. మురళి నంబూద్రి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల నడుమ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ నరేందరరెడ్డి రాఘవేంద్రరావు, ప్రేమకుమార్‌ను పూలమాల, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, బడే విశ్వేశ్వరరావు, చిట్టిబాబు, రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేజీ ప్రసాద్ కుటుంబానికి చిగిరింత నరసింహారెడ్డి పరామర్శ

### అమీర్‌పేట్‌లో విజయలక్ష్మి మృతికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే
అక్టోబర్ 26 న్యూస్:

మహేశ్వరం నియోజకవర్గంలోని అమీర్‌పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేజీ ప్రసాద్ గారి సతీమణి విజయలక్ష్మి గారు మృతి చెందడంతో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి గారు ఆమె మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి గారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన చిగిరింత నరసింహారెడ్డి, ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందిస్తూ, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆవుల యాదయ్య, మన్సన్‌పల్లి వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి, గ్రామ వార్డు సభ్యులు మొహమ్మద్ షఫీ జానీ, మంచినీళ్ల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, ఎర్ర నవీన్ కుమార్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని విజయలక్ష్మి గారికి నివాళు లర్పించారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం











కూకట్‌పల్లి, అక్టోబర్ 26 (మీడియా టుడే)

మూసాపేట డివిజన్‌లోని పి.ఆర్. నగర్ శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌తో పాటు అంబటి శ్రీను, తిరుపతి, ఉదయ్, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, జోసెఫ్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న దొడ్ల వెంకటేష్ గౌడ్









కూకట్‌పల్లి, అక్టోబర్ 26 (మీడియా టుడే)

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో సీనియర్ నాయకులు బోయ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, రామాయణ మహాకావ్యాన్ని రచించిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సత్యం, ధర్మం, న్యాయం, మానవీయ విలువలను రామాయణం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. రామాయణం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన అమూల్యమైన సాహిత్య సంపద అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మారెళ్ల శ్రీనివాస్, మల్లేష్, మహేష్, వాలి నాగేశ్వరరావు, రవీందర్, నాగరాజు, జనార్ధన్, పూలరంగడు, రాజేష్, మొదులేటి తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా పారిశుధ్యం.. వీధుల్లోనే చెత్తకుప్పలు!

**చెత్త సేకరణకు రాని స్వచ్ఛ ఆటోలు.. కాలనీవాసుల తీవ్ర ఆందోళన**

**దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి.. దోమల బెడదతో వ్యాధుల భయం**



వరంగల్ అక్టోబర్ 26 మీడియా టుడే.

మున్సిపాలిటీ పరిధిలోని అబ్బని కుంట, అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న కాలనీలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. గత కొన్ని రోజులుగా చెత్త సేకరణ వాహనాలు (స్వచ్ఛ ఆటోలు) కాలనీలోకి సక్రమంగా రాకపోవడంతో ఎక్కడ చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వీధుల్లోనే చెత్త.. దుర్వాసనతో ఇబ్బందులుఇళ్ల నుంచి వెలువడే చెత్తను సేకరించేందుకు స్వచ్ఛ ఆటోలు సకాలంలో రాకపోవడంతో వ్యర్థాలు ఇళ్లలోనే పేరుకుపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసేదేమీ లేక కొందరు చెత్తను వీధుల్లోనే పారబోస్తుండటంతో కాలనీ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. రోజుల తరబడి చెత్తను తొలగించకపోవడంతో వ్యర్థాలు కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో వీధుల్లో నడవాలన్నా, ఇళ్లలో ప్రశాంతంగా ఉండాలన్నా ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని కాలనీవాసులు వాపోతు న్నార ు.దోమల బెడద.. వ్యాధుల భయంకవైపు పేరుకుపోయిన చెత్త, మరోవైపు పెరుగుతున్న దోమల ఉధృతి స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. అపరిశుభ్ర వాతావరణం కారణంగా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని మహిళలు, వృద్ధులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కొనసాగితే ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశముందని వారు ఆందోళన చెందుతున్నారు.అధికారులు స్పందించాలి.. సమస్య పరిష్కరించాలిప్రజలకు కనీస పారిశుధ్య సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మున్సిపాలిటీ అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. చెత్త సేకరణ వాహనాలను ప్రతిరోజూ కాలనీలోకి పంపించి, పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని కోరుతున్నారు. వీధులను శుభ్రపరచడంతోపాటు దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత మున్సిపల్ అధికా రులు తక్షణమే స్పందించి పారిశుధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని 18వ డివిజన్ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## లెనిన్ నగర్‌లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటన.. ప్రజా సమస్యలపై ఆరా

**రోడ్లపై మురుగునీరు.. పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు.. అస్తవ్యస్తంగా మంచినీటి సరఫరా**

**సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు**









సన్నాయి హనుమంతరావు
జాయింట్ బ్యూరో । రంగారెడ్డి జిల్లా
మీడియాటుడే అక్టోబర్ 26 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్, ప్రశాంతి హిల్స్ డివిజన్ పరిధిలోని మీర్‌పేట్ లెనిన్ నగర్, ప్రశాంతి నగర్, ప్రశాంతి నగర్ ఫేజ్-2, ఎం.కె. నగర్, బి.కె. నగర్ తదితర కాలనీల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యేకు స్థానికులు తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా రోడ్లపైకి మురుగునీరు ప్రవహించడం, డ్రైనేజీలు పొంగిపొర్లడం, మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగునీటితో రోడ్లు అపరిశుభ్రంగా మారడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతు న్నాయని, పారిశుధ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని తెలిపారు. అదేవిధంగా నిత్యావసరాలకు సరిపడా మంచినీరు అందక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి**

స్థానిక ప్రజలు వివరించిన సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోడ్లపైకి మురుగునీరు ప్రవహించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పొంగిపొర్లు తున్న డ్రైనేజీల సమస్యను పరిష్కరించడంతో పాటు, కాలనీల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు.మంచినీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి, ప్రజలకు సక్రమంగా నీరు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.కాలనీల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించడంతో స్థానిక సమస్యలపై మరోసారి దృష్టి సారించినట్లయింది.ఈ పర్యటనలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు పేదల హక్కు అధికార పార్టీ కార్యకర్తల సొత్తు కాదు!

**రాజకీయ జోక్యాన్ని నివారించాలి : సిపిఎం డిమాండ్**

**పులిగిల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా**



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 26

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని ఆపాలని అర్హులైన పేదలందరికీ ఇండ్లను చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో సోమవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను నిలువరించాలని అధికార పార్టీ రాజకీయ జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం పులిగిల్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు అనంతరం పంచాయతీ కార్యదర్శి సైదులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి, సుదర్శన్ రెడ్డి, వెంకటరెడ్డి లు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పథకం,రాజకీయ జోక్యానికి వేదికగా మారిందన్నారు. అర్హతలు, పేదరికం, నిజమైన అవసరాలను ప్రాతిపదికగా తీసుకొని లబ్ధిదారులను ఎంపిక చేయాల్సిన ప్రభుత్వం, రాజకీయ సిఫార్సులకు తలొగ్గితే పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వ పెద్దల దయాదాక్షిణ్యాలు కాదని అర్హులైన పేదల హక్కని అన్నారు. గ్రామాల్లో నిజంగా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురు చూస్తున్నాయి. రెక్కాడితే గానీ డొక్కాడని కూలీలు, వ్యవసాయ కార్మికులు, నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయంలో రాజకీయ పలుకుబడి,పార్టీ అనుబంధాలే ప్రామాణికంగా మారితే పథకం అసలు లక్ష్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామానికి 80 ఇండ్లను మంజూరు చేయాలని, లబ్ధిదారుల ఎంపికను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని అన్ని రాజకీయ పార్టీలతో కూడిన కమిటీని నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ వృద్ధాప్య వికలాంగ వితంతు పెన్షన్లను మంజూరు చేయాలని అదేవిధంగా పులిగిల్ల గ్రామంలో అనేక వార్డుల్లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేయాలని, గ్రామంలోని వలిగొండ నుండి కాటేపల్లి రోడ్డు బావుల వద్ద ప్రమాదకరంగా ఉన్న స్థలాల్లో హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయాలని గ్రామంలోని చింతల కింద అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. పేదల పేరుతో పథకాలు ప్రకటించి, రాజకీయ ప్రయోజనాల కోసం వాటిని ఉపయోగించుకోవడాన్ని సహించేది లేదని అర్హులైన పేదలకు న్యాయం జరిగే వరకు, ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత సాధించే వరకు ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మారబోయిన నరసింహ అధ్యక్షత వహించగా, శాఖ సహాయ కార్యదర్శి 7వ వార్డు సభ్యులు వేముల నాగరాజు,9వ వార్డు సభ్యులు వేముల అనిత,1వ వార్డు సభ్యులు వడ్డేమాని ధనలక్ష్మి మధు, వడ్డేమాని వెంకటయ్య, దొడ్డి బిక్షపతి, వేముల చంద్రయ్య, బుగ్గ ఐలయ్య, చంద్రమౌళి, బొడ్డు రాములు, వనం యాదయ్య, వరికుప్పల యాదయ్య, వడ్డెమాన్ రవి, వడ్లకొండ శంకరయ్య, మారబోయిన ముత్యాలు, కొమ్మిడి సత్తిరెడ్డి, వరికుప్పల శంకరయ్య, బాబు, ఈర్ల రమేష్, దొడ్డి యాదగిరి, నముద్రిపాల్, భాను, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

### రెండు రోజులు ఉచిత వైద్య సేవల పొడిగింపు



మిర్యాలగూడ, అక్టోబర్ 26 (మీడియా టుడే

: మిర్యాలగూడ రివర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి మిర్యాలగూడతో పాటు పరిసర ప్రాంతాల నుండి సుమారు 250 మంది హాజరై గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు ఈసీజీ పరీక్షలు, కార్డియాలజీ కన్సల్టేషన్‌తో పాటు అవసరమైన ఇతర గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం సుమారు 30 మందికి కొరోనరీ యాంజియోగ్రామ్ పరీక్ష అవసరమని వైద్యులు గుర్తించారు. ఐదుగురిలో అత్యవసర గుండె సంబంధిత సమస్యలను గుర్తించి, వారికి తక్షణ వైద్య చికిత్స అందించి ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రివర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉచిత గుండె వైద్య శిబిరానికి ప్రజల నుంచి లభించిన విశేష స్పందన ఎంతో సంతోషాన్నిచ్చింది. అధిక సంఖ్యలో ప్రజలు రావడంతో మరో రెండు రోజుల పాటు ఉచిత సేవలను కొనసాగించాలని నిర్ణయించాం అన్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోలేకపోతున్న పేద ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. రివర్ హాస్పిటల్‌లో సీనియర్, అనుభవజ్ఞులైన ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ బి.వెంకట్రావు గత ఏడాదిన్నర కాలంగా మిర్యాలగూడ ప్రాంత ప్రజలకు గుండె సంబంధిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ కాలంలో 200కు పైగా గుండె సంబంధిత ఇంటర్వెన్షనల్ చికిత్సలు నిర్వహించి, స్థానికంగానే నాణ్యమైన గుండె వైద్య సేవలు అందుబాటులో ఉండేలా కృషి చేశారు. చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ గా లింగయ్య ఉన్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు ఉచిత గుండె వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొన్నారు.

# ఏఐకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**రైతు ఉద్యమాలను బలపరచండి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు : ఎం.డి జహాంగీర్**



**మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 26**
నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం రోజు మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో అఖిల భారత రైతు 36వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న లక్నోలో స్థాపించబడిన అఖిల భారత కిసాన్ సభ దేశంలో 90 ఏండ్లుగా రైతాంగ హక్కుల కోసం పోరాడుతోందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు పలాసా (1940), విజయవాడ (1944), ఖమ్మం, గుంటూరు (2010)లలో నాలుగు జాతీయ మహాసభలు జరిగాయని, ప్రతి మహాసభ రైతాంగ ఉద్యమ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందని చెప్పారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 ఏండ్లుగా అమలు చేస్తున్న విధానాల వల్ల రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, మహిళా రైతులు, వలస కార్మికులు పెద్దఎత్తున ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా, యూరోపియన్ యూనియన్, న్యూజిలాండ్, యునైటెడ్ కింగ్ డమ్ వంటి దేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాల ద్వారా దిగుమతి సుంకాలు లేకుండా పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, ధాన్యాలు, పాల ఉత్పత్తులు దేశంలోకి వస్తే భారత రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు రైతులు ఎదుర్కొంటున్న ప్రధానసమస్యల పరిష్కారానికై సమరశీల ఆందోళన, పోరాటాలకార్యాచరణను రూపొంది చడానికి నల్లగొండలో జరిగే ఏఐకెయస్ 36వ అఖిలభారత మహాసభ వేదిక కానున్నది. ఈ మహాసభ విజయవంతం కావడానికి రైతులు, రైతు శ్రేయాభిలాషులు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, సిర్పంగి స్వామి, మద్దెల రాజయ్య, ఈర్లపల్లి ముత్యాలు, బుర్రు అనిల్ కుమార్, గూడూరు బుచ్చిరెడ్డి, మెట్టు రవీందర్ రెడ్డి, చేగురి నరసింహ, మాదుగుల వెంకటేశం, రొండి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ టీచర్లను రెగ్యులర్ చేయాలి

**సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి- ఆర్ కృష్ణయ్య డిమాండ్**

బీసీ,ఎస్సీ,ఎస్టీ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న 8 వేల మంది తాత్కాలిక టీచర్లను వెంటనే రెగ్యులర్ చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యకులు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్ లోని బీసీ భవన్లో జరిగిన ఉద్యోగుల సంఘం సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ 10,నుండి 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పును ఆయన గుర్తుచేశారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్ తదితర రాష్ట్రాలలో లక్షలాది మంది తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంట్రాక్ట్ డేలివేజ్ ఉద్యోగులను పర్మినెంట్ చేశారని, అవుట్సోర్సింగ్, పార్ట్ టైం, గెస్ట్ టీచర్, గెస్ట్ లెక్చరర్లు వేల సంఖ్యలో ఉన్నారన్నారు.వీరికి తీరని అన్యాయం జరుగుతుందని, శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 20 సంవత్సరాలు గడుస్తున్న జీతాలు పెరగడం లేదని, కుటుంబ పోషణ భారం పెరిగి పిల్లల ఫీజులు, ఇంటి అద్దె చెల్లించలేక ఉద్యోగులు ఇబ్బందులకు గురువుతున్నారన్నారు.బీసీ గురుకుల పాఠశాలలో తాత్కాలిక ఉపాధ్యా యుల బోధన ద్వారానే పరీక్షల్లో 99 శాతం ఫలితాలు సాధించి దేశంలోనే పేరు ప్రతిష్టలు సాధించారని ఆయన పేర్కొన్నారు. ఇంటర్లో 98.5 శాతం సాధించి రికార్డు సృష్టించారని, వీరి బోధన నైపుణ్యం, సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని పర్మనెంట్చేయాలని కోరారు. పర్మనెంట్ చేయడానికి అన్ని విద్యా అర్హతలు ఉన్నాయని, డిగ్రీ, పీజీ, బీఈడీ, టెట్ అన్ని అర్హతలు, బోధన అనుభవం 10, 20 సంవత్స రాలు ఉందని, వీటిని పరిగణనలోకి తీసుకొని పర్మనెంట్ చేయాలని కోరారు. నోటిఫికేషన్ ద్వారా మెరిట్ కమ్ రోస్టర్ ద్వారా ఎంపిక చేశారని,వేరే ఉద్యోగాలను వదలుకొని వచ్చారన్నారు. అంకిత భావంతో పని చేస్తున్నందున వేరే ఉద్యోగంలోకి వెళ్లలేదని చెప్పారు.తాత్కాలిక ఉద్యోగులపై సుప్రీంకోర్టు రాజస్థాన్ కేసులో పర్మినెంట్ చేయాలని తీర్పు చెప్పిందని ఆయన చెప్పారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కూడా సుప్రీం కోర్టు తీర్పు చెప్పిందని, ఈ తీర్పును అమలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని ఒక విధాన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**24 గంటలు క్యాంపస్ లోనేగోస్కె శ్రీనివాస్**
**మెదక్ గెస్ట్ టీచర్ల ప్రధాన కార్యదర్శి.**



వివిధ గురుకులాలలో పనిచేస్తున్న గెస్ట్ టీచర్లు 24 గంటలు స్కూల్ క్యాంపస్ లోనే ఉండి స్టూడెంట్స్ కి లోకో పేరెంట్ గా,డే డ్యూటీ, నైట్ డ్యూటీ,నైట్ కేర్ టీచర్,హాలిడేస్ డ్యూటీస్ మరియు వివిధ ఇన్చార్జిలుగా పని చేస్తూ,24 గంటలు క్యాంపస్ లోనే ఉండి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటిలు వేస్తున్నారు. ప్రభుత్వం మమ్మల్ని వెంటనే గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా 40 వేల రూపాయల జీతం పెంచి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని జస్ట్ టీచర్ల జీవితాలలో వెలుగులు నింపాలని కోరుతున్నాం.

# పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా రక్తదానం

**- రక్తదానం ప్రాణదానం తో సమానం- అత్యవసర సమయంలో క్షతగాత్రులకు ఇది చాలా ఉపయోగం.**

**- సేవా కార్యక్రమాలలో పోలీసు ముందడుగు- జిల్లాఎస్పి నరసింహ ఐపిఎస్.**




**సూర్యాపేట, అక్టోబర్ 26. మీడియా టుడే:**
పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాల జ్ఞాపకార్థం ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి నరసింహ, ఐపియస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ రక్తదాన శిబిరం నందు ఎస్పీ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్పి వెంట డి స్పి నరసింహ చారి, నాగారం సిఐ నాగేశ్వరరావు, సిఐ లు రామారావు, శివ కుమార్, ఆర్ఐ లు ప్రవీణ్, జానయ్య, ఎస్ఐ లు సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పౌరులు పాల్గొని వారు రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ప్రజా సేవలో పోలీస్ ముందుంది అన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకి తెలియజేశామన్నారు, జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ వారు వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్తాన్ని సేకరించారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా స్వచ్ఛంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరం నందు పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ వారు కలిసి 150 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఎ ఆర్ డి స్పి నరసింహా చారి, సిఐ లు రాజశేఖర, నాగేశ్వరరావు, వెంకటయ్య, రామారావు, శివ కుమార్, ఆర్ఐ లు ప్రవీణ్ కుమార్, జానయ్య, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, సంఘం సభ్యులు, స్థానిక పౌరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల నిర్లక్ష్యం వీడాలి,నీరు - విద్యుత్ వృధాపై ఎమ్మార్పీఎస్ ఫిర్యాదు

**- చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ కి సర్పంచ్,కార్యదర్శులకు వినతి**

**గరిడేపల్లి: అక్టోబర్ 26: మీడియా టుడే:**
గరిడేపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీరు, విద్యుత్ వృధా అవుతున్న అంశంపై ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి ఎంపీడీఓ కి, గ్రామ సర్పంచ్ మరియు కార్యదర్శి కి గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎల్-నినో ప్రభావంతో తీవ్ర నీటి సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నిన్న ప్రెస్మీట్లో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని, విద్యుత్తును పొదుపు చేయాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు.సీఎం గారి ఆదేశాల మేరకు గ్రామంలో నీటి వృధాను అరికట్టాలని కోరుతూ, గ్రామంలో లీకేజీ అవుతున్న మిషన్ భగీరథ పైపులకు మూతలు బిగించాలని, విరిగిన ట్యాప్ లను మార్చాలని, ప్రజలు అనవసరంగా ఎక్కువ నీటితో వాహనాలను, రోడ్లను కడిగి నీరు వృధా చేయవద్దు అని,ట్యాంక్ నిండిన వెంటనే మోటార్లు ఆపాలని, ఎవరింట్లో అయితే వృధాగా నీరు పోతుందో అట్టి పైపులకి తక్షణమే మూతలు బిగించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే పట్టపగలు కూడా బజారు, వీధి లైట్లు వెలుగుతూ విద్యుత్ వృధా అవుతోందని, వాటిని పగటిపూట ఆపివేసి విద్యుత్ ఆదా చేయాలని కోరారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులతో ఎంపీడీఓ ఆధ్వర్యంలో అవగాహన సభ నిర్వహించి, ప్రజల్లో నీటి పొదుపుపై చైతన్యం తీసుకురావాలని, అవసరమైతే జరిమానాలు కూడా విధించాలని కోరారు.అదేవిధంగా ఎంపీపీస్ గరిడేపల్లి అంబేద్కర్ నగర్ పాఠశాలలో చదువుతున్న 50-60 మంది విద్యార్థులకు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని, వారి కోసం ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ప్రభుత్వ నిధుల నుంచి అయినా లేదా దాతల సహాయంతో తక్షణమే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలపై ఎంపీడీఓ గారు స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కూడా తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జై భీమ్ షెడ్యూల్ కాస్ట్ ప్రధాన కార్యదర్శి



నకిరేకంటి రవి, ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగార్జున, ఎం. ఎస్. ఎఫ్. మండల అధ్యక్షులు బుడిగ చక్రవర్తి, మచ్చ వేణు,వట్టెపు మధు, కొత్తపల్లి పవన్, మచ్చ ఆదాం, బచ్చలకూరి నాగార్జున మొదలైన వారు పాల్గొన్నారు.

# పేదలఇళ్లకలనెరవేర్చడమేప్రభుత్వధ్యేయం

**లబ్ధిదారులుఇండ్లనిర్మాణాలు వెంటనే చేపట్టాలి -రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి,అక్టోబర్-26 మీడియా టుడే ప్రతినిధి**
పేదల స్వంత ఇంటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి రైతు వేదికలో నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మంత్రి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తున్నదని అన్నారు. గతంలో పేదలు ఏ ప్రభుత్వ హయాంలోనైనాఇల్లు కట్టుకోగలమాఅని సందేహించేవారని, కానీ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల కలలు నిజమవుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి కులం, మతం, పార్టీ చూడకుండా ఇందిరమ్మ ఇళ్లు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు ఇవ్వగా, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు ఇస్తున్నామని, అలాగే హైదరాబాద్ పట్టణానికి అదనంగా ఒక లక్ష ఇళ్లను మంజూరు చేసి, మొత్తం 8 లక్షల ఇళ్లను పేదలకు అందిస్తున్నామని అన్నారు. నేలకొండపల్లి మండలంలో మొదటి విడత కింద మంజూరైన 648 ఇళ్లలో సుమారు 620 ఇళ్లు పూర్తయ్యాయని, వివిధ కారణాల వల్ల మిగిలిన ఇళ్లను కూడా త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫైనల్ బిల్లులన్నింటినీ రాబోయే 10 రోజుల్లోగా లబ్ధిదారుల ఖాతాల్లో ఎలాంటి లంచాలకు తావు లేకుండా జమ చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి తెలిపారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపకుండా, అభివృద్ధిని కూడా జోడెడ్ల వలె సమానంగా ముందుకుతీసుకువెళు న్నామని తెలిపారు. రైతాంగానికి పూర్తి భద్రత కల్పిస్తూ, మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 72 వేల కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాలు డ్వాక్రా మహిళలకు అందించామని, నిరుద్యోగ యువతకు 75 వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు మరో 14,000 పైచిలుకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, కరెంటు,నీటి సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో రైతన్నలు నష్టపో కూడదనే ఉద్దేశంతో రెండో పంట వేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు మంత్రిఅన్నారు.అంతకుముందు మంత్రి నేలకొండపల్లి మండలం అనాసాగరం నుండి పమ్మి వరకు 2.5 కిలోమీటర్ల మేర 2.80 కోట్ల అంచనా వ్యయంతో బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్,పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య, తహశీల్దార్ రాంప్రసాద్, స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# ఓట్ బచావో.. దేశ్ బచావో కార్యక్రమానికి శ్రీకారం

**ఏఐసీసీ పరిశీలకులు మోహన్ కుమారమంగళంకు**

**ఘన స్వాగతం పలికిన డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి**



**సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో**
**రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే**
**అక్టోబర్ 26 న్యూస్:**
'ఓట్ బచావో.. దేశ్ బచావో' కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మొయి నాబాద్లో నిర్వహించనున్న విలేకరుల సమావేశం, సమన్వయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు కేరళ రాష్ట్రం నుంచి విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు శ్రీ మోహన్ కుమారమంగళంను రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా 'ఓట్ బచావో.. దేశ్ బచావో' కార్యక్రమం ప్రాధాన్యత, ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలపై సమావేశంలో చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.మొయినాబాద్లో జరగనున్న విలేకరుల సమావేశం, సమన్వయ సమావేశం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలకు కార్యక్రమ లక్ష్యాలను వివరించి, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పేరును వాడుకోవడం సిగ్గుచేటు

**సూర్యాపేట / హుజూర్ నగర్, అక్టోబర్ 26. మీడియా టుడే:**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ స్థాపించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) కు, మేడి పాపయ్య ఆధ్వర్యంలోని టీ ఎమ్మార్పీఎస్కు ఎలాంటి సంబంధం లేదని హుజూర్నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద నాగరాజు మాదిగ స్పష్టం చేశారు. గుర్తింపు కోసం ఎమ్మార్పీఎస్ పేరును ఉపయోగించుకోవడం సిగ్గుచేటని పేర్కొంటూ, ఈ వ్యవహారాన్ని హుజూర్నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. 1994లో మందకృష్ణ మాదిగ, ప్రభాకర్ మాదిగ, కృపాకర్ మాదిగ కలిసి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ను ఏర్పాటు చేశారని నాగరాజు మాదిగ గుర్తుచేశారు. ఎస్సీ కులాల వర్గీకరణలో భాగంగా ఏ, బీ, సీ, డీ వర్గీకరణ సాధనే ప్రధాన లక్ష్యంగా ఈ ఉద్యమం ప్రారంభమైందన్నారు. మాదిగల హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ అనేక పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు.1996లో రిజర్వేషన్ల ఉద్యమాన్ని గ్రామగ్రామానికీ తీసుకెళ్లే లక్ష్యంతో మందకృష్ణ మాదిగ, చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లె నుంచి హైదరాబాద్లోని బషీర్బాగ్ వద్ద ఉన్న బాబూ జగ్జీవన్రామ్ విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్కు కూడా ఎమ్మార్పీఎస్ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు.2014 జనవరి 5న సామాజిక తెలంగాణ లక్ష్యంగా మందకృష్ణ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ)ని స్థాపించారని పేర్కొన్నారు. ఇంతటి చారిత్రక నేపథ్యం, ఉద్యమ వారసత్వం కలిగిన ఎమ్మార్పీఎస్ పేరును ఇతరులు ఉపయోగించుకోవడం సమంజసం కాదని అన్నారు. మాదిగల హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ పేరుతో ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలను సహించబోమని మంద నాగరాజు మాదిగ హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలోని ఎమ్మార్పీఎస్కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. టీ ఎమ్మార్పీఎస్ వ్యవహారశైలిని హుజూర్నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అక్రమ నిర్బంధాలతో మా గొంతును నొక్కలేరు

**ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకలను**

**రేవంత్ రెడ్డి సర్కార్ నిర్బంధించడం దుర్మార్గం.**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
**జి నాగరాజు (అక్టోబర్ 26)**



హైదరాబాదులోని సీఎం రేవంత్ రెడ్డి నివాసం ముట్టడిస్తారని ముందస్తు సమాచారంతో గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య ను వారి నివాసంలో అరెస్టు చేసి గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ..ఇవాళ రాష్ట్రంలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా మొత్తం పంటలను ఎండ బెడుతున్నారు. అని అన్నారు కింద ఏపీ రాష్ట్రానికి 100 టీఎంసీల నీళ్లు ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి కన్నీళ్లు మిగిల్చాలని ప్రభుత్వనీ నిలదీశారు నీళ్లు ఉన్న ఇవ్వలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి సర్కార్ అని ఆరోపించారు ఇవాళ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 25 వేల పెన్షన్, ఉద్యోగం, 250 గజాల ఇంటి స్థలం ఇంటి నిర్మాణం నెరవేర్చకుండగా మోసం చేస్తున్నారని అన్నారు 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ప్రజల నడ్డి విరిసిన దుర్మార్గమైన ప్రభుత్వమని అన్నాయి. ఇవాళ రాష్ట్రాన్ని చీకటిమయం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ కరెంటు ఇవ్వాడానికి చేతకాదు. రైతుల పంట పొలాలను ఎండబెడుతున్నారు రైతులకు నీళ్లు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వమని మండిపడ్డారు.

# మానవత్వమే మహోన్నత సేవ!

# డాక్టర్ సురేష్ రామాల (ఎండిడిసి హెచ్)

**మీడియా టుడే / సత్తుపల్లి - అక్టోబర్ 26.**




న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం సత్తుపల్లి గాంధీనగర్, రోడ్ నంబర్ 6లో నివాసముంటున్న బోన్ మ్యారో క్యాన్సర్తో బాధపడుతున్న చిన్నారి చార్లెస్ పిన్నీ కుటుంబానికి తన వంతు సహాయంగా న్యూ స్టార్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన సత్తుపల్లి ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ రామాల ( ఎం డి, డి. సి హెచ్) మరియు న్యూ స్టార్ హాస్పిటల్ సిబ్బంది.ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తూ, ఆ చిన్నారి చికిత్సకు తమ వంతు సహాయం అందించడం అభినందనీయం. వైద్య సేవలతో పాటు మానవతా దృక్పథంతో సమాజ సేవలోనూ ముందుండటం ఎంతో స్ఫూర్తిదాయకం.ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం!తల్లిదండ్రుల దగ్గరకు తిరిగి చేరుకొని, మునుపటిలా సంతోషంగా ఆడుకుంటూ, స్కూల్కు వెళ్లి, మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థిద్దాం.చిన్నారి ముఖంలో మళ్లీ చిరునవ్వు చూడాలన్నదే మనందరి ఆకాంక్ష! మీ సేవలు మరెందరికో స్ఫూర్తి కావాలి డాక్టర్ సురేష్ రామాల న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూ స్టార్ ఫౌండేషన్ వైద్య సేవే కాదు, మానవత్వపు సేవ కూడ.

# ఎమ్మెల్సీఓటునమోదుకార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లానాయకుడు కోటి హనుమంతరావు

**నేలకొండపల్లి అక్టోబర్ 26 మీడియా టుడే ప్రతినిధి**



త్వరలో జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల కు భారతీయ జనతా పార్టీ తరపున ఓటరు నమోదు కార్యక్రమం సోమవారం నేలకొండపల్లి మండలం లోని మశీద్రాజుపల్లి. చెన్నారం గ్రామాలలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడుకోటి హనుమంతరావు భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా కార్యదర్శి మీగడ గోపిలు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం వరంగల్ నల్లగొండ ఎమ్మెల్సీ పరిధిలోని పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల నాయకులు రాయల మురళీకృష్ణ, అల్లు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆకలి కేకలు

**25 కిలోల బియ్యానికి రూ.2,500 పెట్టాలా**

**పనులు లేవుచేతిలో డబ్బుల్లేవుకుటుంబాన్ని పోషించేదెలా ఆకలి మనిషిని ఎటువైపు నడిపిస్తోంది**

**పేదల బతుకులపై ప్రభుత్వాలు దృష్టి సారించాల్సిన సమయం కాదా**

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 26**
తెలంగాణలో పేదవాడి బతుకు భారంగా మారుతోందా, రోజంతా కష్టపడినా కుటుంబాన్ని పోషించలేని పరిస్థితులు ఎదురవుతున్నాయా..? చేతిలో పని లేక.. జేబులో డబ్బులేక.. ఇంట్లో పిల్లల ఆకలి తీర్చలేక కొందరు నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారా.? ఈ ప్రశ్నలు నేడు సమాజం ముందున్నాయి.ఒకవైపు పెరుగుతున్న నిత్యావసర ధరలు.. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల కొరత.. ఇంకోవైపు కుటుంబ బాధ్యతలు. ఈ పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ రోజువారీ జీవితాన్ని నెట్టుకురావడానికి పడుతున్న కష్టాలను ఎవరు పట్టించుకోవాలి .25 కిలోల బియ్యం కొనాలంటే రూ. 2,500నాఒక నిరుపేద కుటుంబానికి నెలంతా సరిపడా బియ్యం సమకూర్చుకోవడమే పెద్ద సమస్యగా మారితే, ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలి. 25 కిలోల బియ్యం కొనడానికి రూ. 2,500 ఖర్చవుతుందని ఉదాహరణగా తీసుకుంటే.. రోజువారీ కూలీపై ఆధారపడే కుటుంబానికి ఆ మొత్తం సమకూర్చుకోవడం ఎంత కష్టమో అర్థమవుతుంది.అయితే బియ్యం ధర ప్రాంతాన్ని బట్టి, నాణ్యతను బట్టి మారుతుంది. అర్హులైన పేదలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ బియ్యం అందుబాటులో ఉన్నప్పటికీ, బియ్యంతోనే కుటుంబ అవసరాలు తీరవు. పప్పులు, నూనె, కూరగాయలు, వంటగ్యాస్, విద్యుత్ బిల్లులు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు.. ఇలా ప్రతి అవసరానికీ డబ్బు కావాలి.ప్రశ్న ఒక్కటే.. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం నెలంతా ఎలా బతకాలి.పని దొరకకపోతే పేదవాడి పరిస్థితి ఏమిటి.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు సీజన్‌ను బట్టి ఉంటాయి. వ్యవసాయేతర ఉపాధి కూడా అందరికీ నిరంతరం లభించదు. రోజువారీ కూలీ పనులు దొరకని రోజున ఆ కుటుంబానికి ఆదాయం ఉండదు. అప్పు చేసి కుటుంబాన్ని నడిపించాల్సిన పరిస్థితి రావచ్చు.యువతకు తగిన ఉద్యోగాలులభించకపోవడం, చిన్నచిన్న పనుల ద్వారా వచ్చే ఆదాయం కుటుంబ అవసరాలకు సరిపోకపోవడం వంటి సమస్యలు కూడా అనేక కుటుంబాలను ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తాయి.తెలంగాణలో నిజంగా ఏయే ప్రాంతాల్లో ఉపాధి కొరత తీవ్రంగా ఉంది.? ఎన్ని కుటుంబాలకు పనులు దొరకడం లేదు.? గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎన్ని రోజులు పని కల్పిస్తున్నారు.? కూలీలకు వేతనాలు సకాలంలో అందుతున్నాయా.?ఈ ప్రశ్నలకు ప్రభుత్వ శాఖలు గణాంకాలతో సమాధానాలు చెప్పాలి. ప్రజల ఇబ్బందులను గుర్తించి ఉపాధి అవకాశాలనుపెంచాలి. ఆకలి కష్టాలు.. నేరాల వైపు మళ్లితే.పేదరికం, నిరుద్యోగం, అప్పుల భారం వంటి సమస్యలు కొందరిని తీవ్ర నిరాశకు గురిచేయవచ్చు. అయితే ఆకలి కారణంగా ప్రతి ఒక్కరూ నేరాలకు పాల్పడతారని భావించడం సరికాదు. నేరాలకు అనేక కారణాలు ఉంటాయి. పేదరికం కూడా వాటిలో ఒక సామాజిక అంశం కావచ్చు.దొంగతనాలు, మోసాలు చేసి చివరకు జైలుపాలైతే కుటుంబం మరింత సంక్షోభంలో పడుతుంది. జైలులో భోజనం దొరుకుతుందనే ఆలోచనతో నేరాలకు పాల్పడాలనే భావనను వ్యంగ్యంగా ప్రస్తావిం చవచ్చుకానీ జైలు జీవితం స్వేచ్ఛను కోల్పోవడం, కుటుంబానికి దూరమవడం, భవిష్యత్తుపై ప్రభావం పడటం వంటి పరిణామాలను కలిగిస్తుంది.అయితే సమాజం ఆలోచించాల్సిన అసలు ప్రశ్న ఏమిటంటే.. ఒక మనిషి నేరం చేయకుండానే గౌరవంగా బతకడానికి అవసరమైన ఉపాధి, ఆహారం, కనీస ఆదాయం అందుబాటులో ఉన్నాయా.? ఆకలితో ఉన్నవారిని నేరస్థులుగా చూడటం కంటే.. వారు ఆ పరిస్థితుల్లోకి ఎందుకు వెళ్లాల్సి వస్తోందో గుర్తించడం ముఖ్యం. అదే సమయంలో నేరాలకు పాల్పడకుండా చట్టబద్ధమైన మార్గాల్లో జీవించేందుకు ఉపాధి, నైపుణ్య శిక్షణ, ఆర్థిక సహాయం వంటి అవకాశాలను విస్తరించాలి.తెలంగాణలో కరువు వచ్చిందా.ఉపాధి కరువైందాకరువు అంటే కేవలం వర్షాలు లేకపోవడమే కాదు. ప్రజల జీవితాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, ఆదాయం పడిపోవడం, నిత్యావసరాలు కొనలేని పరిస్థితి ఏర్పడటం కూడా ఆర్థిక సంక్షోభానికి సంకేతాలు కావచ్చు.అయితే తెలంగాణ మొత్తం కరువు బారిన పడిందని చెప్పాలంటే వర్షపాతం, సాగునీరు, పంటల పరిస్థితి, భూగర్భజలాలు, వ్యవసాయ ఉత్పత్తి వంటి అంశాలపై అధికారిక సమాచారం అవసరం.అదే సమయంలో ఒక ప్రాంతంలో కరువు లేకపోయినా అక్కడి పేద కుటుంబాలు ఉపాధి కొరతతో ఇబ్బందులు పడవచ్చు. అందుకే వాతావరణ సంబంధిత కరువును, ఉపాధి కరువును వేర్వేరుగా పరిశీలించాలి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పని కల్పించడం, వ్యవసాయ ఆధారిత ఉపాధిని బలోపేతం



చేయడం, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేయడం, యువతకు నైపుణ్య శిక్షణ అందించడం వంటి చర్యలు అవసరం. ప్రభుత్వాలు ఏం చేయాలిపేదల ఆకలి కేకలకు పరిష్కారం చూపాలంటే ప్రకటనలు మాత్రమే సరిపోవు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలి .అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ సదుపాయాలు సక్రమంగా అందాలి.గ్రామీణ ఉపాధి హామీ పనులను అవసరమైన సమయంలో అందుబాటులోకి తీసుకురావాలి. కూలీలకు వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించాలి.పేద కుటుంబాలకు ఆరోగ్యం, విద్య, ఆహార భద్రత విషయంలో ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయో లేదో పరిశీలించాలి.కరువు లేదా ఉపాధి సంక్షోభం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక సహాయక చర్యలుచేపట్టాలి.ముగింపు.ఆకలి లేని తెలంగాణ సాధ్యమేనాతెలంగాణ అభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు, పరిశ్రమలు మాత్రమే కాదు. ప్రతి పేద కుటుంబానికి తగిన ఆహారం, ప్రతి కూలీకి పని, ప్రతి యువకుడికి ఉపాధి అవకాశం, ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవితం లభించినప్పుడే అభివృద్ధికి నిజమైన అర్థం ఉంటుంది.ఒకవైపు అభివృద్ధి గురించి చర్చలు జరుగుతుంటే.. మరోవైపు రోజువారీ భోజనం కోసం ఇబ్బందులు పడుతున్న కుటుంబాలు ఉంటే, వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కాదు.. సమాజానిది కూడా.పేదవాడికి కావాల్సింది జాలి కాదు.. బతికే అవకాశం.ఆకలికి కావాల్సింది హామీ కాదు.. అందుబాటులో ఉండే ఆహారం.నిరుద్యోగికి కావాల్సింది ఉపన్యాసం కాదు.. గౌరవంగా బతికే ఉపాధి.తెలంగాణలో పేదవాడి ఇంటి పొయ్యి నిరంతరం వెలగాలంటే.. సంక్షేమం, ఉపాధి, ఆహార భద్రత ఒకదానికొకటి తోడుగా నడవాలి.ప్రభుత్వాలు ఆలోచించాలి.. అధికారులు స్పందించాలి.. పేదల బతుకుల్లో వెలుగులు నింపాలి.

# బౌద్ధస్తూపానికిపూర్వవైభవం గొప్పబౌద్ధక్షేత్రంగాతీర్చిదిద్దుతా

**బౌద్ధస్తూపఅభివృద్ధిపనులకుశంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**




**నేలకొండపల్లి,అక్టోబర్-26 మీడియా టుడే ప్రతినిధి**
పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లిలో ఉన్న 3వ శతాబ్దానికి చెందిన చారిత్రక బౌద్ధ స్తూపాన్ని, పరిసర ప్రాంతాలను అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం నేలకొండపల్లిలో పర్యాటక సదుపాయాల కల్పన, బౌద్ధ స్థల సంరక్షణ/పునరుద్ధరణ పనులకు మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 3 వ శతాబ్దానికి చెందిన బౌద్ధ స్థూపాన్ని సుమారు 50-55 సంవత్సరాల క్రితం నేలకొండపల్లి గ్రామంలో గుర్తించారని, దేశంలోనే అత్యంత పెద్ద బౌద్ధ స్తూపాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధినిప్రారంభించినప్పటికీ పనులుపూర్తి చేయలేకపోయాయని అన్నారు. స్తూపం చుట్టూ ఉన్న ఒకటిన్నర కిలోమీటరు పరిధిలో పురావస్తు శాఖ అధికారులు గతంలో జరిపిన తవ్వకాల్లో ఎన్నో పురాతన వస్తువులులభ్యమయ్యాయని, వాటిని భద్రపరిచేందుకు స్థానికంగా వసతులు లేకపోవడంతో హైదరాబాద్ మ్యూజియంలో ఉంచారని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా వచ్చిన బౌద్ధ మతస్థులు, స్థానికుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని, రాబోయే రోజుల్లో బౌద్ధ కట్టడాలపై అవగాహన ఉన్న ప్రముఖ నిపుణులను, అధికారులను ఇక్కడికి ఆహ్వానించి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రదేశాన్ని అభివృద్ధి చేయడానికి ఎంత ఖర్చయినా వెనుకాడబోమని, బౌద్ధులకు ప్రత్యేకాకర్షణగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో ఇట్టి ప్రదేశాన్ని గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెరిటేజ్ శాఖ డైరెక్టర్ కుతాడి అర్జున్ రావు, హెరిటేజ్ శాఖ ఉప సంచాలకులు నాగరాజు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తహశీల్దార్ రాంప్రసాద్, కన్సల్టెంట్ శ్రీనివాస్, టూరిజం డీఈ రామకృష్ణ, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

**బోయ వాల్మీకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ - ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు.**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
జి నాగరాజు (అక్టోబర్ 26)
రామాయణ గ్రంథాన్ని రచించి లోకానికి పరిచయం చేసిన మహనీయుడు వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా సోమవారం గద్వాల కలెక్టరేట్లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలువురు అధికారులు, బోయ వాల్మీకి సంఘం నేతలతో కలిసి కలెక్టర్ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఎక్కువగా ఉన్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వీరికి కులవృత్తి లేనప్పటికీ వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని, బోయ అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా జీవనోపాధికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. బోయ వాల్మీకులు తమ పిల్లలను బాగా చదివించాలని,విద్య తోనే ఏ రంగంలోనైనా రాణించవచ్చని తెలిపారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణంలో సకల సద్గుణాలతో సీతారాముల జీవితాన్ని వర్ణించడం జరిగిందన్నారు. సనాతన భారతీయ గ్రంథాల్లో రామాయణం ముకుటాయమానంగా నిలుస్తుందని,మనిషి నైతిక విలువలతో జీవించడానికి దోహదపడుతుందని కొనియాడారు. ఇంత గొప్ప గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర భావితరాలకు తెలియజేసేందుకు జయంతి కార్యక్రమం దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు (స్థానిక సంస్థలు) ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పలువురు వాల్మీకి సంఘ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును కాపాడుకోవాలి

**మోహన్ కుమారన్ మంగళం మొయినాబాద్‌లో 'ఓట్ బచావో -- దేశ్ బచావో'**

**కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ విలేకరుల సమావేశం**

**నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**

**సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో । రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 26**
న్యూస్: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఏఐసీసీ పరిశీలకులు మోహన్ కుమారన్ మంగళం అన్నారు. 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మోహన్ కుమారన్ మంగళం మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే లక్ష్యంతో 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న భారీ




బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంతో పాటు రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు చల్లా నర్సింహారెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రఘునాథ్ యాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జులు భీమ్ భరత్, జగదీశ్వర్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, నాయకులు గౌరీ సతీష్, ఏనుగు జంగారెడ్డి, షాబాద్ దర్శన్, రాంరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఖాజా సలావుద్దీన్ అమీర్, చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డితో పాటు జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగి డీడబ్ల్యూఓ ఆఫీసులో డిప్టేషన్ పేరుతో నాలుగేళ్లుగా త్రిశష్ట

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి**
**మీడియా టుడే అక్టోబర్ 26:**



జిల్లాలో ఆదేశాల అమలుపై అనుమానాలు వ్యక్తం.సమావేశం పెట్టి మరీ బాలరక్ష భవన్‌కు వెళ్లాలని నిర్ణయం,మినిట్స్ బుక్‌లో నమోదుచేసినాకదలనిలికాంట్రాక్టు ఉద్యోగి వ్యవహారం" నాలుగేళ్లుగా డీడబ్ల్యూఓ కార్యాలయంలోనే విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాల అమలుపై తోటి ఉద్యోగుల్లో విస్మయం.నిర్ణయాలు అమలు కాకపోవడానికి కారణాలేమిటి?ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల ఆదేశాలే అమలు కావాలి. సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ఉద్యోగులు విధులు నిర్వహించాలి,కానీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ (డీడబ్ల్యూఓ) కార్యాలయంలో ఓ కాంట్రాక్టు ఉద్యోగి వ్యవహారశైలిచర్చనీయాంశంగా మారినట్లు సమాచారం. సంబంధిత ఉద్యోగిని తిరిగి బాలరక్ష భవన్ (బీఆర్‌బీ) కి వెళ్లి విధులు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించి,ఆ విషయాన్ని మినిట్స్ బుక్‌లో నమోదు చేసినప్పటికీ ఇప్పటికీ ఆయన అక్కడికి వెళ్లడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.సమావేశంలో నిర్ణయం,మినిట్స్ బుక్‌లో నమోదు లాంటివి జరిగినసదరు ఉద్యోగి బాలరక్ష భవన్‌కు తిరిగి వెళ్లి విధులు నిర్వహించాలనే అంశంపై డీడబ్ల్యూఓ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు సమాచారం.ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని మినిట్స్ బుక్‌లో సైతం నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ సంబంధిత ఉద్యోగి డీడబ్ల్యూఓ కార్యాలయంలోనే నాలుగు సంవత్సరాలుగా తిష్ట వేసుకోవడం లో ఉన్న ఆంతర్యం ఏమిటో తెలియ రావడంలేదని పలువురు పలు రకాలుగా ఆశాభావాలను వ్యక్తం చేస్తున్నారు. డిప్టేషన్ పద్ధతిలో బిడబ్ల్యూఓ కార్యాలయంలోకొనసాగుతున్నారన్న ఆరోపణలువ్యక్త మవుతున్నాయి సమావేశంలో నిర్ణయం తీసుకున్న తర్వాత కూడాఅదిఅమలుకాకపోవడానికి కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.నాలుగేళ్లుగా డీడబ్ల్యూఓ కార్యాలయంలోనేనా? బాలరక్ష భవన్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న సదరు ఉద్యోగి డిప్యూటేషన్‌పై డీడబ్ల్యూఓ కార్యాలయానికి వచ్చి సుమారు నాలుగేళ్లు గడిచినట్లుసమాచారం.ఇంతకాలం ఒకే కార్యాలయంలో కొనసాగడానికి అనుమతులు ఉన్నాయా?సదరు కాంట్రాక్ట్ ఉద్యోగి డిప్రెషన్ కూడా రద్దు అయినట్లు సమాచారం. అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు డిప్రెషన్ ఉంటుందా అనేది అనుమాన స్పందనగా ఉన్నది అని తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నట్లు తెలుస్తుంది. ఆదేశాలనుఅమలుచేయించాల్సిన బాధ్యత ఎవరిది?ఒకవేళ సమావేశంలో తీసుకున్న నిర్ణయం అధికారిక మినిట్స్ బుక్‌లో నమోదై ఉంటే,దాని అమలు పరిస్థితిని సంబంధిత అధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉంది. అయితే ఇక్కడ ఇ మధ్యలో వచ్చిన ఒక ఉద్యోగి వలన ఈ కాంట్రాక్ట్ ఉద్యోగి కి బలం చేకూరినట్లు ఉన్నది అనే అనుమానాలు కూడా లేకపోలేదనిఅనుకుంటున్నారు. ఈ కొత్తగా వచ్చిన ఉద్యోగి కి అన్నివిధాలా ఆసరాగా ఉంటున్నాడు అనే నెపం తో సదరు కాంట్రాక్ట్ ఉద్యోగిని బి ఆర్ బి కి వెళ్లకుండా అవుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతాధికారుల కండ్లు కప్పి ఈ సీనియర్ ఉద్యోగి కాంట్రాక్ ఉద్యోగిని బి ఆర్ బి కి వెళ్లకుండా కాపాడుతున్నట్లు తెలుస్తుంది.ఇట్టి విషయం పైన ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుంది అనే ఆరోపణలు వస్తున్నాయి.కొత్తగా వచ్చిన ఒక ఉద్యోగి అండ్డ తో బిఆర్ బి కి వెళ్ళడం లేదనే అనుమానాలుకార్యాలయంలోకి కొత్తగా వచ్చిన సిబ్బంది విధుల నిర్వహణ,పరిపాలనా నిర్ణయాల అమలుపై కూడా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. సమావేశంలో తీసుకున్న నిర్ణయానికే అమలు లేకపోతే,కార్యాలయ పరిపాలన ఎలా సాగుతోందన్న సందేహాలువ్యక్తమవుతున్నాయి. అయితే ఈ అంశాలపై సంబంధిత ఉద్యోగి, డీడబ్ల్యూఓ అధికారుల వివరణలు వెలుగులోకి రావాల్సిఉంది.ఉన్నతాధికారులు స్పందించేనా?ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి,డిప్యూటేషన్ ఉత్తర్వులు,సమావేశపు మినిట్స్, తదుపరి జారీ చేసిన ఆదేశాలు, వాటి అమలు తీరును పరిశీలించాలని పలువురు కోరుతున్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయం అమలు కాకపోవడానికి కారణాలను వెల్లడించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.సమావేశంలో నిర్ణయం తీసుకున్నా.మినిట్స్ బుక్‌లో నమోదు చేసినా.ఆ నిర్ణయం అమలు కాకపోవడంపై అధికార యంత్రాంగం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి.

## శ్రీ ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు హాజరైన ఎమ్మెల్యే

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 26)**



గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని తుమ్మలచెరువు, రాయపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గద్వాల గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించరూ ఎమ్మెల్యేకి వాల్మీకి సంఘం నాయకులు సర్పంచ్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ వాల్మీకి సోదరులకు వాల్మీకి మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఆదికవి వాల్మీకి మహర్షి రామాయణం రచించారు మనం ఏదో సందర్భంలో రామాయణం గురించి ఆ సీతారాముల గురించి ప్రపంచానికి తెలియజేశారు గ్రామాలలో వాల్మీకి విగ్రహం చేయడం గ్రామంలో ఒక పండగ వాతావరణం నెలకొంటుంది ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దేవుని అనుగ్రహం ఉన్న ఉన్నప్పుడే మనం ఏ పని చేసినా ఆ పనిలో విజయం కలుగుతుందనీ అన్నారు గద్వాల నియోజకవర్గంలో ప్రతి గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది వాల్మీకి జయంతి వేడుకల సందర్భంగా పండగ వాతావరణం ఏర్పడిందన్నారు గ్రామాలలో రైతులు ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వాల్మీకి మహర్షి ఆశీస్సులతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ మాజీ కౌన్సిలర్ మురళి సర్పంచ్ రాజు నాయకులు రామకృష్ణ రెడ్డి రాముడు రాజప్ప గౌడ్ హనుమంత్ రెడ్డి సిద్దు నాయకులు కార్యకర్తలు వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మండల కేంద్రంలో వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నంప్రభాకర్



**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవి అక్టోబర్ 26**
హుస్నాబాద్,నియోజకవర్గం లోని కోహెడ మండల కేంద్రంలో వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రిపొన్నంప్రభాకర్.సర్పంచ్ సుజాత బాలకిషన్ , మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్ , పీడీ డీఆర్డీఏ జయదేవ్ ఆర్య,ఇతర ముఖ్య నేతలు,అధికారులు మంత్రిపొన్నంప్రభాకర్,గౌరవేల్లిప్రాజెక్ట్,వైఎస్సార్,హయాంలోప్రారంభమైంది.20 ఏళ్ల తర్వాత గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తవుతుంది కాలువలకు భూసేకరణ వేగంగా జరుగుతుంది. 2027 లో సాగు నీరు అందిస్తుంది.భూసేకరణ కు రైతులంతా సహకరించాలి వచ్చే సీజన్ లో వరి వేయవద్దు నీళ్ళు లేవు.. విద్యుత్ ఇబ్బందులు ఉంటాయి.ముఖ్యమంత్రి ఎల్ నినో ప్రభావం పై కేబినెట్,లో చర్చించారు.సన్న వడ్ల కి బోనస్ ఇస్తున్నాం,ఎప్పుడు ఇవ్వకుండా లేదుఈసారి సన్న వడ్ల కి బోనస్ కన్నాఎక్కువకికొంటున్నారు.కానీ అప్రమత్తంగా ఉండాలి, అడ్వాన్స్ ఇచ్చి వడ్లు కొనుగోలు చేసి డబ్బులు ఎగ్గొట్టే అవకాశం ఉంటుంది రైతులుమోసపోవద్దు మార్కెట్లోనేధాన్యంఅమ్మండి. 4గంటల్లో డబ్బులు అకౌంట్ లోపడుతాయి.నియోజకవర్గంల 136కొనుగోళ్ళుకేంద్రాలుప్రారం భించుకున్నాం. .రైతులు తాలు పట్టిన తరువాత అదనంగా జోకితే కొనుగోలు కేంద్రాలదే బాధ్యత..రైతులు తాలు పట్టాలి.నీళ్ళు పొదుపుగా వాడుకోవాలి.. వచ్చే వర్షాకాలం వరకు వర్షాలు పడే అవకాశం లేదు,వర్షాల పడితే నీళ్లు ఇంకెలా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి.సిద్ధిపేట జిల్లా లో అక్కన్న పేట మండలం ఇంకుడు గుంతల నిర్మాణంలో ప్రథమ స్థానం లో ఉందిమేజిక్ ఫిట్స్ , బోర్ వేల్,రీఛార్జిపాయింట్స్ ,చెరువులు తవ్వుకోవడం , ఫామ్ కుంట , ఊరు కుంట లు నిర్మించుకోవాలి వాడుకున్న ప్రతిచుక్కకాపాడుకోవాలి.రెండు సంవత్సరాల వరకు సరిపడ తిండిగింజలు ఉన్నాయి.. తాగునీరు కి ఇబ్బంది ఉందిగతంలో కరోనా వస్తె మోదీ గంట కొట్టుకుంటే కొట్టలేదా.. రాష్ట్రంలో కరోనా ఎతీం తెచ్చింద అని అడిగామా..?ఎల్ నినో ప్రభావం తో కరువు తెలంగాణ లోనే లేదు..ప్రపంచ దేశాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయి.

# హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో లోక కల్యాణం కోసం 18వ చండీయాగం నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 26



హుస్నాబాద్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో లోక కల్యాణం కోసం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 18వ చండీయాగం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని మంత్రి అమ్మవారిని ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నంప్రభాకర్,మాట్లాడుతూ, ప్రతి పౌర్ణమి రోజున హుస్నాబాద్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మహా చండీయాగం, ప్రతి అమావాస్య రోజున కొత్తకొండలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న మహా చండీయాగంలో హుస్నాబాద్ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సూచించారు.

# రక్తదానం-ప్రాణదానంతో సమానం

- పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో సామాజిక బాధ్యత చాటుకున్న మీడియా ప్రతినిధులు
- రక్తదానం చేసిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్యతో పాటు జర్నలిస్టులు.



సూర్యాపేట, అక్టోబర్ 26. మీడియా టుడే:
రక్తదానం-ప్రాణదానంతో సమానం. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే సంకల్పంతో జర్నలిస్టులు రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య రక్తదానం చేశారు. ఆయనతో పాటు జర్నలిస్టులు సందీప్, అనిల్, శ్రీనివాస్ తదితరులు శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తం అవసరమైన వారికి సకాలంలో అందితే ప్రాణాలను కాపాడవచ్చనే సందేశాన్ని ఈ సందర్భంగా జర్నలిస్టులు చాటిచెప్పారు. వార్తల సేకరణతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, అవసరమైన సందర్భాల్లో సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలనే స్ఫూర్తిని తమ చర్య ద్వారా చాటారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని తమ వంతు సహకారం అందించారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 26



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిఅధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 133 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు.ఈ సమావేశంలో డిఆర్‌ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా అక్టోబర్26 (మీడియా టుడే)



ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, అవసరమైన చోట క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుపై తీసుకున్న చర్యలను సంబంధిత దరఖాస్తుదారులకు తెలియజేయాలని ఆదేశించారు.ఈ ప్రజావాణిలో మొత్తం 28 దరఖాస్తులు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 9, ఇందిరమ్మ ఇళ్లకు 2, పింఛన్లకు 3, ఇతర సమస్యలకు సంబంధించి 14 దరఖాస్తులు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి రవి కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కలెక్టర్‌ను కలిసిన TJA జిల్లా కమిటీ

ములుగు జిల్లా అక్టోబర్26(మీడియా టుడే)
ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావ్ ను తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (ɹజీూ) ములుగు జిల్లా కమిటీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేయటం తోపాటు శాలువాలతో సన్మానించారు.కాగా,తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (ɹజీూ)ములుగు జిల్లా కమిటీ సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు సహకరించాలని వారు కలెక్టర్ ను కోరారు.దీంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ɹజీూ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ɹజీూ ములుగు జిల్లా అధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల కొమురయ్య, గౌరవ అధ్యక్షులు ఎర్రం స్వామి, ఉపాధ్యక్షులు గంపల శివ,చల్లగురుగుల రాజు, సంయుక్త కార్యదర్శి గట్టు ప్రశాంత్ గౌడ్, కమిటీ సభ్యుడు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# పాలకులు పాలనాధికారులు భూభారతిలో రైతులహక్కులను కాపాడండి

## దళిత రైట్స్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్యాల పెద్ద రవి మాదిగ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే అక్టోబర్ 26
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోనికి రాగానే రైతులభూములకు పట్టాలు ఇవ్వాలనే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని అమలు లోనికి తెచ్చారు. ప్రజలు రైతులు తమ భూములకు పట్టాలు వస్తాయని సంతోష పడ్డారు.వాటి ద్వారా తమ అవసరాలు తీర్చుకొని అభివృద్ధి చెందాలి, అని కలలు కన్నారు.ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన రైతుల ఆశలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగామారాయి అని లలిత రైట్స్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్యాల పెద్ద రవి మాదిగ అన్నారు. భూపాల పల్లి జిల్లా పాలనాధికారి నిజాయితీ పరుడు అయినప్పటికీ అదనపు పాలనాధికారుల దురాశ కారణంగా జిఓ లు నిబంధనల పేరుతో రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. సంవత్సరాలు గడిచినా ఒక్క రైతుకు కూడా నిజాయితీగా పట్టా పాస్ బుక్ ఇవ్వలేక పోయారు అని ఆయన అన్నారు.భూపాల పల్లి జిల్లా లో అదనపు పాలనాధికారులు అతని క్రింద పని చేస్తున్న హరి హర బుక్క రాయలు అనే సామంత రాజులు అవినీతి కేసులో సస్పెండ్‌అయి జీతం లేకుండా పని చేస్తున్నారు అన్నారు. వీరు రైతులకు శాపంగా మారారు(జీతం లేని అధికారులను ఆ సీటు నుండి తొలగించాలి ) మండల స్థాయి అధికారులు రిపోర్ట్ పంపినప్పటికి రకరకాల కొర్రీలతో ఫైళ్ళను వెనక్కి పంపి ముడుపులుముట్టనిదే క్లియర్ చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.లేదు రైతులు తమ భూములకు పట్టాలు వస్తే తమ ఇంటిలో ఎదిగిన ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేయవచ్చు, పిల్లలను ఉన్నత చదువులు చదివించు కోవచ్చు,అని ఎన్నో ఆశలతో ఆఫిస్ చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా అదనపు పాల నాధికారులకు పని చేసి పెట్టాలనే కనీస కనికరం లేకుండా పోయింది అన్నారు. ఒక సమా వేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారిని వందల మందిలో నిలబెట్టి చివాట్లు పెట్టీ మందలించినప్పటికి ఆ తిట్లు బూడిదలో పోసిన పన్నీరు లాంటి మాటలు గానే మిగిలి పోయాయి అని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. జిల్లా పాలనాధికారి మంచి తనం అవినీతి పరులకు లోకువగా మారింది,అవినీతి శాఖ అధికారులు ఒక ప్రక్క రైడ్స్ చేస్తున్నా,మార్పు రావడం లేదు అని దళిత రైట్స్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్యాల పెద్ద రవి మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. రేగొండ,చిట్యాల, మొగుళ్ళపల్లి,గణపురం మండలాల రైతులు తమ పరిస్థితిని బాధను మల్యాల పెద్ద రవి మాదిగ దృష్టికి తీసుకువెళ్లి తమ గోడును వెల్లబుచ్చుకున్నారని ఆయన తెలిపారు.మరో పక్క కొత్త బిచ్చగానికి పొద్దెరుగదు అన్నట్లు కొత్తగా ఉద్యోగంలో చేరిన అధికారి రూల్స్ నిబంధనల పేరుతో క్రింది స్థాయి అధికారులకు చుక్కలు చూపిస్తున్నారు ఆరు అని అన్నారు.అతని వద్దకు ఫైల్ పంపాలంటేనే సెక్షన్ అధికారులకు పాయింట్లు తడుస్తున్నాయి అని అన్నారు. అన్నా లోపల ఇవ్వలేదని రోజు మీటింగ్ పెట్టీ నిబంధనల ప్రకారం ఉంటేనే ఫైల్స్ పంపండి అని ఒత్తిడి చేయడంతో సిబ్బంది నెలలు గడిచినా ఫైల్స్ వారి దగ్గరకు పంపడం లేదు అన్నారు.పంపినా నిబంధనలకు విరుద్ధంగా ఉందనిఆదళిత బహుజన అధికారులకు సస్పెన్షన్ మేమో వార్నింగ్ లాంటివి ఇస్తూ హడలెత్తిస్తున్నారు అన్నారు. ప్రజలకు రైతన్నలకు సేవ చేయడం అధికారులు బాధ్యత గా స్వీకరించాలి అన్నారు. అన్న దాత సుఖీభవ అనాలి ఎదిగిన ఆడపిల్లలు గుండెలపై భారంగా ఉన్నారు అనే సంగతి ఆ కొత్తగా వచ్చిన అధికారికి తెలియక పోవడం బాధాకరం ఉందన్నారు.తరతరాలుగా రైతులు సేద్యం చేస్తున్న భూములకు కూడా పట్టాలు రాక రైతులు ఎన్నోరకాలుగా గోస పడుచున్నారు అని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రెవెన్యూ మంత్రి ఎన్నో భూములకు పట్టాలిచ్చాం, అని వేదికలపై సగర్వంగాప్రకటనలు చేస్తున్నారు.భూపాలపల్లి జిల్లా రైతుల గోస వారికి పట్టడం లేదు అన్నారు. మంత్రి మీటింగ్లు పెట్టీ అధికారులకు ఆదేశాలు జారీ చేసినా ఇక్కడ చెవిటి వాడి ముందు శంఖం ఊది నట్లుగా ఉన్నదని రైతుల గోసను పాలకులు రెవెన్యూ మంత్రి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు చొరవ తీసుకుని పాలనాధికారులు రైతుల గోసను పట్టించుకొని సకాలంలోఅధికారులుపనులుచేసే విధంగా అదేశాలివ్వాలని దళిత రైట్స్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్యాల పెద్ద రవి మాదిగ ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# మహర్షి వాల్మీకి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

ఐడిఓసీ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు.

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

ములుగు జిల్లా అక్టోబర్26(మీడియా టుడే)
మహర్షి వాల్మీకి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సత్యం, ధర్మం, నైతిక విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు.మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనాతో కలిసి జిల్లా కలెక్టర్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణ మహాకావ్యం ద్వారా సత్యం, ధర్మం, మానవీయ విలువలను చాటిన మహనీయుడు వాల్మీకి అని పేర్కొన్నారు. ఆదికవిగా భారతీయ సాహిత్యంలో విశిష్ట స్థానం పొందారని తెలిపారు.రామాయణంలో వివరించిన కుటుంబ బంధాలు, బాధ్యతలు, నైతిక విలువలు నేటి సమాజానికి మార్గదర్శకమని అన్నారు. యువత మహనీయుల జీవితాలను అధ్యయనం చేసి, వారి ఆదర్శాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి రవి కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రామ్మోహన్, వాల్మీకి కుల



సంఘం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

నిజామాబాదు అక్టోబర్ 26(మీడియా టుడే ప్రతినిధి):
ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. సమాజంలో సత్ప్రవర్తన, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు వాల్మీకి బోధనలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.మహర్షి వాల్మీకి చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయికుమార్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు నరేష్, బీసీ సంఘాల నాయకులు బుస్స ఆంజనేయులు, రాజేశ్వర్, బస్వాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అనూహ్య స్పందన

## మొత్తం 9 దరఖాస్తులు స్వీకరణ.. గైర్హాజరైన అధికారుల వివరాలు కలెక్టర్‌కు నివేదిస్తాం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 26
సైదాపూర్ మండల కేంద్రంలోనిప్రజాసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణికి సైదాపూర్ మండలంలో అనూహ్య స్పందనలభించింది .సైదాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీడీవో యాదగిరి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో యాదగిరి మాట్లాడుతూ ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుతెలిపారు. గతంలో మండల ప్రజలు తమ సమస్యలను జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో తెలియజేసేందుకు కరీంనగర్ వెళ్లాల్సి వచ్చేదని, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం సైదాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమకు ఉన్న సమస్యలను ప్రజావాణి ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.ప్రజావాణికి కొంతమంది అధికారులు గైర్హాజరైనట్లు ఎంపీడీవో యాదగిరి తెలిపారు. గైర్హాజరైన అధికారుల వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.ప్రజావాణిలో తహసీల్దార్ విభాగానికి సంబంధించి మూడు దరఖాస్తులు, హౌసింగ్ విభాగానికి ఐదు దరఖాస్తులు, ఎంపీవో విభాగానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. మొత్తం తొమ్మిది దరఖాస్తులు



స్వీకరించినట్లు ఎంపీడీవో వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, ఎంపీడీవో యాదగిరి, తహసీల్దార్ శ్రీనివాస్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
వీడియో టుడే అక్టోబర్ 26



:ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 70 దరఖాస్తులు ప్రజల నుండి అందినట్లు తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణిలో దరఖాస్తులు అందచేస్తున్నారని తెలిపారు. అర్జీలను అధికారులు పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా, అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా వారంలోగా చర్యలు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీలపై తీసుకున్న చర్యలు, పరిష్కార స్వభావాన్ని ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

- నవంబర్ 6లోగా ఫారం-18 దరఖాస్తులు సమర్పించాలి: కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 26(మీడియా టుడే):
అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదయ్యేలా కళాశాలల ప్రిన్సిపాళ్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లతో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఆశించిన స్థాయిలో దరఖాస్తులు అందలేదని కలెక్టర్ పేర్కొన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన పట్టభద్రుల నుంచి ఫారం-18 దరఖాస్తులను నవంబర్ 6లోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి కళాశాలలో నోడల్ అధికారిని నియమించి ఎన్నికల విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బోధనా, బోధనేతర సిబ్బంది, అర్హులైన ప్రస్తుత, పూర్వ విద్యార్థుల వివరాలు సేకరించి కళాశాలల వారీగా అర్హుల జాబితా రూపొందించాలని తెలిపారు. దరఖాస్తుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, నోడల్ అధికారులతో ప్రత్యేక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అర్హులైన పట్టభద్రులు ఎవరూ ఓటరు నమోదుకు దూరం కాకుండా కళాశాలల యాజమాన్యాలు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్, వివిధ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం అక్టోబర్ 27, 2026

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 26 (మీడియా టుడే)




కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మోతీనగర్ డివిజన్ పీఆర్ నగర్‌లో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిశెట్టి రఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి రాఘవేందర్, సతీష్ గౌడ్, గోపాల్ చౌదరి, లక్ష్మయ్య, బుచయ్య, ఉపేందర్, గంట శ్రీను, ఇందర్‌జీత్ సింగ్, కిరణ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**- జలమండలి అధికారులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలు**

మీడియా టుడే,ఉప్పల్, అక్టోబర్ 26:



నియోజకవర్గ పరిధిలో డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. సోమవారం జలమండలి జీఎం కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు సమస్యలపై చర్చించారు. మల్లాపూర్, శక్తి సాయినగర్ డివిజన్లలో తక్కువ ఒత్తిడితో తాగునీటి సరఫరా, పొంగిపొర్లుతున్న డ్రైనేజీల నిర్వహణ సమస్యలను మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే.. కొత్తగా నిర్మించాల్సిన డ్రైనేజీ లైన్లు, తాగునీటి పైప్‌లైన్లకు సంబంధించి అంచనాలు సిద్ధం చేయాలని జలమండలి జీఎం, డీజీఎంలను ఆదేశించారు. ఈ సమావేశంలో జలమండలి జీఎం సంతోష్, డీజీఎం వేణుగోపాల్, మల్లాపూర్ మేనేజర్ రోహిత్, నాచారం మేనేజర్ రోహిత్, మాజీ కార్పొరేటర్లు, జలమండలి సిబ్బంది పాల్గొన్నారు.

## 24 గ్రామాలకు ఒక్కటే ఫిర్యాదు

### ప్రజావాణిపై అవగాహన ఏదీ

జగదేవ్‌పూర్, అక్టోబర్ 26 (మీడియా టుడే):




జగదేవ్‌పూర్ మండలంలోని 24 గ్రామాలకు సంబంధించి సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఒకే ఒక్క ఫిర్యాదు అందడం చర్చనీయాంశంగా మారింది. ఇటిక్యాల గ్రామానికి చెందిన యువకులు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. గ్రామంలో మద్యం విక్రయాల వల్ల కొన్ని కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వాటిని అరికట్టాలని కోరుతూ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని 24 గ్రామాల ప్రజలకు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజావాణి ఒక వేదికగా ఉన్నప్పటికీ, ఒక్క ఫిర్యాదు మాత్రమే రావడం గమనార్హం. ప్రజావాణి కార్యక్రమంపై గ్రామస్థులకు తగిన అవగాహన ఉందా? అధికారులు విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

## దుమ్ముగూడెంలో పోలీసుల బైక్ ర్యాలీ

**- 150 మందికి హెల్మెట్ల పంపిణీ**

**ప్రజలకు పలు అంశాలపై అవగాహన**




దుమ్ముగూడెం ,అక్టోబర్ 26(మీడియా టుడే):
పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం పోలీసులు సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముందు 150 మందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీస్ అమరవీరుల త్యాగాలు, దేశ రక్షణలో వారు చేసిన సేవలను వివరించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, అనుమానాస్పద లింకులకు దూరంగా ఉండటం, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఇతరులతో పంచుకోకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం దుమ్ముగూడెం పోలీస్‌స్టేషన్ నుంచి క్రాస్‌రోడ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, సీఐలు సట్ల రాజు, రాజు వర్మ, వెంకటప్పయ్య, ఎస్సైలు జగన్మోహన్ చారి, శ్యాం ప్రసాద్, పోలీసు, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెర్లపల్లిలో ప్రత్యేక శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి మార్వాడీ సిర్వి సమాజ్ ప్రతినిధుల వినతి**



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 26:
చెర్లపల్లి ప్రాంతంలో మార్వాడీ సిర్వి సమాజ్‌కు ప్రత్యేక శ్మశానవాటిక ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మార్వాడీ సిర్వి సమాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసిన చెర్లపల్లి, ఈసీ నగర్ ప్రాంతాల ప్రతినిధులు.. ప్రత్యేక శ్మశానవాటిక లేక అంత్యక్రియల సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా స్థలం కేటాయించేలా సహకరించాలని కోరారు. శ్మశానవాటిక ఏర్పాటుకు అవసరమైన నిబంధనలు పాటించడంతోపాటు, ఏర్పాటు అనంతరం నిర్వహణ, పరిశుభ్రత బాధ్యతలను సమాజం తరఫున చూసుకుంటామని ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పక్ష పార్టీల మాటలు నమ్మవద్దు

**ఎలినినో ప్రభావంపై ప్రజలు అప్రమత్తముగా ఉండండి - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి**




నిజామాబాదు అక్టోబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి):
ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణతో కలిసి విలేకరుల సమావేశంలో కాట్ పల్లి నగేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతు మా ప్రభుత్వం వచ్చి 3సంవత్సరాలలో గత 2సంవత్సరాలలో పుష్కళంగా వర్షాలు పడ్డాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన కరెంట్ ఇచ్చామని,కాని దురదృష్టవషాత్తు ఈ సంవత్సరం ఎలినినో ప్రభావం వలన వర్షాలు సరిగా పడలేవని ఈ ప్రభావం ప్రపంచంలోని 110 దేశాలతో పాటు,మన దేశం,మన రాష్ట్రమలో కూడా ఉందని దీన్ని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అని అనడం వారి అవివేకాన్ని తెలియజేస్తుందన్నారు.మన జిల్లాలో ఉన్న ముఖ్య నాయకులు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి,భూపతి రెడ్డి , జిల్లాలోని ముఖ్య నాయకుల చొరవతో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కరెంట్ సరఫరా చేసి, రైతులు నష్టపోకుండా వారిని ఆదుకున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా ముందస్తుగా పడిన వర్షాలతో నిజాంసాగర్ లో 10టీఎంసీ నీటి నిల్వతో అదేవిదంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుతో 40టీఎంసీ లతో రైతులకు కొంత ఊరట కలిగిందన్నారు. రాష్ట్రములో గతంలో విద్యుత్ వినియోగం 13వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం చేస్తుంటే ఈ సంవత్సరం రాష్ట్రంలో సుమారు 20వేల మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తునారన్నారు.మన జిల్లాకు 300మెగావాట్ల యూనిట్ల కోట ఉంటే రైతులను ఆదుకోవాలని 750 మెగావాట్లను వినియోగించుకోవడం జరిగిందన్నారు.అంటే సగటుగా రోజు 500మెగావాట్ల విద్యుత్ను వాడుతున్నామన్నారు .అయినా ప్రతి పక్షాలు మాట్లాడుతు ఈ ఎలినినో తెచ్చింది రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నారని ప్రతి పక్షాలకు సిగ్గుండి మాట్లాడుతున్నారో సిగ్గులేకుండా మాట్లాడుతున్నారో ప్రజలు అన్ని గమనిస్తునరన్నారు.ఆనాడు కరోనా వచ్చిన సమయంలో ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని కరోనా యావత్తు ప్రపంచం మొత్తం వచ్చిందని, ప్రతి పక్ష పార్టిగా మా కాంగ్రెస్ పార్టీ అప్పటి ప్రభుత్వానికి మద్దత్తు తెలిపామే తప్ప ఏనాడు కరోనాను బిఆర్ఎస్ తెచ్చి ప్రజల ప్రాణాలు తీసిందని అనలేదన్నారు.అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కరోనాను పట్టించుకోకుండా కరోనాకు ఒక పారాసిటమాల్ వేసుకుంటే పోతుందని అవహేళన చేసిన ప్రతి పక్ష పార్టీగా ఒక మాట కూడా అనలేదన్నారు.కెసిఆర్ మాటల వలన చాలా మంది అమాయక ప్రజలు ఇండ్ల నుండి బయటికి వచ్చి తమ ప్రాణాలను కరోనాతో కొల్పోయరన్నారు.ఈ ఎలినినో వలన వర్షాలు పడకపోతే హరీష్ రావ్ మరియు కేటిఆర్ రేవంత్ రెడ్డి మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడ్తునరన్నారు.బిడ్డ హరీష్ మరియు కేటిఆర్ మీ మాటలకు వ్యతిరేకంగా మేము కూడా మీ తోలు తీస్తాం చీరెస్తాం అనచ్చు కాని మాది కాంగ్రెస్ పార్టీ గాంధేయా పార్టీ మాకు ఒక పద్ధతి ఉందని ప్రతి పక్ష పార్టీలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ ది అని తెలిపారు.జిల్లా రైతంగాన్ని ఒకటే కోరుతున్నాం కాంగ్రెస్ పార్టీ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రతి పక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సన్న వడ్లకు 500బోనస్ ఇచ్చిన ఘనత మాది అని,ఈ సిజన్లో వివిధ రాష్టం నుండి వ్యాపారులు ఇక్కడి రైతుల వద్దకి వచ్చి ప్రస్తుతం దాదాపు 3200నుండి 3400వరకు సన్న వడ్లను కొంటున్నారంటే రేవంత్ రెడ్డి కారణమని తెలిపారు.రైతులు రెండవ పంటగా వరిని వేయకుండా అరుతడి పంటలు వేయండి అని కోరడం జరిగింది.ప్రజలకు ముందుగా తాగు నీరు ముఖ్యమని కావున ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని గ్రామ స్థాయిలో కూడా ప్రజలు నీటిని వృధా చేయకుండా వాడాలని కోరారు.

నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతు ఎలినినో ప్రభావం దేశం మొత్తంతో పాటు మన రాష్ట్రము లో కూడా ఉంటే తాటి చెట్టుల పెరిగిన హరీష్ రావ్ కి అవగింజ అంత తెలివి లేదని,రామారావు డ్రామారావు అని మండిపడ్డారు.ఎలినినోను ఎలా ఎదుర్కోవాలో సూచనలు ఇస్తే తీస్కుంటామని అనవసరంగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోమన్నారు.ప్రభుత్వం ఎలినినో ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని అదేవిదంగా నగర ప్రజలు త్రాగు నీటిని వృధా చేయకుండా నల్ల కులాఇలను అనవసరంగా ఓపెన్ చేయవద్దని తెలిపారు.రాష్ట్ర ఊర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ మాట్లాడుతు ఇప్పటివరకు జిల్లా అధ్యక్షులు చెప్పినవన్నీ వాస్తవాలు ప్రజలు గమనించాలని, అదేవిదంగా సర్ పైన ఢిల్లీలో నవంబర్ 1న పెద్ద ఎత్తున రాంలిలా మైదానంలో జరిగే కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా పార్టీ కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్,నగర మేయర్ ఉమారాణి, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యులు రామకృష్ణ,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కౌడప్ శరత్,గాదారి గోపి, రత్నాకర్ గౌడ్,జిల్లా పార్టీ కోశాధికారి భక్త వత్సలమ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల నర్సయ్య,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రాజా నరేందర్ గౌడ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, ప్రవీణ్ గౌడ్,కార్పొరేటర్లు ఎర్రం గంగాధర్,అహ్మద్, రవి, గణేష్,రఘు, నరేందర్,కిషన్,మహిళా కాంగ్రెస్ నాయకులు అపర్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారత రైతు మహాసభలను జయప్రదం చేయండి

**సీపీఎం మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్ పిలుపు**

**గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో ముందస్తు సమావేశం**



గరిడేపల్లి: అక్టోబర్ 26: మీడియా టుడే:
వీర తెలంగాణ పోరాటాల పురిటిగడ్డ అయిన నల్గొండ జిల్లాలో నవంబర్ 15 నుండి 18 వరకు నిర్వహించనున్న అఖిల భారత 36వ రైతు మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్ పిలుపునిచ్చారు.?గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలోని సుందరి భిక్షమయ్య భవన్‌లో బి. అర్జున్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.కె. యాకూబ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేసుకుంటున్న పలు ఒప్పందాలు వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టడమే కాకుండా, దేశ స్వతంత్రాన్ని, సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నాయని విమర్శించారు.?రైతు రక్షణే ధ్యేయంగా ఏఐకేఎస్ పోరాటాలు:?కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, వ్యవసాయ రంగాన్ని పరిరక్షించుకోవడానికి 'అఖిల భారత కిసాన్ సభ' ( ఏఐకేఎస్ ) నిరంతరం ఉద్యమిస్తోందని తెలిపారు. గతంలో కేంద్రం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో సుదీర్ఘకాలం జరిగిన చారిత్రాత్మక రైతు పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. ఆ ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.?అలాగే విద్యుత్ రంగాన్ని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా రైతులను చైతన్యపరుస్తూ ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.?తెలంగాణ రైతు సమస్యలను పరిష్కరించాలి:? రాష్ట్రంలో సాగునీరు లేక బీడుగా మారిన భూములకు సాగునీరు అందించే ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, పోడు భూములకు హక్కు పట్టాలు ఇవ్వాలని, కౌలు రైతులకు న్యాయం చేస్తూ సకాలంలో బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. పంట రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ కాకపోవడంతో రాష్ట్రంలో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?నల్గొండలో జరిగే ఈ 36వ అఖిల భారత రైతు మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరూ విరివిగా విరాళాలు అందించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఎనాల సోమయ్య, అధ్యక్షుడు రాయిరాల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సుశీల, జుట్టుకొండ కలమ్మ, అలాగే దోసపాటి భిక్షం, అంబటి భిక్షం, దోసపాటి సుధాకర్, మండవ సైదులు, గుండెబోయిన సముద్రం, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

**- ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి: కలెక్టర్ అంకిత్**



భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 26(మీడియా టుడే):
ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి భూ, రెవెన్యూ, సంక్షేమ పథకాలు, పింఛన్లు, గృహాలు, ఉపాధి, మౌలిక వసతులకు సంబంధించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని కార్యాలయంలోనే వినతులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించాలని సూచించారు. ప్రజావాణిలో పాల్వంచ మండలం పాండురంగాపురానికి చెందిన నిమ్మల సువర్ణ తన వ్యవసాయ భూమికి సంబంధించి ఐదు ఎకరాలకు పట్టా మంజూరు చేయాలని కోరగా, లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన కీసర కృష్ణవేణి ప్రాణాపాయంగా మారిన 33 కేవీ విద్యుత్ లైన్‌ను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. మణుగూరు మండలం రామానుజ గ్రామానికి చెందిన సున్నం స్వప్న సమ్మక్క--సారక్క గిరిజన సొసైటీలో తన పేరు నమోదు చేయాలని కోరారు. ఈ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ బదిలీ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బల్మూర్ మండల కేంద్రంలో పత్తి చేలకు వెళ్తున్న పిల్లలకు విముక్తి

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 26):



పత్తి చేలకు తరలి వెళ్తున్న బడి బయటి పిల్లలకు అధికారులు విముక్తి కల్పించారు. వివరాల్లోకి వెళితే అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఇతర ప్రాంతాల నుండి బుల్లోరా, ఆటో ,ట్రాక్టర్ , వాహనాలలో 22 మంది పిల్లలు పత్తి చేలకు వెళ్తున్న వారిని విముక్తి కల్పించారు. విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, స్వచ్ఛంద సంస్థ కోనేరు, ఆధ్వర్యంలో సంయుక్తంగా వివిధ ప్రాంతాలు లింగాల, క్యాంపు రాయవరం, దారారం, బల్మూర్, ప్రాంతాల పిల్లలకు విముక్తి కల్పించి వారిని వారి వారి పాఠశాలలకు తిరిగి పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మల్లేష్, పోలీస్ శాఖ పిసి ప్రసాద్, కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కో-ఆర్డినేటర్లు జాకీర్ హుస్సేన్, శ్రీనివాసులు, శివుడు, సర్పంచి భర్త మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వితంతు పెన్షన్‌ను మిర్యాలగూడకు మార్పించి లబ్ధిదారురాలికి అందజేత

మిర్యాలగూడ, అక్టోబర్ 26 (మీడియా టుడే):
మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన పెరికేటి లక్ష్మి భర్త బ్రహ్మాచారి లేట్ 2017లో నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తాత్కాలిక చిరునామాతో ప్రభుత్వ వితంతు పెన్షన్ మంజూరైంది. అయితే అప్పటి నుండి ఆమె మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నప్పటికీ, ప్రతి నెల పెన్షన్ తీసుకోవడానికి నాగార్జునసాగర్ హిల్ కాలనీకి వెళ్లాల్సి వచ్చేది. దీంతో ఆమె తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను 6వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి పెన్షన్‌ను నాగార్జునసాగర్ నుండి మిర్యాలగూడకు మార్పించేందుకు కృషి చేశారు. ఈ క్రమంలో పెన్షన్ మార్పిడి పూర్తికావడంతో లబ్ధిదారురాలికి పెన్షన్ నగదును అందించారు. తన సమస్యను పరిష్కరించి, ప్రతి నెల దూరప్రాంతానికి వెళ్లే ఇబ్బందుల నుంచి ఉపశమనం కల్పించిన భూక్య రాంబాబుకి పెరికేటి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు కే.సీ. మోహన్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శ

**- త్వరగా కోలుకొని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్ష**

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 26:



రోడ్డు ప్రమాదంలో గాయపడి సూర్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నమస్తే తెలంగాణ కాప్రా రిపోర్టర్ కే.సీ. మోహన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లి మోహన్‌ను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. మోహన్ త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి తన విధుల్లో చేరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. జర్నలిస్టు ఆరోగ్య పరిస్థితిపై ఆయన ఆరా తీసి, మోహన్‌కు ధైర్యం చెప్పారు.

## ఓట్ బచావో -- దేశ్ బచావో

**నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అత్యవసర సమావేశం.**

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 26)



నేడు 27-10-2026, మంగళవారం, అచ్చంపేట పట్టణంలోని బి.కె. ప్యాలెస్‌లో మధ్యాహ్నం 2:00 గంటలకు ఓటు బచావో దేశ్ బచావో కార్యక్రమంపై అత్యంత ముఖ్యమైన అత్యవసర సమావేశం నిర్వహించబడుతుందని,ఈ సమావేశం డీసీసీ అధ్యక్షులు మరియు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. ఏఐసీసీ పరిశీలకులు రవీంద్ర దాస్ ??ర్ ఇన్‌చార్జి సిద్దేశ్వర్ హాజరుకానున్నారని సమావేశంలో ఓట్ బచావో -- దేశ్ బచావో కార్యక్రమం,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ,పార్టీ సంస్థాగత కార్యక్రమాలు మరియు తదుపరి కార్యాచరణ చేపట్టనున్నారని. ఈ కార్యక్రమానికిబల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు,బిఎల్ఎ-2లుకాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులుఇతర ముఖ్య నాయకులుప్రతి ఒక్కరి హాజరు తప్పనిసరి. కావున ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ, మధ్యాహ్నం 2:00 గంటలకు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుచెల్లమల్ల రామప్రసాద్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు

# అనాసాగరంలబ్ధిదారులకుపట్టాలు పంపిణీచేసినమంత్రిపొంగులేటి

**నేలకొండపల్లి అక్టోబర్ 26 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్లరెండవవిడతలబ్ధిదారులకు సోమవారంతెలంగాణరాష్ట్ర రెవెన్యూ. గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పట్టాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామపంచాయతీ కార్యదర్శి చట్టు వీరభద్రం. అన్నా సాగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు. మేళ్లచెరువు నాగేశ్వరరావు. చిలక బత్తిన వీరబాబు.అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్.బొడ్డు రాంబాబు. అనాసాగరం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ షేక్ మదర్ సాహెబ్.లఆధ్వర్యంలో నేలకొండపల్లి మార్కెట్ యార్డ్ రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయడం జరిగింది.

# అర్హులకువెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి

**బి ఆర్ ఎస్ కార్మిక విభాగం ఖమ్మంజిల్లా మాజీ అధ్యక్షుడు**

**కాసాని నాగేశ్వరరావు**



**నేలకొండపల్లి అక్టోబర్ 26(మీడియాటుడే)**
వికలాంగులకురూ.6వేలు, ఇతర పెన్షన్‌దారులకురూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమని ఖమ్మం జిల్లా బి.ఆర్.ఎస్ కార్మిక విభాగం మాజీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం నేలకొండపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం పట్ల ఆయన అసంతృప్తివ్యక్తంచేశారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి, అర్హుల పరిశీలన పూర్తిచేసినా పెన్షన్లు ఎందుకు మంజూరు చేయడంలేదని నాగేశ్వరరావుప్రశ్నించారు.వృద్ధులు, వికలాంగులు,వితంతువులు, ఒంటరి మహిళలు సహా అర్హులైన వారందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.పెన్షన్లు పెంచే వరకు, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# పేదల వైద్య సహాయానికి సీఎంఆర్ఎఫ్ ఎల్‌ఓసీలు త్వరగా మంజూరు చేయాలి

**- సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 26**



ఉప్పల్ నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా జారీ చేసే ఎల్‌ఓసీల మంజూరు, దరఖాస్తులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్‌ను కలిసి చర్చించారు. అర్హులైన బాధితులకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ఎల్‌ఓసీల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

# గుడిబండ గ్రామంలో వీబీజీ రామ్‌జీ పనులను తనిఖీ చేసిన జెడ్పీ సీఈఓ శిరీష



**కోదాడ, అక్టోబర్ 26 (మీడియా టుడే)–:**
కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామంలో వీబీజీ రామ్‌జీ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను సూర్యాపేట జిల్లా జెడ్పీ సీఈఓ శిరీష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ శిరీష ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ, పనులకు హాజరయ్యే వారు అవసరమైన సామగ్రిని వెంట తీసుకురావాలని, వీబీజీ రామ్‌జీ పథకంలో కేటాయించిన పనులకు అనుగుణంగా పని చేయాలని సూచించారు.అనంతరం గ్రామంలోని పెన్షన్‌దారులతో పాటు, పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న కొంతమంది లబ్ధిదారుల వివరాలను కూడా శిరీష పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పనుల నిర్వహణ, పెన్షన్ లబ్ధిదారుల వివరాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ ఎంపీఓ రాంబాబు గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఫీల్డ్ ఆఫీసర్ భిక్షం పాల్గొన్నారు.

# పిల్లలపై లైంగిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సీనియర్ సివిల్ జడ్జ్ కే. సురేష్. -పిల్లలకు చట్టపరమైన రక్షణలు, హక్కులు ఉన్నాయి..**

**కోదాడ టాలెంట్ స్కూల్‌లో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన సదస్సు.**




**కోదాడ, అక్టోబర్ 26 (మీడియా టుడే)–:**
పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాల విషయంలో విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కోదాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ కే. సురేష్ పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సురక్షిత్ బచపన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోదాడలోని అశోక్ నగర్‌లో గల కే, టి, ఎస్ స్కూల్‌లో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి స్పర్శ (గుడ్ టచ్), చెడు స్పర్శ (బ్యాడ్ టచ్) లపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు.పిల్లల భద్రత, వారికున్న చట్టపరమైన రక్షణలు మరియు హక్కుల గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు మాట్లాడుతూ ప్రస్తుత సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థులు ఎలాంటి న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు.పాఠశాల ప్రిన్సిపల్ బాణాల కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, చిలకా రమేష్, అకడమిక్ ఇంచార్జి రాజా ,ఉపాధ్యాయులు ,సంబంధిత న్యాయవాదులు ,న్యాయ సేవల కమిటీ సభ్యులు, ప్రభుత్వ న్యాయవాదులు ,ప్యానెల్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మాధవనగర్ ఆర్ ఓబీ పనుల జాప్యంపై రేపు మాధవనగర్ బ్రిడ్జి వద్ద నిరసన దీక్ష

**-దినేష్ పటేల్ కులాచారి,జిల్లా అధ్యక్షులు**



**నిజామాబాదు అక్టోబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి):**
మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ఇందూర్ ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది కేవలం ఒక బ్రిడ్జి సమస్య మాత్రమే కాదు, జిల్లా ప్రజల ప్రధాన జీవన్మరణ సమస్యగా మారింది. ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 27 అక్టోబర్ 2026, మంగళవారం ఉదయం 10:00 గంటలకు మాధవనగర్ రైల్వే బ్రిడ్జి వద్ద నిరసన దీక్ష చేపడుతున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నిరసన దీక్షలో ఇందూర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అర్వింద్ , ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ , ఆర్మూర్ శాసనసభ్యులు శ్రీ పైడి రాకేష్ రెడ్డి , పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి , కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.ఈ బ్రిడ్జి మంజూరు కోసం ఎంపీ ధర్మపురి అర్వింద్ చేయని ప్రయత్నం లేదు. కేంద్ర ప్రభుత్వ వాటాను 25 శాతం నుంచి ఏకంగా 50 శాతానికి పెంచి పూర్తి నిధులు మంజూరు చేయించారు.బ్రిడ్జి పనులు ప్రారంభమైన నాటి నుంచి గతంలో అర్వింద్ కి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. నేడు కమీషన్ల కక్కుర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం పనులను అటకెక్కించింది. మాధవనగర్, అర్సపల్లి రెండు బ్రిడ్జిల నిర్మాణాల జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వమే కారణం.మాధవనగర్ బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని గతంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ గారు దీక్ష చేపడితే, నాపైన, పార్టీ నాయకులు పైన అక్రమ కేసులు బనాయించారు. ఇప్పటికీ తాము కోర్టుల చుట్టూ తిరుగుతున్నా ప్రజా సమస్యలపై పోరాటం ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మాధవనగర్ బ్రిడ్జి అడిషనల్ ప్రపోజల్ దాదాపు ?9 కోట్ల ప్రతిపాదనలపై ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఎంపీ అర్వింద్ కలిసి నిధుల ఫైలును ఫైనాన్స్ విభాగానికి పంపించారు. అయితే గత రెండు సంవత్సరాలుగా ఆ ఫైలును ఫైనాన్స్ విభాగంలో తొక్కిపెట్టి నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారు.మరోవైపు, 100 శాతం కేంద్ర నిధులతో చేపడుతున్న అర్సపల్లి రైల్వే బ్రిడ్జికి భూసేకరణ చేసి ఇవ్వాలని కోరుతుంటే, అర్వింద్ ధర్మపురి దీక్ష చేస్తున్నారని తెలిసిన కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రాష్ట్ర ప్రభుత్వమే నిధులు విడుదల చేస్తుందంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు. కనీస పరిజ్ఞానం లేకుండా కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మాధవ్ నగర్ రైల్వే బ్రిడ్జికి నిధులు విడుదల చేయాలని, పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు.నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాభివృద్ధి కమిటీలు, ఆటో యూనియన్లు, వర్తక-వ్యాపార సంఘాలు, కుల సంఘాల నాయకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, పెట్రోల్ పంపు యాజమాన్యాలు, వాహనదారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ దీక్షకు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

**నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి.**

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 26):**
పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనీ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట బి.ఆర్.ఎస్ పార్టీ సమన్వయ కర్త మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఎన్నికల అచ్చంపేట ఇంచార్జి శుభప్రద్ పటేల్ , సీనియర్ నాయకులు పోకల మనోహర్ మరియు అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ బీమా హాజరయ్యారు.అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాలులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ - రంగారెడ్డి-మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను పార్టీ శ్రేణులు తీసుకోవాలని, ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు పూర్తి అవగాహన కల్పించాలనీ అదే విధంగా ప్రతి గ్రామం, పట్టణం, వార్డులో పట్టభద్రులను గుర్తించి, అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు తులసీరాం, నర్సింహ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు రాజిరెడ్డి, జబ్బు నర్సయ్య యాదవ్, నాయకులు అమీనోద్దీన్, కరుణాకర్ రావు, సత్తు భూపాల్ రావు, గణేష్ రావు, నరేందర్ రావు, రవీందర్ రెడ్డి, బండపల్లి వెంకటయ్య, మేడమోని పర్వతాలు, మన్ను పటేల్, కుత్బుద్దీన్, అంతటి శివ, రమేష్ రావు, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజు మరియు అన్నీ మండలాల నాయకులు, ప్రస్తుత ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.




# "నేత్రదానం"తో మరణానంతరం కూడా వెలుగునిద్దాం

**"నేత్రదానం"చేయాలని బంధుమిత్రులకు తెలియచేయాలని మనవి**



**రావుల శ్రీనివాస్ అక్టోబర్ 26 ఖమ్మం మీడియా టుడే:**
నేత్రదానం ఓ మహత్తర కార్యం, ప్రతిఫలాపేక్ష లేని త్యాగం. మన కళ్ళతో మరొకరి ప్రపంచం వెలిగించగలగడం నిజమైన మానవత్వం. చనిపోయిన తరువాత కళ్ళను నెలలో, మంటల్లో బూడిద చేసుకోవడం కంటే ఇంకొకరికి చూపుగా మార్చండి.ఖమ్మం నేత్ర నిధి 2026 సెప్టెంబరు మాసమున 32 మంది నేత్రదాతలు నుండి నేత్రాలను (కార్నియా పొరలను) సమీకరించడం జరిగినది, వారిలో పురుషులు 20 మంది 12 మంది స్త్రీమూర్తుల నేత్రములు (కార్నియా పొరలను) సేకరించి హైదరాబాద్ అగర్వాల్, ఎల్వి ప్రసాద్, హాసన్ ఐ బ్యాంకులకు పంపటం జరిగింది. 64 మంది అంధులకు ఒకరికి ఒక్క కన్ను పొర చొప్పున పై హాస్పిటల్స్ లో ఆపరేషన్ చేసి అమర్చడంతో చూపు రావడం జరిగినది. ఇందుకు సహకరించిన దాతల కుటుంబాల వారందరి దగ్గరికి ఖమ్మం నేత్ర నిధి సభ్యులు ప్రత్యక్షంగా కలిసి వారికి "భక్తకన్నప్ప"ప్రశంసా పత్రం (జ్ఞాపికను) మరియు "మెమోంటో"కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగినది. మాకు సమాచారం ఇచ్చి దాత కుటుంబాన్ని ప్రోత్సహించిన వారికి కూడా "మేమోంటో"ఇవ్వటం జరిగినది.మన ఖమ్మం ఐ బ్యాంక్ భారతదేశంలో ఐ బాల్ సేకరణ చేయటంలో ఖమ్మం రెండవ స్థానంలో ఉంది. ఎవరికైనా కార్నియా సమస్య ఉన్నచో వారికి పైన తెలిపిన హాస్పిటల్స్ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయించగలము.రాయపూడి అనంత పద్మనాభం secretary of EYE Bank Khammam.కలవకుంట్లగోపాలరావు,voice-hairman of EYE Bank Khammam.Cell no:9848160526

# 24 గంటల్లో హత్య కేసును ఛేదించిన పోలీసులు

**భార్యను హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించే యత్నం.. భర్త అరెస్ట్**

**పర్వతగిరి అక్టోబర్ 26, మీడియా టుడే**
పర్వతగిరి మండలంలోని మాల్యాల తండా గ్రామ పరిధిలోని హర్జా తండాలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. భార్యను హత్య చేసి, రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన భర్త పాల్తియ బాలు (63)ను పోలీసులు చింతనెక్కొండ వద్ద అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.అక్రమ సంబంధమే హత్యకు కారణం!పోలీసుల వివరాల ప్రకారం.. హర్జా తండాకు చెందిన పాల్తియ బాలు, ఆయన భార్య పాల్తియ పూలమ్మ (53) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా, ముగ్గురికీ వివాహాలు అయ్యాయి. వారు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. బాలుకు గత పదేళ్లుగా మరో మహిళతో అక్రమ సంబంధం ఉన్నట్లు, ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని పోలీసులు తెలిపారు. దసరా పండుగకు ముందు ఉప్పలమ్మ పూజ చేసుకునేందుకు కుమారుడు నవీన్‌కు ఫోన్ చేసి తల్లిని ఇంటికి తీసుకురావాలని బాలు కోరాడు. దీంతో నవీన్ తన తల్లి పూలమ్మను హర్జా తండాలోని ఇంటికి తీసుకొచ్చాడు.ఈ క్రమంలో అక్టోబర్ 24న తన భర్త అక్రమ సంబంధం గురించి పూలమ్మ నిలదీయడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో భార్యను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్న బాలు, అదే రోజు రాత్రి సుమారు 7 గంటల సమయంలో ఆమె గొంతు నులిమి, టవల్‌తో మెడకు ఉరివేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నంభార్య చనిపోయిందని భావించిన బాలు, ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని పథకం వేశాడు. తండా శివారులో ఇల్లు ఉండటం, సమీపంలోని గడ్డపార తండాలో ఒకరు మృతి చెందడంతో గ్రామస్థులు అక్కడికి వెళ్లడం గమనించాడు. ఎవరూ లేని సమయం చూసి, తన అంగీపై ఉన్న రక్తపు మరకలు బయటపడకుండా అంగీని, హత్యకు ఉపయోగించిన టవల్‌ను ఒక కవరులో పెట్టుకున్నాడు. అనంతరం తన స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ (నంబర్ యా-24-దీ-3600)పై భార్యను ముందు కూర్చోబెట్టుకుని, ఆమె తనపై ఒరిగినట్లుగా ఉంచి సుమారు కిలోమీటరు దూరం ప్రయాణించాడు. లాల్ తండా సమీపంలోని బోడ దేవలా అనే వ్యక్తి వ్యవసాయ భూమి వద్దకు చేరుకుని బైక్‌ను రోడ్డుపై పడేశాడు.అయితే, భార్యలో కదలికలు కనిపించడంతో ఆమె ఇంకా బతికే ఉందని అనుమానించిన బాలు, మరోసారి గొంతు నులిమి, ఆమె తలను రోడ్డుకు కొట్టినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం తనపై ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు కుడి కంటి కింద రాయితో గాయం చేసుకుని, ఆ రాయిని సమీపంలోని చెట్లలోకి విసిరేశాడు.నిందితుడిని పట్టుకున్న పోలీసులుకేసును సవాలుగా తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితుడు పాల్తియ బాలును చింతనెక్కొండ వద్ద అదుపులోకి తీసుకున్నారు. హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.




# ఇందూరు నుంచి శబరిమలకు పాదయాత్ర దైవనిర్ణయం

**ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాదు అక్టోబర్ 26 (మీడియా టుడే ప్రతినిధి):**
శబరిమలకు పాదయాత్రగా వెళ్లడం అనేది దైవ నిర్ణయం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఇందూరు శ్రీధర్మశాస్త్ర పాదయాత్రను సోమవారం నగరంలోని అయ్యప్ప ఆలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహా పాదయాత్రలో పాల్గొంటున్న స్వాములందరికి ఎటువంటి ఆటంకాలు కలుగకుండా విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మొత్తం 40 మంది స్వాములు సుమారు 45 రోజులపాటు పాదయాత్రగా శబరిమల చేరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అయ్యప్ప మాల ఎంతో పవిత్రమైందని, మాలాధారనతో పాదయాత్రగా వెళ్లడమనేది మరింత కఠినమైందన్నారు. కార్యక్రమంలో రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, గుండయ్య గురుస్వామి, ఆగమయ్య గురుస్వామి, పాదయాత్ర స్వాములు పాల్గొన్నారు.



# సినిమా కోసం విద్యాసంస్థలకు సెలవులా విచారణ జరపాలి: కల్లూరు ధర్మేంద్ర

**- విద్యాసంస్థలా.. సినిమా ప్రమోషన్ కేంద్రాలా?**

**- విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం.. నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి**

**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 26:**




నటుడు వెంకటేష్ నటించిన 'ఆదర్శ కుటుంబం' సినిమా విడుదల సందర్భంగా మల్లారెడ్డి విద్యాసంస్థల్లో అక్టోబర్ 30న సెలవు ప్రకటించినట్లు వస్తున్న వార్తలపై ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు కల్లూరు ధర్మేంద్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు చదువుకుని భవిష్యత్తును నిర్మించుకోవడానికి కళాశాలలకు వస్తారని, సినిమా ప్రచారంలో భాగస్వాములు కావడానికి కాదని పేర్కొన్నారు. విద్యాసంస్థలు విద్యా ప్రమాణాలు, ఉద్యోగావకాశాలు, విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. సెలవు ప్రకటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి, విద్యార్థుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ధర్మేంద్ర కోరారు.

మీడియా టుడే
మంగళవారం అక్టోబర్ 27, 2026

## బేస్మెంట్ వరకే పరిమితమైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 26):**



నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండల కేంద్రంలోని కొమ్ము గుట్ట అయ్యప్ప గుడి దగ్గర గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించడం కొరకు గత ప్రభుత్వాశీ ప్రారంభించాయి, కానీ నేటికీ బేస్మెంటు వరకే పరిమితమై శీకులతో దర్శనమిస్తున్నాయి,ఎండకు ఎండి వానకు నాని పిల్లర్స్ సీకులు మొత్తం తుప్పుపట్టాయి, కాబట్టి దీనికి సంబంధించిన పై అధికారులు చర్య తీసుకొని చొరవ చూపి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పునర్ నిర్మించి పేదలకు పంచాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ అధికారులను సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

## రక్షణ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం

**కోదాడ, అక్టోబర్ 26"(మీడియా టుడే):**



కోదాడ పట్టణంలోని కొమరబండ వై జంక్షన్ వద్ద నిర్వహించిన రక్షణ వెల్ఫేర్ సొసైటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సమాచార హక్కు చట్టం కమిషనర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ చైర్మన్, రక్షణ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ పి. సుజాత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.సొసైటీ ప్రతినిధుల ఆహ్వానం మేరకు కోదాడ మండల అధ్యక్షులు, చిమిర్యాల సర్పంచ్ కొత్త గురవయ్య, మండల కోశాధికారి, గుడిబండ సర్పంచ్ మందుల నాగయ్య, రెడ్లకుంట సర్పంచ్ కుటుంబరావు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల అభ్యున్నతికి రక్షణ వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులను ప్రోత్సహించడం, మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటం వంటి కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ వారి అభివృద్ధికి కృషి చేయడం ప్రశంసనీయమన్నారు. గ్రామీణ ప్రజల సంక్షేమం, విద్యాభివృద్ధి, మహిళా సాధికారత, రైతుల ప్రగతి లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన రక్షణ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులకు సర్పంచులు అభినందనలు తెలిపారు.

## భూముల రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా: బాసర మండలం మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 26, 2026**

భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం బాసర మండలంలోని మధాపూర్ గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత అధికారుల నుంచి గ్రామంలో చేపట్టిన రీసర్వే గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బంది తప్పనిసరి క్షేత్రస్థాయి సర్వే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు. సర్వే నిర్వహణకు సంబంధించిన రైతులకు సమాచారం ముందుగానే అందించాలన్నారు. సంబంధిత కమతాల రైతులంతా సర్వే సమయంలో అందుబాటులో ఉండేలా చూడాలని వివరించారు. సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. ఈ పరిశీలనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపిడివో దేవేందర్ రెడ్డి, రెవెన్యూ, సర్వే అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దయాకర్‌కు ఘన సన్మానం



**వర్ధన్నపేట అక్టోబర్ 26, మీడియా టుడే**

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వెలమకంటి దయాకర్ ఇటీవల ఎంపికైన సందర్భంగా తొలిసారిగా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన ఆయనకు సంఘం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వర్ధన్నపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విగ్రహం ఎదుట దయాకర్‌ను శాలువాతో సన్మానించారు.అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములును కొత్తపెల్లిలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జన్ను నరసయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసంపల్లి రమేష్, రాష్ట్ర సలహాదారు నిలయ, వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల వివేకానంద, జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీకాంత్, ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య, ఎంఆర్పీఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాస్, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ కార్యదర్శి మామిళ్ల చెన్నయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జంగిల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి భేటీ

### సోదరుడి కుమారుడి నిశ్చితార్థానికి ఆహ్వానం

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 26 :**



భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ని సోమవారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 30వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సందీప్ రెడ్డి నిశ్చితార్థ వేడుకకు హాజరు కావాలని కేటీఆర్ ని ఎమ్మెల్యే ఆహ్వానించారు. అనంతరం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కేటీఆర్ కి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## తిరుమలగిరిలోని శ్రీ బుగులో వెంకటేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు

# ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలి

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు



**భూపాలపల్లి మీడియా టుడే అక్టోబర్ 26:**

జిల్లాలోనిరేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి దేవాదాయ, పంచాయతి రాజ్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యుఎస్, వైద్య, రవాణా, పోలీస్, అగ్నిమాపక, అటవీశాఖ ల అధికారులతో జాతర ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 23 నుంచి 27 వరకు నిర్వహించనున్న జాతర మహోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. జాతర నిర్వహణకు సమయం తక్కువగా ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. గతంలో మంజూరైన కోనేరు బావి, శాశ్వత కల్యాణ మండపం నిర్మాణం, విద్యుత్తు లైట్లు, పైప్‌లైన్, మెట్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 8.75 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జాతరకు వచ్చే రహదారులను మరమ్మతు చేసి భక్తుల రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలన్నారు.జాతర ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతుల కోసం అవసరమైన ప్రతిపాదనలను ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. రూ.4 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అవసరమైన 2.5 ఎకరాల అటవీ భూమిని రెవెన్యూ భూమితో మార్పిడి చేసి కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని, అటవీ భూముల మళ్లింపునకు సంబంధించిన త్రీడీ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా వారం రోజుల్లోగా చర్యలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు కొండపైకి వెళ్ళడానికి అనువుగా వెదురు తడికలతో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. మన జిల్లాతో పాటు ఇతర జిల్లాలు నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ పథకాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ వంటి పనులను ముందస్తుగానే చేపట్టాలని తెలిపారు. జాతర సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలన్నారు.జాతర ప్రాంతానికి చేరుకునే మార్గాల్లో రహదారుల మరమ్మతులు, భక్తుల రాకపోకలకు అవసరమైన ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి శాఖకు నిర్దిష్ట బాధ్యతలు కేటాయించుకుని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమష్టి కృషితో బిగులోని జాతర మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా ఆర్టీసీ, పోలీస్దేవాదాయశాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి స్టాళ్ల ఏర్పాట్లుకు మార్కింగ్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, దేవాలయ ఈఓ శ్రీనివాస్, పంచాయతి రాజ్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యుఎస్, వైద్య, రవాణా, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మర్డిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### ధాన్యం కొనుగోలు కేంద్రం, ఆరోగ్య మందిరం, పంచాయతీ, మహిళా సమైక్య భవనాలు ప్రారంభం

**నారాయణఖేడ్:** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. కల్హేర్ మండలం మర్డి గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు.ముందుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి రూ.2,441 మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ఉపాధి హామీ పథకం నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం, రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మర్డి గ్రామానికి కోటి రూపాయలకు పైగా నిధులు మంజూరు చేసి వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కల్హేర్ మండలంలోని అన్ని గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్‌తో కలిసి కృషి చేస్తామని చెప్పారు.చివరి ఆయకట్టు వరకు సాగునీరునల్లవాగు ప్రాజెక్టు నీటిని చివరి ఆయకట్టులోని ఇందిరానగర్ వరకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, విద్యుత్‌ను వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళా సంఘాలకు అవసరమైన సహకారం అందిస్తూ గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలుఅందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా పనులు జీవీబీ రామ్‌జీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చే విధానాన్ని ప్రస్తావిస్తూ.. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ముందుగానే గుర్తించాలని



ఎమ్మెల్యే సూచించారు. ఫీల్డ్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత, మెరుగైన వైద్య సేవల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఒకే రోజు ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు వైద్య, గ్రామ పంచాయతీ, మహిళా సమైక్య భవనాలను ప్రారంభించడం గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యెన్నం విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, గ్రామ ప్రజలు, కల్హేర్ మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

### మూడు ప్రత్యేక విభాగాల ద్వారా విద్యార్థులకు కెరీర్ మద్దతును బలోపేతం చేస్తుంది

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 26 :**

GITAM
DEEMED TO BE UNIVERSITY

రోజురోజుకూ మారిపోతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తర్ఫీదు ఇచ్చి, వారి నైపుణ్యాభివృద్ధికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పెద్దపీట వేస్తోంది. గీతం వృత్తి సలహా కేంద్రం (జీసీజీసీ)లోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి సలహాల (టీఎంసీజీ) విభాగం కింద తన విద్యార్థి సహాయక సేవలను మరింత బలోపేతం చేసింది. ఇప్పుడు ప్రత్యేక బృందాలు శిక్షణ, మెంటరింగ్, ప్రత్యామ్నాయ కెరీర్ మార్గదర్శకత్వాన్ని నిర్వహిస్తున్నాయి. గీతం మూడు ప్రాంగణాలలో ప్రత్యేక సంప్రదింపు వ్యక్తులను నియమించడం ద్వారా కేంద్ర శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి సలహాల బృందాన్ని బలోపేతం చేస్తున్నామని, తద్వారా విద్యార్థులు వారి విద్యా, వృత్తి ప్రయాణంలోని ప్రతి దశలో స్థిరమైన, సుసంఘటిత మద్దతును పొందేలా చూస్తున్నట్టు టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ వెల్లడించారు. శిక్షణ, సామర్థ్య అభివృద్ధి (టీసీడీ) విభాగం, కంపెనీ-నిర్దిష్ట శిక్షణ, గ్లోబల్ సర్టిఫికేషన్లు, ఏఐ-ఆధారిత ప్రాక్టీస్ ప్లాట్‌ఫారాలు, జీసీజీసీ క్రెడిట్ కోర్సులు, నిపుణుల నేతృత్వంలోని నైపుణ్యాభివృద్ధి సెషన్లు, కోక్యూబ్స్, సీటీ3 అసెస్‌మెంట్లు, హ్యాకథాన్ల ద్వారా విద్యార్థులను పరిశ్రమకు సిద్ధం చేయడంపై దృష్టి సారిస్తుందని డాక్టర్ రోజీనా తెలియజేశారు. కెరీర్ కౌన్సెలింగ్, మెంటరింగ్ (సీసీఎం) విభాగం, విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకోవడంలో సహాయ పడటానికి అధ్యాపకులు, నిపుణుల మార్గదర్శకత్వం, కెరీర్ కౌన్సెలింగ్, బలాలు, ఆసక్తులను గుర్తించడం, వ్యక్తిగతీకరించిన కెరీర్ ప్రణాళికను అందిస్తుందన్నారు. ప్రత్యామ్నాయ కెరీర్ సేవలు (ఏసీఎస్) విభాగం, విద్యార్థులకు సంప్రదాయ ప్రాంగణ నియామకాలకు మించిన మార్గాల వైపు మార్గనిర్దేశం చేస్తుందని తెలిపారు. వీటిలో విదేశీ విద్య, క్యాట్, గేట్, ఐఐటీ జామ్, జీపాట్, సీఎస్ఐఆర్ నీట్ వంటి పోటీ పరీక్షలు, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు, రక్షణ రంగ ఉద్యోగాలు వంటివి ఉన్నాయని డాక్టర్ రోజీనా పేర్కొన్నారు. ప్రతి విభాగానికి కేంద్ర సమన్వయకర్తలను నియమించామని, అసిస్టెంట్ డైరెక్టర్లుగా ఆర్. సంపత్ కుమార్, ఎ.ఎస్. పద్మజ, అసిస్టెంట్ మేనేజర్ గా జి. విష్ణుప్రియలు శిక్షణ, సామర్థ్య అభివృద్ధి కార్యకలాపాలను సమన్వయం చేస్తారని తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ గా ప్రొఫెసర్ పి.సరిత, డిప్యూటీ మేనేజర్ గా రంజనా ఫెర్నాండో కెరీర్ కౌన్సెలింగ్, మెంటరింగ్ విభాగానికి నాయకత్వం వహిస్తారన్నారు. డిప్యూటీ డైరెక్టరుగా డాక్టర్ బి. రవికాంత్ ప్రత్యామ్నాయ కెరీర్ సేవలు విభాగానికి అధిపతిగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు సరైన సహాయాన్ని సులభంగా పొందేందుకు, విశ్వవిద్యాలయ మూడు ప్రాంగణాలలో క్యాంపస్-స్థాయి సంప్రదింపు వ్యక్తులను కూడా నియమించామని, వీరు కేంద్ర బృందంతో కలిసి పనిచేస్తారని డాక్టర్ రోజీనా వివరించారు. ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండే, వ్యక్తిగతీకరించిన, సమగ్రమైన కెరీర్ మద్దతును అందించాలనే తమ నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందని టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు బుట్ట దాకలేనా.. సిపిఎం

**రైతులను కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్న అధికారులు**

**భూ- రీ సర్వే పేరుతో భూ సమస్యలు ఎన్నడు తీరును**

**• పిఎం జిల్లా పార్టీ కమిటీ సభ్యులు దివ్వెలవీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు**

**మీడియా టుడేఎర్రుపాలెం:**

భూ రీ సర్వే పేరుతో రెవెన్యూ శాఖ అధికారులు పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కరించడంలో విఫలం చెందారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెలవీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు మండిపడ్డారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో భూ సమస్యల పరిష్కారం కోరుతూ రైతులతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి శారదా దేవికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం అధికారితో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న రైతులు భూ సమస్యలకు పరిష్కారానికి భూ రిసర్వ్ లింక్ చేసి సమస్యల నుండి అధికారులు తప్పించుకోవడమేనా అని నిలదీశారు. ఎన్నేళ్లకు భూ సమస్యలు పరిష్కరిస్తారని ఎప్పటికీ రైతుల పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తారో చెప్పాలన్నారు.సంవత్సరాల తరబడి రైతులు చెప్పులు అరిగేలా తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సమస్యలు పరిష్కారం కావడం లేదు అన్నారు. భూ రీ సర్వేకు సంబంధం లేకుండా రైతులసమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు .ప్రజావాణిలో వినతి పత్రాలను పారదర్శకంగా వ్యవహరించాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తూ ఏ ఒక్క దరఖాస్తు పరిష్కరించడం లేదని, ప్రజలు ఇచ్చిన వినత పత్రాలు బుట్ట దాఖలైనవా? అనిప్రశ్నించారు. ప్రజావాణికి దాదాపుగా 20 శాఖల అధికారులు హాజరు కావలసి ఉన్న ఏదో ఒక సాకుతోగైర్హాజ రవుతున్నారనీ ,వచ్చిన అరకొర అధికారులు సంతకాలు చేసి బయటకు వెళ్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారన్నారు. ఇలాంటి దండగ మాలిన ప్రజావాణి కన్నా అధికారులు సోమవారం తమ కార్యాలయంలో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించటమే మంచిదని హితవు పలికారు. కార్యక్రమంలో రైతులు కొండేపాటి




గురవయ్య, ఉన్నం శ్రీనివాసరావు, శివయ్య ,గాలి సాహెబ్, బెజ్జం నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్‌లో ఘనంగా వాల్మీకి జయంతి

**పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు**



నిర్మల్ కలెక్టరేట్:మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 26, 2026–

జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఒక బోయవాడు గొప్ప కవిగా ఎలా మారాడో వాల్మీకి జీవితమే ఉదాహరణ అని చెప్పారు. ఆయన వల్లనే రామతత్వం అందరికీ బోధపడిందని, ఆయన రచించిన ఏడు కాండాల రామాయణం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఆయన జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, బిసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, డిఈవో భోజన్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎల్డిఎం రామ్ గోపాల్, సహాయ బిసి అభివృద్ధి అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా వాల్మీకి సంఘ ప్రతినిధులు ఆకుల సుదర్శన్, వేల్పుల మల్లేష్, ఎండపల్లి అశోక్, ఆకుల రాజేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై బీజేపీ ప్రత్యేక దృష్టి

**- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపు**

మణుగూరు,అక్టోబర్ 26 (మీడియా టుడే):





భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని మణుగూరు పట్టణ పరిధిలోని బాపనగుంట గ్రామంలో నిర్వహించారు. టౌన్ అధ్యక్షుడు ఈసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని నాయకులు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన వారు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కో–కన్వీనర్ కామసాని వీర మధుసూదన్, టౌన్ ప్రధాన కార్యదర్శులు బీరా రమేష్, పల్లపు కిషోర్ బాబు, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మీసాల దుర్గారావు, యువజన విభాగం అధ్యక్షుడు కొండ్రు ప్రశాంత్, కుంజా రామకృష్ణ, రావులపల్లి వెంకటేశ్వర్లు, పాయం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

**సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ నాణ్యమైనటువంటి ఉత్పత్తులు**

**ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఉన్నటువంటి యువరైతు**

**రామాపురంలో విషాదం.. వ్యవసాయ పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదం**

చిలుకూరు, అక్టోబర్26 మీడియా టుడే



చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో విద్యుత్ ప్రమాదం విషాదాన్ని నింపింది. వ్యవసాయ పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద 11 కేవీ విద్యుత్ వైర్ తగలడంతో గన్న నాగార్జున వర్మ (42) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. రామాపురం గ్రామానికి చెందిన గన్న నాగార్జున వర్మ, తండ్రి సర్వేశ్వర వర్మ, సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో తన వ్యవసాయ పొలంలో ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్ తగలడంతో ఆయన విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి గన్న సర్వేశ్వర వర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చిలుకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బండి మోహన్‌బాబు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను విచారణలో తెలుసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# కల్లెడలో మహిళా భవన నిర్మాణానికి భూమిపూజ

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాలతో నిర్మాణ పనులకు శ్రీకారం**



పర్వతగిరి అక్టోబర్ 26 వీడియో టుడే

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో మహిళా భవనం (వీవో బిల్డింగ్) నిర్మాణానికి గ్రామ సర్పంచ్ తక్కళ్లపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. గ్రామంలో మహిళలకు అవసరమైన భవనాన్ని నిర్మించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, ఈసీ రాజు, వార్డు సభ్యులు నక్క రాములు, దొమ్మటి రాజు, చిరుత విజయ్, పీఏసీఎస్ డైరెక్టర్ నీలం శ్రీనివాస్, ముదరుకోలా లక్ష్మి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాసడి రాజేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే సీసీ దేవేంద్ర, వీవోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిల్, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ మునిర్ అహ్మద్ షరీఫ్‌కి మరో అరుదైన గౌరవం

మిర్యాలగూడ, అక్టోబర్ 26 (మీడియా టుడే):





మిర్యాలగూడలో గత ముప్పై సంవత్సరాల నుండి పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో ప్రాథమిక వైద్య సేవలని అందిస్తూ పలురకాల సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన డాక్టర్ మునిర్ అహ్మద్ షరీఫ్ కి మరో అరుదైన గౌరవం లభించింది. ప్రపంచ వ్యాప్తంగా సేవ కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ అగ్రస్థానంలో ఉంది. మిర్యాలగూడ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ కోల సైదులు ముదిరాజ్, డాక్టర్ మునిర్ సేవలని గుర్తించి వారిని లయన్స్ క్లబ్ సభ్యత్వంతో సభ్యులుగా చేర్చి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మునిర్ మాట్లాడుతూ అమ్మ నాన్న స్ఫూర్తితో గత ముప్పై సంవత్సరాల నుండి సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా మీ అందరి అభిమానం, ఆశీస్సులు పొందటం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. లయన్స్ క్లబ్ వారు నా మీద నమ్మకంతో నాకు ఇచ్చిన గుర్తింపు చాల గొప్పది. జనయేత్రీ ఫౌండేషన్ స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూన్న తరుణంలో లయన్స్ క్లబ్ సభ్యునిగా నా భాధ్యత మరింత పెరిగింది. నాకు ఈ అపూర్వ ఆవకాశం కల్పించిన మిర్యాలగూడ లయన్స్ క్లబ్ సభ్యులు అందరికి పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అన్నారు.

# బాసర ఐఐఐటిలో నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు

**రెండు, మూడు రోజుల్లో విద్యార్థులకు భౌతిక తరగతులు ప్రారంభిస్తాం - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**





నిర్మల్ జిల్లా: బాసర ట్రిపుల్ ఐటీ మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 26, 2026

బాసర ఐఐఐటి (ఆర్జియుకేటీ)లో విద్యార్థులకు నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బాసర ఐఐఐటి ను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఐఐఐటి లో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కలిపి పదివేల మంది వరకు ఉంటారని, వారికి తాగునీరు, రోజువారి అవసరాల నిమిత్తం ప్రతి రోజూ దాదాపు15 లక్షల లీటర్ల వరకు నీరు కావాలని అన్నారు. గోదావరి నది వద్ద ప్రత్యేకంగా ఐఐఐటి కోసం 60 హెచ్ పి సామర్థ్యం గల మూడు మోటార్లు అందుబాటులో ఉండగా, వాటిలో ప్రస్తుతం ఒకటి పూర్తిస్థాయిలో పని చేయగా, రెండు పనిచేయడం లేదని అన్నారు. ఈ విషయం తమ దృష్టికి రాగానే రెండు మోటార్ల మరమ్మత్తుల కొరకు 8 లక్షల రూపాయలను కేటాయించినట్లు వివరించారు. ఇప్పటికే సంబంధిత సాంకేతిక నిపుణుల బృందం ఇంటెక్ వెల్ ను సందర్శించిందని తెలిపారు. పది రోజుల్లోనే రెండు మోటార్లను బాగు చేసి నీటి సరఫరాకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఒక మోటారు దాదాపు రోజుకు 25 లక్షల లీటర్లను సరఫరా చేయగలదని వివరించారు. ఈ నీరు ఐఐఐటి రోజువారీ అవసరాలకు సరిపోతుందని చెప్పారు. పెరుగుతున్న నీటి అవసరాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మరొక నూతన మోటార్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఐఐఐటి అవసరాలకు ఇంకనూ నీరు అవసరమైతే రోజుకు 10 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయగలిగే సామర్థ్యం ఉన్న గ్రామపంచాయతీ ఇంటెక్ వెల్ నుంచి 1.3 నుంచి 1.5 ఎంఎల్‌డి నీటిని అందిస్తామని అన్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. ఐఐఐటి ప్రాంగణంలో 29 ఎకరాల విస్తీర్ణంలో నీటి నిల్వ కుంట అందుబాటులో ఉందని, దాని ద్వారా కూడా ఐఐఐటి అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం ఆ కుంటను శుభ్రం చేసి మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. పస్తుతం నీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు లేవని, విద్యార్థులకు రెండు, మూడు రోజుల్లోనే భౌతిక తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంటనే భౌతిక తరగతులు ప్రారంభించేలా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు రోజువారి నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. నీరు తగినంత లభ్యంగా ఉందని, నీటి సరఫరా లోనే కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు గోదావరి నది వద్ద గల ఐఐఐటికి నీటిని సరఫరా చేసే ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. నీటి సరఫరా కు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు మోటార్లకు అవసరమైన పరికరాలను తెప్పించి, వీలైనంత త్వరగా మరమ్మతులను పూర్తిచేయాలని అన్నారు. ఆ తర్వాత ఐఐఐటి ప్రాంగణంలోని నీటి కుంటను, పంపు హౌస్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, గ్రిడ్ డిఈఈ, ఈఈ లు రాజేశ్వర్ రావు రాఘవేంద్ర రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపిడివో దేవేందర్ రెడ్డి, ఐఐఐటి డీన్ లు మహేష్, విఠల్, విద్యార్థి సంక్షేమ అధికారి నాగరాజు, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల పోరుకు గులాబీ సైన్యం సన్నద్ధం

**ఖమ్మం 8వ డివిజన్‌లో జోరుగా ఎమ్మెల్సీ ఓట్ల నమోదు -రెండ్రోజుల్లోనే 101 ఫారాలు పూర్తి**

**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్, బచ్చు విజయ్ దిశానిర్దేశంలో ముమ్మర ప్రచారం**

**-ఇంటింటికీ తిరుగుతూ గ్రాడ్యుయేట్లను కలుస్తున్న దేవభక్తుని కిషోర్ బృందం**

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి

రాబోయే శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ సమరానికి భారత్ రాష్ట్ర సమితి శ్రేణులు క్షేత్రస్థాయిలో వేగంగా పావులు కదుపుతున్నాయి. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో గులాబీ దళం చేపట్టిన పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియ రికార్డు స్థాయిలో దూసుకుపోతోంది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమర్థవంతమైన నాయకత్వంలో, ఖానాపురం హవేలీ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డివిజన్ ఇన్చార్జి దేవభక్తుని కిషోర్ బాబు ఆదేశాలు, సూచనలతో స్థానిక నేతలు డివిజన్‌ను జల్లెడ పడుతున్నారు. ‾ ౦ండు రోజుల్లోనే సెంచరీ దాటిన నమోదు:డివిజన్ పరిధిలో పకడ్బందీ ప్రణాళికతో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా దేవభక్తుని కిషోర్ ఆధ్వర్యంలో కేవలం రెండు రోజుల్లోనే 101 గ్రాడ్యుయేట్ ఓట్ల నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. డివిజన్‌లోని కీలక ప్రాంతాలను విభజించుకుని నాయకులు బృందాలుగా ఏర్పడి నమోదును వేగవంతం చేశారు. గోపాలపురం, ఎల్బీ నగర్ ప్రాంతాల్లో వాంకుడోత్ సురేష్ నేతృత్వంలో క్షేత్రస్థాయిలో పర్యటించి 54 మంది పట్టభద్రుల వివరాలను సేకరించి దరఖాస్తులు చేయించారు. వైఎస్సార్ కాలనీ, బాలపేటలో కందాల వీరేందర్ గౌడ్ సారథ్యంలో 47 మంది గ్రాడ్యుయేట్లతో ఓటరు ఫారాలను పూర్తి చేయించారు. ఈ విధంగా రెండు రోజుల వ్యవధిలోనే పూర్తిచేసిన మొత్తం 101 ఎన్‌రోల్‌మెంట్ పత్రాలను ఖమ్మం--వరంగల్--నల్గొండ (మూడు జిల్లాల) పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ఖమ్మం నియోజకవర్గ (ఖానాపురం హవేలీ) ఇన్‌ఛార్జ్ కార్తిక్ కి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో లాంఛనంగా అందజేశారు. ఇల్లిల్లూ తిరుగుతూ.. యువతను చైతన్యపరుస్తూ..గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 8వ డివిజన్ నుంచి ఓటు హక్కు వినియోగించుకున్న పాత పట్టభద్రులను మాత్రమే కాకుండా, 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క నవ యువ గ్రాడ్యుయేట్‌ను గుర్తించి జాబితాలో చేర్చేలా కసరత్తు చేస్తున్నారు. కార్యక్రమంలో



బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, డివిజన్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ అగ్ర నాయకత్వం ఇస్తున్న పిలుపుతో కిందిస్థాయి శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోందని నేతలు పేర్కొన్నారు. ఈ నమోదు కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు రెంటపల్లి రమేష్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, వడ్రనపు శ్రీనివాసరావు, ఎస్.కె. రహీమ్, విజయ్, ఎస్.కె. యూసఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జగ్గారం వద్ద 60 టన్నుల అక్రమ బొగ్గు నిల్వలు గుర్తింపు

**- హెవీ వాటర్ ప్లాంట్ బొగ్గుగా నిర్ధారణ.. భద్రతా చర్యలపై ప్రశ్నలు**



మణుగూరు,అక్టోబర్ 26(మీడియా టుడే):

జగ్గరం గ్రామం ఊకలగూడెం సమీపంలోని ఇటుక బట్టీల వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 60 టన్నుల బొగ్గును మణుగూరు ఏరియా సెక్యూరిటీ బృందం గుర్తించింది. ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు షిఫ్ట్ జమేదార్ టి. బాలు, ప్రైవేట్ సూపర్‌వైజర్లు ఎస్.కె. రబ్బానీ, వై. ప్రసాద్ రావు, సెక్యూరిటీ గార్డులు ఎం. నరేష్, ఎ. శ్రీనివాస్, ఎంటీఎఫ్ టీం గార్డు ఎ. సాంబశివరావుతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు ప్రాంతాల్లో సుమారు 60 టన్నుల బొగ్గు అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. హెవీ వాటర్ ప్లాంట్ బొగ్గుగా నిర్ధారణ...గుర్తించిన బొగ్గు అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్‌కు చెందినదిగా భావించిన సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్ ప్లాంట్ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ ప్రవీణ్‌కు సమాచారం అందించారు. అనంతరం ప్లాంట్ అధికారులు డీజీఎం రఫీక్, ఐఆర్ ఏఓ-3 కృష్ణకాంత్, కమాండెంట్ హిమాన్షు వాస్తవ్, డీఆర్‌సీసీ ఏజీఎం శామ్యూల్‌తో కలిసి నిల్వల ప్రాంతాన్ని పరిశీలించారు. బొగ్గు తమ ప్లాంట్‌కు చెందినదిగా నిర్ధారించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గుర్తించిన బొగ్గును ప్లాంట్ అధికారులకు అప్పగించారు. బొగ్గు భద్రతపై బాధ్యత ఎవరిది?..హెవీ వాటర్ ప్లాంట్‌కు చెందిన బొగ్గు ఇతర ప్రాంతాల్లో, ఇటుక బట్టీల సమీపంలో పెద్ద మొత్తంలో నిల్వ ఉండటం పలు ప్రశ్నలకు తావిస్తోంది. ప్లాంట్ నుంచి బొగ్గు సరఫరా జరిగే సమయంలో తగిన పర్యవేక్షణ ఉందా? రవాణా మార్గంలో బొగ్గు మళ్లింపును గుర్తించే వ్యవస్థ ఉందా? సరఫరా చేసిన బొగ్గు గమ్యస్థానానికి చేరిందో లేదో అధికారులు తనిఖీ చేస్తున్నారా? నిల్వలు ఇతర ప్రాంతాలకు ఎలా చేరుతున్నాయి? అనే అంశాలపై హెవీ వాటర్ ప్లాంట్ యాజమాన్యం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇటుక బట్టీల వద్ద బొగ్గు నిల్వలు గుర్తించిన నేపథ్యంలో సంబంధిత ఇటుక బట్టీల యజమానులు, నిర్వాహకులకు ఈ బొగ్గు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు సరఫరా చేశారు? కొనుగోలుకు సంబంధించిన బిల్లులు, రవాణా పత్రాలు ఉన్నాయా? అనే అంశాలపై విచారణ జరపాలని కోరుతున్నారు. బొగ్గు అక్రమంగా కొనుగోలు చేసినట్లు లేదా చోరీకి సహకరించినట్లు ఆధారాలు లభిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి సెక్యూరిటీ బృందం అప్రమత్తతతో ఈ నిల్వలు వెలుగులోకి రావడం ప్రశంసనీయమైనప్పటికీ, బొగ్గు అక్కడికి ఎలా చేరిందన్న దానిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను గుర్తించాల్సిన అవసరం ఉంది.

# కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**రామాయణ మహాకావ్య రచయిత మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం: చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్**

గణపురం మీడియా టుడే అక్టోబర్ 26

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ (ఓఎం) చిట్టాప్రగఢ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి సంస్కృతంలో ఆదికావ్యమైన రామాయణాన్ని రచించి, ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, త్యాగం, కర్తవ్యనిష్ఠ వంటి ఉన్నతమైన విలువలను అందించారని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన రచించిన రామాయణం తరతరాలకు నైతిక విలువలను బోధిస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని వివరించారు. మహర్షి వాల్మీకి బోధనలు మానవతా విలువలను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సద్భావన, ధర్మబద్ధమైన జీవన విధానానికి ప్రేరణనిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మహనీయుల జీవితాల నుంచి స్ఫూర్తి పొంది, తమ విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాలకు చెందిన సూపరింటెండింగ్ ఇంజనీర్లు, మహిళా ఉద్యోగులు, ఇంజనీర్లు, వివిధ యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు, ఆర్టిజన్ కార్మికులు,



ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి ఆశయాలను స్మరించుకుంటూ ఆయన చూపిన ధర్మమార్గంలో నడవాలని ప్రతిజ్ఞ చేశారు.

# ఆర్టీసీ మహిళా కండక్టర్‌పై దాడి

**ప్రయాణికురాలు అరెస్ట్**

**- కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచిన పోలీసులు**



అశ్వాపురం,అక్టోబర్ 26(మీడియా టుడే):

ఆర్టీసీ బస్సులో టికెట్ తీసుకునే విషయంలో జరిగిన వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఆదివారం బస్సులో మహిళా ప్రయాణికురాలు, కండక్టర్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో మిట్టగూడెం సమీపంలో సదరు ప్రయాణికురాలు కండక్టర్‌ను బస్సు నుంచి కిందకు నెట్టివేసింది. దీంతో రోడ్డుపై పడిపోయిన కండక్టర్‌పై నుంచి బస్సు వెళ్లడంతో ఆమె కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై బస్సు డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం మిట్టగూడెంకు చెందిన బానోత్ మౌనికను సోమవారం అరెస్టు చేసి మణుగూరు కోర్టులో హాజరుపరిచారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అశ్వాపురం సీఐ వెల్లడించారు.

## గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై

# బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి



యాచారం, అక్టోబర్ 26(మీడియా టుడే):

అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని యాచారం మండల బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా కృషి చేయాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, సీనియర్ నాయకుడు లిక్కి నర్సింహారెడ్డి,ఉప సర్పంచ్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ లు ఎండీ హబిబుద్దీన్,కృష్ణ,యువ నాయకులు ఖాజు ,జానీ,జనార్ధన్,వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో నమ్మించి మోసం
# మనస్తాపంతో యువతి ఆత్మహత్య

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 26**



సైదాపూర్,మండలకేంద్రంలోని ఎలాబోతారం గ్రామానికి చెందిన ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువతి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది.బాధితురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఎలాబోతారం గ్రామానికి చెందిన భాషబోయిన సాంబరాజు కుమార్తె అఖిల (24)ను కొండిపర్తి అక్షయ్ అనే యువకుడు ప్రేమించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేయడంతో అఖిల తీవ్ర మానసిక వేదనకు గురైంది.?దీంతో జీవితంపై విరక్తి చెందిన ఆమె ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం ఇంట్లో పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం పరిస్థితి విషమించి మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థినులకు సబ్ కలెక్టర్ మృనాల్ అభినందన

**- ర్యాంకులు సాధించిన ముగ్గురు విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు అందజేత.**

**భద్రాచలం ,అక్టోబర్ 26(మీడియా టుడే):**




విద్యా నైపుణ్యాల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించిన దుమ్ముగూడెంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు) విద్యార్థినులను సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అభినందించారు. సోమవారం తన కార్యాలయంలో విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు .ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి. ప్రవల్లిక, బైపీసీ విభాగంలో కె. రేవతి, సీఈసీ విభాగంలో ఎం. నందిని ఉత్తమ ర్యాంకులు సాధించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యలో ప్రతిభ చూపుతున్న విద్యార్థినులకు స్కాలర్‌షిప్ అవకాశాలను గుర్తించి, దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థినులను ఆదర్శంగా తీసుకుని మిగతా విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. గతంలో ఐటీసీ సంస్థ సహకారంతో కళాశాలలో నీట్, జేఈఈ అభ్యర్థుల కోసం కంప్యూటర్ ల్యాబ్, మినీ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే అక్టోబర్26:**




మండల కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓ కి ఎండీ షన్న ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో కొడకండ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ ఏర్పాటు విషయాలపై స్పష్టత గురించి కొడకండ్ల మండల కేంద్రం నుండి వేరే చోటికి తరలిపోతుంది అనే వార్తల్లో నిజమెంతో తెలియచేయాలని వివరణ కోరుతూ వినతి పత్రం స్థానిక వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు మరియు ప్రజలు వినతి పత్రం అందజేశారు.. తహసిల్దార్ వివరణ ఇస్తూ కొడకండ్ల మండలంలో అందుబాటులో ఉన్న భూ వివరాలను ఏ ఈ కి ఇచ్చామని తుది నిర్ణయం వారి చేతిలోనే ఉన్నదని తెలిపారు.. పేరం రాము మరియు స్థానిక ప్రజలు తమ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు అనుగుణంగా స్థలం ఉంది కాని కొంత మంది నాయకులు తప్పుదోవ పట్టించి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు అనుగుణంగా లేని స్థలాలను చూపించి పక్క దోవ పట్టిస్తున్నారు అని తెలియచేసారు దయచేసి స్థానికంగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో యువకులు,రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ కి దసరా
## శుభాకాంక్షలు తెలిపిన కాటా శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 26**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక
# కాలం గడచిన చెదరని స్నేహం

### జ్ఞాపకాలు ఎన్నో మన బంధం ఎప్పటికీ మధురం!

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు26/మీడియా టుడే:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామం 1992, 1993 పదో తరగతి కూరెల్ల బ్యాచ్ స్నేహితులు, ముప్పై మూడు సంవత్సరాల తర్వాత గెట్ టుగెదర్ సమావేశం నిర్వహించుకున్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో పాత జ్ఞాపకాలను తలచుకుంటూ, ఒకరికొకరు జీవిత ప్రయాణాలను పంచుకుంటూ సంతోషంగా గడిపారు. కూరెళ్ల గ్రామంలో చదివిన ఈ విద్యార్థుల కలయిక స్నేహ బంధానికి సాక్ష్యంగా నిలిచింది. పాత రోజుల్ని గుర్తు చేసుకుంటూ సాగిన ఈ వేడుక అందరికీ మరపురాని అనుభూతిగా మిగిలింది అంటున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ
## రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు26/మీడియా టుడే:**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో మరింత ముందుకు సాగాలని స్వామివారిని ప్రార్థించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజల మధ్య అన్యోన్యత, సోదరభావం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్ నినో ప్రభావం తొలగిపోయి, సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ప్రకృతి అనుకూలించి రాష్ట్రాలు పాడిపంటలతో కళకళలాడాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని వేడుకున్నారు.

# రామన్నపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, అక్టోబర్ 26:రామన్నపేట,ప్రతినిధి**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట వ్యవసాయ మార్కెట్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పారదర్శకంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల తహసీల్దార్ లాల్ బహుదూర్,ఎంపీడీవో ఆవుల రాములు, ఏపీఎం జానీ,సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బుక్షం రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్, నాయకులు జినుకల ప్రభాకర్,గుత్తా నరసింహారెడ్డి, మారేపల్లి మల్లారెడ్డి,వనం చంద్రశేఖర్, రాయిని రమేష్,బొడ్డు సాలయ్య, గోదాసు శ్రీమన్నారాయణ, జేల్లా వెంకటేశం,బత్తుల కృష్ణ,కందిమల్ల గోపాల్ రెడ్డి, కొమ్ము శేఖర్,నారపాక యాదయ్య,కొండ బుచ్చిబాబు గౌడ్ ,సాల్వేర్ అశోక్, ఎండి జమురోద్దీన్,ఎండి అక్రమ్, పెద్దగోని వెంకటేశం,అయ్యాడపు నర్సిరెడ్డి, శంబాల వెంకటేశం,కోట సుధాకర్, ఎర్ర శేఖర్,మోటే రమేష్, నారపాక అశోక్,కేశ కిరణ్,అబ్దుల్ వహీద్ అంజాద్, ఎటెల్లి పరమేష్, నోముల ప్రవీణ్, లేంకల ప్రవీణ్ వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. .

# పద్మశాలి సంఘం మెదక్ జిల్లా యువజన అధ్యక్షునిగా పోల నవీన్ కుమార్

**పద్మశాలి సంఘం బలోపేతానికి, యువత అభ్యున్నతికి కృషి చేస్తా**

**నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజకుమార్, జిల్లా అధ్యక్షుడు మేకల జయరాం**




**కౌడిపల్లి, అక్టోబర్ 26 .**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (ఠ్రూా) మెదక్ జిల్లా యువజన అధ్యక్షునిగా కౌడిపల్లి మండల కేంద్రానికి చెందిన పోల నవీన్ కుమార్ నియమితులయ్యారు. పద్మశాలి సంఘం అభివృద్ధి, యువతను సంఘటితం చేయడం, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు.సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజకుమార్, మెదక్ జిల్లా అధ్యక్షుడు మేకల జయరాములు పోల నవీన్ కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. ఆయన నాయకత్వంలో మెదక్ జిల్లాలో పద్మశాలి యువత మరింత చురుకుగా పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

**పద్మశాలీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి**

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజకుమార్ మాట్లాడుతూ పద్మశాలి సమాజం సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని యువత ఐక్యంగా ఉండి, విద్యకు ప్రాధాన్యతనిస్తూ, తమ హక్కుల సాధన కోసం ముందుకు రావాలని సూచించారు. పద్మశాలి సమాజం అభివృద్ధి చెందాలంటే రాజకీయంగా ఎదిగి, రాజ్యాధికారంలో భాగ స్వాములు కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంఘం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతలో చైతన్యం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పద్మశాలి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా**

జిల్లా యువజన అధ్యక్షునిగా నియమితులైన పోల నవీన్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ పద్మశాలి సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా యువతను సంఘటితం చేయడం, విద్యా మరియు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, సమాజంలోని సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లడం, పద్మశాలీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.అలాగే, మెదక్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా గుంటూరు రమేష్ నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన నాయకులు సంఘ అభివృద్ధికి సమన్వయంతో పనిచేసి, పద్మశాలి సమాజానికి మరింత సేవలందించాలని పలువురు ఆకాంక్షించారు.

**నియామకంపై హర్షం**

పోల నవీన్ కుమార్ మెదక్ జిల్లా యువజన అధ్యక్షునిగా నియమితులు కావడంపై కౌడిపల్లి మండలానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో మండలంతో పాటు జిల్లా స్థాయిలో సంఘ కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిశ్కే నరసింహులు, శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు నమోదు సహాయ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 26:రామన్నపేట,ప్రతినిధి**

నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రామన్నపేటలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు సహాయ కేంద్రాన్ని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రంలో కొనసాగుతున్న పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించినఎమ్మెల్యే ఇప్పటివరకు ఎంతమంది పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకున్నారు, ఎంత మంది పట్టభద్రులకు దరఖాస్తు ఫారాలు అందించారు అనే వివరాలను తెలుసుకున్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించి,నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తరపున ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, పట్టభద్రుల నమోదు కోసం సమన్వయంతో కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పున్న జగన్మోహన్ మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,సింగల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి,రామన్నపేట సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కందిమల్ల గోపాల్ రెడ్డి, అమ్మాయి గూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్,ఉప సర్పంచ్ మోటే రమేష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్,గుత్త నర్సిరెడ్డి,సాల్వేర్ అశోక్, వనం చంద్రశేఖర్, జెల్లా వెంకటేశం,కోట సుధాకర్, రాయిని రమేష్,శంబాల వెంకన్న, వెంకటేశం,పిట్ట వెంకటరెడ్డి ,మొహమ్మద్ నాసర్,మొహమ్మద్ మన్సూర్ అలీ,మోటె మహేష్,కొమ్ము శేకర్, బత్తుల నవీన్,ఎర్ర శేఖర్, ఏ.పరమేశ,మొహమ్మద్ రిజ్వాన్,అజార్,రుద్రాల విక్కి తదితరులు పాల్గొన్నారు.

## తాగు సాగు నీరు కరెంటు గ్రామాల్లో తీవ్రరూపం దాల్చాయన్న
## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు26/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి సోమవారం రోజు పత్రికల వారితో మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు, సాగునీరు, కరెంట్ సమస్యలు తీవ్రరూపం దాల్చాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్నది ప్రకృతి వైపరీత్యం కాదని, నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చిన మానవ నిర్మిత కరవేనని ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు.గతంలో కేసీఆర్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నవాబుపేట రిజర్వాయర్‌కు నీటిని తరలించి వరుసగా ఆరు పంటలను కాపాడామని, మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన తాగునీరు అందించామని ఆమె గుర్తుచేశారు.కానీ నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు మళ్లీ బిందెలు పట్టుకుని రోడ్లపైకి వచ్చే దయనీయ పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి 'ఎల్ నినో' పేరిట సాకులు చెబుతోందని, శాస్త్రవేత్తలు ఆరు నెలల క్రితమే హెచ్చరించినా ముందస్తు ప్రణాళికతో రిజర్వాయర్లను నింపుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సునీత ధ్వజమెత్తారు. సమస్యను పరిష్కరించాల్సింది పోయి ప్రజలను ఇలా ఇబ్బందులు పెట్టడం ఎంత వరకు సమంజసం అని అన్నారు.

## జిల్లా కలెక్టర్‌కి కమటంగూడెం గ్రామ ప్రజా
## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు26/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కమటంగూడెం గ్రామ ప్రజల తరపున ముధాం మల్లేశం వినతి పత్రాన్ని సమర్పించారు.గ్రామంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంట న్నారని,( గామ అభివృద్ధికి అవసరమైన పనులు చేపట్టి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని, గ్రామంలో ఉన్న సమస్యలను పరిశీలించి, వాటికి పరిష్కారం చూపించాలని మనవి చేస్తున్నామని అన్నారు.ప్రధాన డిమాండ్లు: గ్రామంలోని రహదారులను మరమ్మతులు చేసి, అవసరమైన చోట కొత్త రోడ్లు నిర్మించాలి.గ్రామ ప్రజలకు నిరంతర తాగునీటి సౌకర్యం కల్పించాలి. మురుగునీటి కాలువలను నిర్మించి, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలి.వీధి దీపాలు ఏర్పాటు చేసి, రాత్రివేళ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి.గ్రామంలో నెలకొన్న ఇతర ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మా గ్రామంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి, వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల తరపున వినమ్రంగా కోరుతున్నాము.గవర్నమెంట్ భూమిలో ఉన్న బోరు వ్యక్తిగతంగా వాడుకుంటున్నారు ఆ బోరును గ్రామపంచాయతీకి అప్ప చెప్పగలరని మనవి.గ్రామ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించలేరు కాబట్టి వారి మీద కూడా చర్యలు తీసుకోగలరు అని కలెక్టర్ కి సమర్పించిన వినతిపత్రంలో తెలిపారు.

## ఆలేరు ప్రభుత్వ ఐటిఐ కాలేజీ విద్యార్థులకు ఎల్ నినో
## ప్రబవాన్ని ఎలా ఎదుర్కోవాలి అంశంపై వ్యాసరచన పోటీలు



**ఆలేరు ఆర్సీ, అక్టోబరు26/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేర్ పట్టణంలోని గవర్నమెంట్ ఏటీసీ మరియు ఐటిఐ కాలేజీ విద్యార్థులకు ఎల్నినో ,తక్కువ వర్షపాత సమస్యను ఎలా ఎదుర్కోవాలి.అనే అంశంపై సోమవారం రోజు వ్యాసరచన పోటీలను మెగా సుభాష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమస్య ఎదుర్కోవడానికి యువత ప్రజల్లో అవగాహన పెంచడానికి నీటి,ఆహార, కరెంట్ ,పొదుపు సంరక్షణ గురించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్,అధ్యాపక సిబ్బంది, మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్ పాల్గొన్నారు.

## పారుపల్లి గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాస్

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు26/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో సోమవారం రోజు రైతులకు నేల సంరక్షణ, నీటి సంరక్షణ, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులు, సుస్థిర వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుత మరియు భవిష్యత్ తరాల కోసం వ్యవసాయ భూములను సంరక్షించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పంట అవశేషాలను కాల్చకుండా, దున్నడం ద్వారా నేలలో కలపాలని సూచించారు. దీనివల్ల నేలలో సేంద్రియ కర్బనం పెరిగి, భూసారం మెరుగుపడుతుందని వివరించారు. పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకుని సమతుల్య ఎరువుల యాజమాన్యాన్ని పాటించాలని సూచించారు. హార్టికల్చర్ అధికారి రైతులకు ఉద్యాన పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు మరియు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు నాయక్,ఎంపిఓ నారగోని శ్యామ్ కుమార్ గౌడ్,ఆర్ డబ్ల్యూ ఏఈ,ఏపీఓ రమేష్, ఏఈఓ వేణు,పంచాయతీ సెక్రటరీ పృధ్వి, సర్పంచ్ మాధవి శ్రీనివాస్ మరియు రైతులు పాల్గొన్నారు.

మీడియా టుడే

మంగళవారం అక్టోబర్ 27, 2026

# కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలి



సూర్యాపేట, అక్టోబర్ 26. మీడియా టుడే: నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని సాంస్కృతిక సేన కళాకారులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కి విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కళాకారులు మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన ప్రతి నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించి, సారధి కళాకారులతో పాటు కళనే నమ్ముకుని జీవనం గడుపుతున్న సాంస్కృతిక సేన జిల్లా కమిటీ సభ్యులకు ప్రభుత్వ కార్యక్రమాల్లో అవకాశం కల్పించాలని కోరారు. వినతి పత్రశీ అందజేసిన వారిలో టిపిసిసి సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, ఐఎన్టియుసి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కుమార్, సాంస్కృతిక సేన జిల్లా ప్రధాన కార్యదర్శి తడకముల పరశురాం, జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు కందుకూరి రవి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు సంపతి విష్ణు ,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గట్టు సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము ఆంజనేయులు, మహిళా ఉపాధ్యక్షులు ఎర్ర రాధిక, రానింగు సరస్వతి, తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతరాజు సురేష్, తిరుమలగిరి మండల అధ్యక్షులు వనగండ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల ఐక్యతకు గుర్తింపుగా

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం

**రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తెల్పూరి**

**మల్లేష్ ను సత్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం**



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 26:రామన్నపేట,ప్రతినిధి రామన్నపేట ప్రెస్ క్లబ్‌కు రాజకీయ ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. రామన్నపేటలో నూతనంగా పునరుద్ధరించబడిన రిజిస్టర్డ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా తెల్పూరి మల్లేష్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తెల్పూరి మల్లేశంను ఎమ్మెల్యే సత్కరించడం ప్రెస్ క్లబ్ సభ్యుల్లో ఉత్సాహాన్ని నింపింది. జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషించాలనే ఆకాంక్ష ఈ సందర్భంగా వ్యక్తమైంది.రామన్నపేటలో రిజిస్టర్డ్ ప్రెస్ క్లబ్ పునరుద్ధరణతో జర్నలిస్టుల సంఘటిత కార్యాచరణకు మరింత బలం చేకూరుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు డా,కొండ మల్లేశం గౌడ్,బత్తుల గణేష్,సిర మహేష్, నాగటి యాదయ్య, కే.వి.సుధాకర్ రాజు, నోముల శంకర్,వీరమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నందుపల్లిలో హజ్రత్ సయ్యదిన జిందాషా మదర్ ఉర్సు ఉత్సవాలు

**మహేశ్వరం మండలం నందుపల్లి గ్రామంలో రేపు ఉర్సు ఉత్సవాలు**



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 26 న్యూస్: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందుపల్లి గ్రామంలో హజ్రత్ సయ్యదిన జిందాషా మదర్ షా రహమతుల్లా అలై ఉర్సు-ఎ-షరీఫ్ ఉత్సవాలను మంగళవారం (అక్టోబర్ 27) సాయంత్రం 6 గంటలకు నిర్వహించ నున్నారు.ఈ ఉత్సవాలకు హాజరుకావాలని మహేశ్వరం పోలీస్ స్టేషన్ సిబ్బందిని నందుపల్లి గ్రామానికి చెందిన ముస్లిం సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నందుపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్, ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ ఎజాస్, ఉపాధ్యక్షుడు షేక్ హబీబ్, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా పాషా, కోశాధికారి మహమ్మద్ ఖయ్యూం ఖాన్, సంఘం సభ్యులు మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ్‌లోని హజరత్ హాజీ అబ్దుల్ రెహమాన్ మాలాంగ్ దర్గాను దర్శించుకున్న షేక్ హాజీ బాబా

**ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు**



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 26 న్యూస్ : మహారాష్ట్రలోని ముంబై సమీపంలోని కళ్యాణ్ నగరంలో ప్రసిద్ధి చెందిన ప్రాచీన పవిత్ర పుణ్యక్షేత్రం హజరత్ సయ్యదినా హాజీ అబ్దుల్ రెహమాన్ మాలాంగ్ రహమతుల్లా అలై దర్గాను ఆదివారం (అక్టోబర్ 25) మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎల్లప్పుడూ సంతోషంగా జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. సమాజంలో శాంతి, సోదరభావం, ఐక్యత వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామంలోని చోటీ మసీదు మౌజన్ సాహెబ్ సయ్యద్ షబాజ్ అలీ, గ్రామ యువకులు సయ్యద్ జుబైర్ అలీ, మహమ్మద్ అబ్బాస్ ఖురేషి, మహమ్మద్ రజాక్ ఖురేషి, షేక్ జుబేర్, మహమ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 26) గద్వాల నియోజకవర్గం ధరూర్,కేటి దొడ్డి మండలలోని పలు గ్రామాల్లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో బాసు హనుమంతు నాయుడు పాల్గొని, మహర్షి వాల్మీకి విగ్రహానికి కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి,పూలమాల వేసి నివాళులర్పించారు.అంతక ముందు బాసుహనుమంతు నాయుడుని వివిధ గ్రామాల వాల్మీకి నాయకులు శాలువతో ఘనంగా సత్కరించి, బాణాసంచా కాలుస్తూ పెద్ద ఎత్తున స్వాగతం పలికారుఈ సందర్భంగా వాల్మీకి మహర్షి ఆశయాలను స్మరించుకున్నారుఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, వివిధ గ్రామాల వాల్మీకి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆవిర్భావ కరపత్రం ఆవిష్కరణ

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ 17 ఆవిర్భావ సభను విజయవంతం చేయండి**



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 26

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కరపత్రాల ఆవిష్కరణ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి కావలి యాదయ్య మండల అధ్యక్షులు రాపోలు పవన్ కుమార్ మాట్లాడుతూ , తెలంగాణ ఉద్యమం చుట్టూ తిరిగి మళ్ళీ మొదటికి వచ్చిన పరిస్థితి నెలకొన్నది విరోచిత త్యాగాలతో అన్ని వర్గాల ప్రజల పోరాటాలతో భౌగోళిక తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 13 ఏళ్లు పూర్తి కాబోతున్నది పాలకుల ప్రభుత్వాలు మారుతున్న అయినా కూడా సాధించుకున్న తెలంగాణపై మరల కోస్తాంధ్ర పెట్టుబడిదారుల ఆధిపత్యమే నడుస్తున్నది ఆంధ్ర కేంద్రీత రాజకీయ శక్తులు తెలంగాణను ప్రయోషాలుగా మార్చడానికి కేంద్ర రాష్ట్ర పాలకులు ఉమ్మడిగా కుట్రలకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతున్నది.ప్రజాస్వామ్యం ప్రాథమిక లక్షణం ప్రజల ప్రజా సమస్యలను వారి ఆకాంక్షలను గుర్తించడం గౌరవించడం అలాగే ఆయా సమస్యల పరిష్కారం కోసం ఆశయాలు సాధించడానికి ఆకాంక్షలు సహకారం చేసుకోవడానికి ప్రజా ఉద్యమాలనుఆహ్వానించాలి.మన రాష్ట్రంలో దేశంలో ప్రజాస్వామ్యం ఇప్పటికే ఉందని ఎవరైనాఅనుకుంటే ప్రజాస్వామ్య దేశంలో తెలంగాణ నినాదంఇవ్వడం ఎందుకు అభ్యంతరకరమో ఆలోచించమని ఒకవేళ దేశంలోరాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదనుకుంటే ప్రజాస్వామిక తెలంగాణ కావాలని అడగడం ఒక బాధ్యతగా గుర్తించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ మొదటి నుండి చెబుతూ వస్తున్నది ముఖ్యంగా తెలంగాణ విభజనపై దుర్మార్గంగా పలుమార్లు తనఅక్కసువెళ్ళగకుతున్నది స్వయంగా దేశ ప్రధాని మోదీ తెలంగాణ విభజన ఏ ఆరోగ్యకరమైన పద్ధతిలో జరగలేదని తెలంగాణ ప్రజల్ని అవమానిస్తూ మాట్లాడింది చూసాం వీరి కేంద్రమంత్రు లది తెలంగాణ విభజనపై ఇదే వరుస తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధుల విషయంలో వివక్ష కొనసాగుతూనే ఉంది తెలంగాణ నుంచి వసూలు అవుతున్న పన్నుల నుంచి ఈ రాష్ట్రానికి రావలసిన వాటాను కూడా కేంద్రం న్యాయంగా ఇవ్వడం లేదు. దేశవ్యాప్తంగా ఉన్నట్లే తెలంగాణలో కూడా యువత అత్యధికం వారి చదువుల్లో నాణ్యత చదువుకు తగిన ఉపాధిని కల్పించడం తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతలో ఉండాలి రాష్ట్ర పునర్నిర్మాణం నాణ్యమైన నైపుణ్యంతో కూడిన విద్య మీదనే ఆధారపడి ఉంటుంది. కనుక ప్రాథమిక స్థాయి నుంచే న్యాయమైన విద్య బోధన జరగాలి అక్షరాలు తప్పులు లేకుండా చదవడం రాయడం అనే సామర్థ్యాలు విద్యార్థులకు ఉన్నప్పుడే విద్యలునాణ్యత రూపం అందుతుంది. విద్యారంగానికి కావలసిన మౌలిక వసతుల కల్పన ప్రభుత్వానికి అధిక ప్రాధాన్యంగా ఉండాలి అభివృద్ధిని హైదరాబాద్ నగరంచుట్టూతే కంద్రీకరించకుండా వివిధ జిల్లాలకు వికేంద్రీకరణ చేయాలి ఫలితంగా నగరం మీద భారం పడకుండా ఉంటుంది వివిధ ప్రాంతాలు కూడా అభివృద్ధికి దగ్గరవుతాయి పరిశ్రమలు జిల్లా కేంద్రాలలో స్థాపించడం వలన ఉద్యోగ అవకాశాలు విస్తృతం అవుతాయి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయటం వలన ఎక్కువ మంది శ్రామికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. హైదరాబాద్ నగరానికి వివిధ రాష్ట్రాల నుంచి వలసలు విపరీతంగా పెరుగుతున్నాయి. దాని వలన స్థానికులు ఉద్యోగ అవకాశాలనుకోల్పోతున్నారు కనుక తెలంగాణ యువతకు వివిధ వృత్తులకు పనులకు సంబంధించిన నైపుణ్యాలను నేర్పించి ఉపాధి అవకాశాలను కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి. బాలకిషన్. బత్తిని రవి .శ్రీశైలం. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి విబీజి రాంజీ పథకంద్వారా పని కల్పించడమే. ప్రధాన లక్ష్యం

**సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ**

మునగాల అక్టోబర్ 26 (మీడియా టుడే-:) మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామపంచాయతీలో. వి బీ జి రామ్ జి పథకంలో భాగంగా. గ్రామంలో ఫారం ఫాండ్. ( నీటికుంట ) కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రస్తుతం దేశవ్యాప్తంగా. ఎలినీనో ప్రభావం వల్ల సరైన వర్షపాతం నమోదు గాక. రైతులు. పంటలు వేయకపోవడంతో గ్రామాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు పని కల్పించాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. వి బి జి రాంజీ పథకం ద్వారా పనిలేని నిరుపేద కుటుంబాలకు ఉపాధి కల్పించాలని. 375 రకాల పనులను ప్రవేశపెట్టిందని. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత. ప్రతి పొలానికి పంట కుంట ప్రతి ఊరికి ఊట కుంట నిర్మించుకోవాలని. తద్వారా. ప్రజలకు ఉపాధి కల్పించాలని. ప్రవేశపెట్టిన ఈ పథకంలో. ప్రతి ఒక్కరు. ముందుకు రావాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో గ్రామానికి చెందిన దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులు తన వ్యవసాయ భూమిలో నీటి కుంట ను నిర్మించుకోవడానికి ముందుకు రావడంతో అట్టి పనులను ప్రారంభించడం జరిగిందని ఇదేవిధంగా ప్రతి ఒక్క. భూమి ఉన్న రైతు ఇదేవిధంగా ముందుకు వచ్చి. నీటిని ఈ విధంగా. ఒడిసిపట్టే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని.. అదేవిధంగా ప్రతి నిరుపేద కుటుంబానికి పని కల్పించాలని. తద్వారా భూగర్భ జలాలు పెంపొందించుకోవాలని. భవిష్యత్తులో గ్రామంలో ఎలాంటి నీటి సమస్యలు లేకుండా తమ వంతుగా ప్రతి ఒక్కరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో. వీ బీ జి రాంజీ. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య. మరియు రైతు శ్రీ ముడుంబై శేషాచార్యులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# పనకబండ గ్రామ పంచాయతీ ప్రత్యేక గ్రామ సభ



ఆలేరు ఆర్సీ, అక్టోబరు26/మీడియా టుడే: ఎల్-నినో ప్రభావం దృష్ట్యా మన పనకబండ గ్రామంలో త్రాగునీరు, పంటలు, ఉపాధి, ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించుటకు ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేయడమైనది. ఈ గ్రామ సభకు సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ అధ్యక్షతన సోమవారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి,గ్రామ పంచాయతీ కార్యదర్శి కె అలివేలు,ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం,ఉపాధి హామీ(విబిజీ రామ్ జీ) అధికారులు,వాటర్ డిపార్ట్మెంట్ (మిషన్ భగీరథ) అధికారులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వార్డు సభ్యులు, బత్తిని మల్లేష్,బట్టు మచ్చగిరి, గ్రామ పెద్దలు,రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలందరూ పాల్గొని సభలో చర్చించిన ముఖ్య అంశాలు - ఎల్-నినో సమస్యను ఎలా ఎదుర్కోవాలి? ప్రజలందరికీ అవగాహన కొరకు:1 త్రాగునీరు: నీటిని వృధా చేయవద్దు. బోర్లు, చేతిపంపుల దగ్గర నీటిని పొదుపుగా వాడాలి. మిషన్ భగీరథ నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి.2 పంటలు: నీరు ఎక్కువ అవసరం లేని పంటలు (జొన్న, సజ్జ, పెసర) వేసుకోవాలి. వ్యవసాయ అధికారుల సలహా తీసుకోవాలి. పంటల బీమా చేయించుకోవాలి.3 ఉపాధి: వలసలు వెళ్లవద్దు. గ్రామంలోనే ఉపాధి హామీ పనులు కల్పించబడతాయి. పేర్లు నమోదు చేసుకోండి.4 కరెంటు: వ్యవసాయ మోటార్లు పగలు వాడకండి, అధిక లోడ్ వల్ల కాలిపోతాయి. కరెంటు తీగలు తెగితే వెంటనే లైన్ మెన్ కి చెప్పండి.5 ఆరోగ్యం: ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. వడదెబ్బ తగలకుండా మధ్యాహ్నం బయట తిరగవద్దు.ఓఆర్ఎస్,కొబ్బరి నీళ్లు తాగండి.అలాగే వివిధ రకాల సమస్యలపై చర్చించటం జరిగింది ఎల్ నీనో పైన ప్రజలకు పూర్తి అవగాహనా కల్పించటం జరిగింది.

# ఫైళ్ల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలి

**-రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి.- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.**

**-కలెక్టరేట్ రికార్డు రూమ్, 'హెచ్', 'ఏ' సెక్షన్లలో ఆకస్మిక తనిఖీలు.**

మహబూబ్ నగర్, అక్టోబర్ 26(మీడియా టుడే ప్రతినిధి):- కలెక్టరేట్‌లో ఫైళ్ల పరిష్కారంలో వేగం పెంచడంతో పాటు రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రికార్డు రూమ్‌తో పాటు 'హెచ్', 'ఏ' సెక్షన్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణ, ఫైళ్ల కదలిక, ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ రిజిస్టర్ల నమోదును పరిశీలించారు.కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని రికార్డు రూమ్‌ను సందర్శించిన కలెక్టర్ రికార్డుల భద్రత, వర్గీకరణ, నిర్వహణ తీరును తనిఖీ చేశారు. రికార్డులను క్రమపద్ధతిలో భద్రపరచాలని, అవసరమైన సమయంలో సంబంధిత దస్త్రాలు సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. రికార్డుల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.అనంతరం 'హెచ్', 'ఏ' సెక్షన్లలో ఫైళ్ల కదలికలను పరిశీలించి, ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ రిజిస్టర్లలో నమోదైన వివరాలను తనిఖీ చేశారు. కార్యాలయానికి వచ్చే దరఖాస్తులు, వివిధ అంశాలకు సంబంధించిన ఫైళ్ల పరిష్కారంలో అనుసరిస్తున్న విధానాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దరఖాస్తులు, ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫైల్ కదలికను సక్రమంగా నమోదు చేయాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. కార్యాలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో



పనిచేస్తూ విధుల పట్లబాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల,కలెక్టరేట్ ఏ .ఓ.సువర్ణ రాజ్,సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహం హాస్టల్లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ మేన్,కుక్కు(వంట మనిషి)పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**హాస్టల్ కార్మికులకు కనీస వేతనం 30 వేలు పెంచాలి**

**10 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలి**

**సిపిఎం పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు డిమాండ్**

ఆలేరు ఆర్సీ, అక్టోబరు26/మీడియా టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండుర్ మండలం సోమవారం రోజు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం హాస్టల్ ను సర్వే చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి చదువుకునే పిల్లలు సుమారు 100 మంది పైచిలుకు హాస్టల్లో ఉంటున్నారని నైటు వాచ్మెన్లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాత్రి వేళల్లో పాములు తిరుగుతున్నాయని వాచ్మెన్ ఉంటే అన్నిటికీ కాపలాగా ఇబ్బందులు లేకుండా ఉంటదని అందులోనే ఉంటున్న తాసిల్దార్ ఆఫీస్లో ఈ మధ్యకాలంలో పెద్ద పాము కూడా వచ్చిందని గుర్తు చేశారు. తక్షణమే ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్మినెంట్ వంట మనిషి లేక కొన్ని సంవత్సరాలుగా అందులో పని చేస్తున్న హాస్టల్ కార్మికులే వంట చేస్తూ వందమంది విద్యార్థులకు వడ్డిస్తున్నారని పర్మినెంట్ వంట మనిషి(కుక్కు) పోస్టును కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.వాష్ రూములు శుభ్రం చేయడానికి స్కావెంజర్ ను నియమించాలని తెలిపారు. అందులో పని చేస్తున్న కార్మికులు గత 35 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు తప్ప వాళ్లకు ఎలాంటి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు లేవని కనీస వేతనం 11వేలు తక్కువ వేతనం ఇస్తున్నారని 30వేల వరకు పెంచాలని వారందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.10 నెలలుగా వారి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నైట్ వాచ్మెన్ డ్యూటీ వారే చేసుకుంటూ వందమంది పిల్లలకు వంట చేస్తూ రూములు శుభ్రం చేస్తూన్నారని పనిభారం ఎక్కువైతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన



కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వద్దేబోయిన మహేందర్హాస్టల్ కార్మికులు వద్దిగళ్ళ బిక్షపతి వెంకటయ్య మామిడికాయల సోమక్క బొట్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలు

### 73 వ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా క్రీడా సంబరం -టి జి ఐ డి సి చైర్మన్ ముప్పా విజయబాబు



**మీడియా టుడే/ సత్తుపల్లి - అక్టోబర్ 26**

సత్తుపల్లి మహిళా క్రీడాకారులను ప్రోత్సహించడం, క్రీడారంగంలో మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించడం, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా సత్తుపల్లిలో రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టి జి ఐ డి సి చైర్మన్ ముప్పా విజయబాబు వెల్లడించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, ముప్పా విజయబాబు ఆధ్వర్యంలో, ముప్పా యూత్ -- సత్తుపల్లి వారి నిర్వహణలో 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ పోటీలు అక్టోబర్ 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోటీలకు సంబంధించిన వివరాలను తెలియజేయడానికి సోమవారం సత్తుపల్లిలోని రాణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ముప్పా విజయబాబు మాట్లాడారు.రాష్ట్రస్థాయిలో మహిళా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచు కునేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.కబడ్డీ మన దేశ సంప్రదాయ క్రీడల్లో ఒకటని, గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆదరణ పొందిన ఈ క్రీడ మహిళల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొంది స్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న ప్రస్తుత తరుణంలో క్రీడారంగంలోనూ వారికి తగిన ప్రోత్సాహం అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళా క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, రాష్ట్రస్థాయిలో తమ సామర్థ్యాన్ని నిరూపించుకునేందుకు ఈ పోటీలు ఒక మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమశిక్షణ, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ రాష్ట్రస్థాయి క్రీడా కార్యక్రమం మహిళా క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు, సత్తుపల్లి ప్రాంతానికి క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.అక్టోబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళా కబడ్డీ జట్లు తరలిరానున్న నేపథ్యంలో, క్రీడాభిమానులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలని ముప్పా విజయబాబు కోరారు. ప్రతి ఒక్కరూ ఈ క్రీడా వేడుకలో భాగస్వాములై పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కటికాల క్రిస్టఫర్ బాబు( స్టేట్ వైస్ ప్రెసిడెంట్ - ఖమ్మం జిల్లా సెక్రెటరీ) , కె.స్వాతిముత్యం ( స్టేట్ జాయింట్ సెక్రెటరీ - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రెటరీ), సిహెచ్.సుధాకర్ (ఖమ్మం జిల్లా జాయింట్ సెక్రెటరీ(పత్రికా మిత్రులు, సత్తుపల్లి పట్టణం 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ , 6వ వార్డు కౌన్సిలర్ సుజల రాణి , అన్నపరెడ్డిపల్లి శివాలయ ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు , బెతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్ (అమ్ములు) , భీమవరం సర్పంచ్ వంట్ల రమేష్ , కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ పొదిలి మారేశ్వరరావు , పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి, ముప్పా విజయ బాబు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. క్రీడలకు ప్రోత్సాహం మహిళా శక్తికి గౌరవం సత్తుపల్లి ఖ్యాతికి మరో మైలురాయి.

### నవంబర్ 1 వ తేదీన ఢిల్లీలో జరిగే ఓట్ బచావో దేశ్ బచావో భారీ నిరసన కార్యక్రమంపై

# సికింద్రాబాద్ డిసిసి ఆధ్వర్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గంలో సన్నాహక సమావేశం

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 26**

హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,ఏఐసిసి జనరల్ సెక్రటరీ అవినాష్ పాండే, ఏఐసిసి ఇంచార్జి సెక్రటరీ సచిన్ సావంత్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీ గణేశ్, సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు దీపక్ జాన్ ,సికింద్రాబాద్ జిల్లా పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జి లుమంత్రిపొన్నంప్రభాకర్,తెలంగాణ ఏర్పాటు బిల్లుకు రాజ్యసభలో మద్దతు పలికిన ఏఐసిసి జనరల్ సెక్రటరీ అవినాష్ పాండేకు ప్రత్యేకధన్యవాదాలుదేశానికి స్వాతంత్ర్యం సాధించి, రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్యాన్ని కాపాడింది కాంగ్రెస్ పార్టీయే.ఈసారి 400 సీట్లు' అన్న నినాదాన్ని తిరస్కరించి, రాజ్యాంగాన్ని మార్చే బీజేపీ కుట్రను ప్రజలుఅడ్డుకున్నారు .రాజ్యాంగాన్ని మార్చే కుట్రను రాహుల్ గాంధీ ముందే గుర్తించిప్రజలనుఅప్రమత్తంచేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఆయుధం ఓటు హక్కునేడు ఆ ఓటు హక్కే చోరీకిగురవుతోంది. దేశవ్యాప్తంగా "ఓట్ బచావో - దేశ్ బచావో", "ఓట్ చోరీ - గద్దీ చోడో" నినాదాలతో ఉధృత పోరాటం.సికింద్రాబాద్ అధ్యక్షుడు దీపక్ జాన్ ఆధ్వర్యంలో గల్లీ గల్లీలో ఓటు పరిరక్షణ ఉద్యమం సాగాలి,కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి అనుబంధ సంఘంలామారిఅక్రమాలకు పాల్పడుతోంది.బీజేపీ జాతీయ అధ్యక్షుడు సొంత నియోజకవర్గంలో బీజేపీ ఓటమి తో ఆ పార్టీ బీటలు కదిలాయి.విద్యార్థి ఉద్యమంతో కేంద్రమంత్రి రాజీనామా చేశారు.ఓట్ చోరీ పై దేశ వ్యాప్తంగా జరిగే ఉద్యమంలో తెలంగాణభాగస్వామ్యంకావాలి,ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీల, ట్లనుఅక్రమంగాతొలగిస్తున్నారు.ఓటు సవరణ ప్రక్రియ లో జరుగుతున్నఅక్రమాలపై ప్రశ్నిస్తేఅక్రమకేసులు¯ ఎట్టీవేధి స్తున్నారు. రాహుల్ గాంధీ ని,ప్రియాంకగాంధీ ,మల్లికార్జున ఖర్గే లను ,ఇండియా కూటమి ఎంపీలను అప్రజాస్వామికంగా అరెస్ట్ లు చేస్తున్నారు. అరెస్ట్ లను ఉద్యమం ఆగదు.జ్ఞానేశ్వర్ కుమార్,



రాజీనామాచేయాల్సిందే, రాహుల్ గాంధీ ఉద్యమానికి మద్దతుగా ఢిల్లీవేదికగా తెలంగాణగళం వినిపించాలి హైదరాబాద్,నగరపరిధిలోనిప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమష్టిగా పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి.

## ఆర్ఆర్ఆర్ భూసేకరణ పరిహారం వెంటనే విడుదల చేయాలి

**పెండింగ్ బకాయిలతో రైతుల ఇబ్బందులు..**

**తహసీల్దార్‌కు సర్పంచ్ ఓం ప్రకాష్ వినతి**

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 26 (మీడియా టుడే):**

జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లి గ్రామ పరిధిలో ఆర్ఆర్ఆర్ (రీజినల్ రింగ్ రోడ్) ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని గ్రామ సర్పంచ్ ఓం ప్రకాష్ కోరారు. భూములు



కోల్పోయి పరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతుల సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రాజెక్టు భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయిన కొంతమంది రైతులకు ఇప్పటివరకు పూర్తి పరిహారం అందలేదని తెలిపారు. భూముల రికార్డుల్లో వ్యత్యాసాలు, సాంకేతిక సమస్యలు, రెవెన్యూ పరమైన ఇబ్బందుల కారణంగా పలువురు రైతుల పరిహారం నిలిచిపోయిందని పేర్కొన్నారు. వ్యవసాయ భూములే జీవనాధారంగా ఉన్న రైతులు పరిహారం అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం గ్రామస్తులతో కలిసి జగదేవ్‌పూర్ తహసీల్దార్ నిర్మలకు వినతిపత్రం అందజేశారు. సంబంధిత అధికారులు రైతుల భూముల వివరాలు, రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, పరిహారం అందని అర్హులైన రైతులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని త్వరితగతిన విడుదల చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ ఓం ప్రకాష్ విజ్ఞప్తి చేశారు.

# రైతుల పంటలకు అవసరమైన నీరు అందించేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా మామడ మండలం**
**మీడియా టుడే:అక్టోబర్ 26, 2026**

రైతుల పంటలకు అవసరమైన సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సోమవారం సాయంత్రం మామడ మండలం పొన్కల్ సదర్మాట్ బ్యారేజీ, ఖానాపూర్ మండలం మేడంపల్లి సదర్మాట్, కడెం మండలం కొత్త మద్దిపడగ, పాత మద్దిపడగ గ్రామాల్లోని చివరి ఆయకట్టు పంటలను పరిశీలించారు. ముందుగా మామడ మండలం పొన్కల్ వద్ద గల సదర్మాట్ ప్రాజెక్టును పరిశీలించారు. సంబంధిత అధికారుల నుంచి ప్రాజెక్టుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం, ప్రస్తుత నీటి నిల్వ వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆ తర్వాత ఖానాపూర్ మండలం మేడంపల్లి గ్రామం వద్ద సదర్మాట్ ప్రాంతాన్ని పరిశీలించారు. సదర్మాట్ ప్రస్తుత పరిస్థితిని చూశారు. అనంతరం కడెం మండలం కొత్త మద్దిపడగ, పాత మద్దిపడగ గ్రామాల్లో చివరి ఆయకట్టు రైతుల పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీలో ప్రస్తుతం ఒక టిఎంసి నీరు అందుబాటులో ఉందని, రైతుల పంటలు కోతల దశకు చేరుకున్నాయని, లభ్యంగా ఉన్న నీటిని రైతుల పంటలకు అవసరమైన మేరకు అందిస్తామన్నారు. నది పరివాహకం మధ్యలో ఉన్న నీటి మళ్లింపులు తొలగిస్తే, పంటలకు నీరు అందివ్వడంలో ఇబ్బంది ఉండదు అని పేర్కొన్నారు. నీటిని వృధా చేయవద్దని సూచించారు. రైతులు ఆందోళన చెందకూడదన్నారు. పాత మద్దిపడగ గ్రామంలో తాగునీటి సమస్యను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన కలెక్టర్ తాగునీటి సమస్య తీర్చేందుకు ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్లోరిన్ సమస్య లేని ప్రాంతాన్ని గుర్తించి, బోర్ వెల్ వేయించి నీటిని అందిస్తామని తెలిపారు. ఈ పర్యటనల్లో నీటిపారుదల శాఖ ఈఈ ప్రవీణ్, డిఈ సురేందర్, తహసిల్దార్లు శ్రీనివాస్, సుజాత, ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవోలు విజయ్ కుమార్, సునీత, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ జగిత్యాల (ప్రభుత్వ) పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 26**

జగిత్యాల పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జగిత్యాల కలెక్టరేట్ ప్రభుత్వ పెట్రోల్ బంక్ ను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఐఏఎస్ సోమవారం ప్రారంభించారు.ఐ.డి ఓ.సి. ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి సహకారంతో ఈ పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేశారు. పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ చౌరస్తాకు వచ్చే ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, వాహనదారులకు ఇంధనాన్ని సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెట్రోల్ బంక్‌లో నాణ్యత ప్రమాణాలు, సరైన కొలతలు, భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించాలని, పెట్రోల్ బంక్ నిర్వహణలో పారదర్శకత పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని అందించడంతో పాటు, వాహనదారులకు సౌకర్యవంతంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అధికారి కె వై ప్రసాద్ (డీఆర్ఓ), ఆర్డీఓ మధుసూదన్, కలెక్టరేట్ ఏఓ కిషన్, జిల్లా పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు, పెట్రోల్ బంక్‌కు సంబంధించిన



అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హత్య, అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు



**మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 26**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 2020 సంవత్సరంలో నమోదైన హత్య, అత్యాచారం కేసులో తేది. 26.10.2026 సోమవారం నిందితుడు చిన్నపాక రవితేజ, తండ్రి రామచంద్రం, గ్రామం గోల్నేపల్లి చెందిన వ్యక్తికి జీవిత ఖైదుతో పాటు జరిమానా విధిస్తూ ఎస్సీ/ ఎస్టీ కోర్టు నల్లగొండ తీర్పు వెల్లడించింది. న్యాయస్థానం నిందితుడికి ఖూజ సెక్షన్ 302 కింద జీవిత ఖైదు మరియు రూ.5,000/- జరిమానా, సెక్షన్ 376-+ కింద 7 సంవత్సరాల జైలు శిక్ష, రూ.1,000/- జరిమానా, సెక్షన్లు 201, 379 ఖూజ కింద ఒక్కొక్క సెక్షన్‌కు 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,000/- చొప్పున జరిమానా విధించింది.ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి రిటైర్డ్¯ాజ్రూ భుజంగరావు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నర్సింహ, కోర్టు డ్యూటీ అధికారి ౖాజ-4118 ఏ. రాము, సామాన్లు అమలులో సహకరించిన ౖాజ 9667 ౧. మహేశ్ లు ప్రాసిక్యూషన్ తరఫున హాజరయ్యారు. కేసు పురోగతిలో సహకరించి నేరస్తునికి శిక్ష పడేలా చేసిన వారందరిని అభినందించిన జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్.

# రైతు హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

### బికేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి



**మర్కుక్,, అక్టోబర్ 26, మీడియా టుడే**

వరంగల్ డిక్లరేషన్ సభలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో రైతు సమస్యలపై వినతి పత్రం సమర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా మర్చిపోయిందని, రైతులకు ఇచ్చిన హామీని ఏ ఒక్కటి నెరవేర్చలేదని, రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని ఆరోపించారు. రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తున్నామంటూ చెప్పుకునే ప్రభుత్వం ఎన్ని గంటలు ఇస్తుందో ఆలోచించుకోవాలని, నాణ్యమైన కరెంటు లేక సాగునీరు లేక రైతుల పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వాలు నిలబడవని అన్నారు. ఈరోజు అన్ని మండలాల కార్యాలయాలు రైతుల సమస్యలపై భారతీయ కిసాన్ సంగ్ తరఫున వెనుక పత్రాలు ఇవ్వడం జరుగుతుందని ఇది కేవలం ఆరంభం మాత్రమే అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.కె.ఎస్ జిల్లా సమన్వయ సభ్యులు వీరారెడ్డి, ములుగు మండల్ ప్రెసిడెంట్ చిలుక రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 26:రామన్నపేట,ప్రతినిధి**



సోమవారం రోజు రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు స్థాయికి మించిన మాటలు మాట్లాడడం కనీస అవగాహన లేకుండా సంస్కారం లేకుండా ఇష్టం ఉన్న రీతిలో మాట్లాడడం వారికి తగదు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను విమర్శించే స్థాయి వారికి లేదు ఇకనుంచి బిఆర్ఎస్ పార్టీని గానీ చిరుమర్తి లింగయ్య ను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మండలాధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి,సర్పంచు కోనూరు సాయికుమార్, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు వేమవరం సుధీర్ బాబు,దోమల సతీష్,పున్న వెంకటేశం, ఎండి ఆమీర్,బందల యాదయ్య,జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం,బద్దుల రమేష్, అంతటి రమేష్, నాయకుల ఇడం శ్రీనివాస్,పులిపలుపుల వీరస్వామి,బత్తుల వెంకన్న,ఎడ్ల కృష్ణారెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి, ఆమనగంటి నరసింహ, జెట్టి శివప్రసాద్,గంగుల రాఘవరెడ్డి,అనంత చారి, మహేష్ వెంకటేశం, బొడ్డుపల్లి రాజు,కోనూరు లింగస్వామి,లక్ష్మయ్య, బొడ్డు మల్లయ్య,క్రాంతి కుమార్,మామిళ్ళ కుమార్,ఎండి ఎజాజ్, రాస వెంకటేశ్వర్లు,బిక్షం, రాజిరెడ్డి,నర్రా విజయ్, దండిగా నాగరాజు, నాంపల్లి లింగయ్య శ్రీకాంత్,వెంకన్న, అంజయ్య,సత్తయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్స్ అందజేత

### -సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్

**మర్కుక్,అక్టోబర్ 26, మీడియా టుడే**



మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలోని పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం కర్నపట్ల వీర్ బ్యాక్ కంపెనీ సౌజన్యంతో విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ ను సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్,ప్రధానోపాధ్యాయులు లతీ సైదా ఆధ్వర్యంలో అందజేశారు.అనంతరం సర్పంచ్,ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులతో కలిసి మధ్యాహ్న భోజనం వంటలను తనిఖీ చేశారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మ్యాకల శ్రీనివాస్,దండు కరుణాకర్,ఊళ్లే లావణ్య,కొండనోళ్ల లక్ష్మి నరేష్,కొండనోళ్ల లక్ష్మి,కంపెనీ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదానం చేసినరామన్నపేట పోలీసులు

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 26:రామన్నపేట,ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన పోలీస్‌స్టేషన్ సిబ్బంది రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు,అక్టోబర్ 21న నిర్వహించే పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు,జిల్లా ఏ ఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎస్పీ అక్షాంశ్ యాదవ్,ఐపీఎస్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ, హిమాయత్‌నగర్ వారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిబిరంలో రామన్నపేట పోలీస్‌స్టేషన్‌కు చెందిన పది మంది సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. సీఐ మోలుగు రవి, ఎస్ఐ గోపతి సతీష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడటంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.రక్తదానం చేసిన వారిలో పోలీస్ కానిస్టేబుళు స్వామినాయక్, నరసింహ,హనుమంత్, ప్రవీణ్,లింగస్వామి, శశికాంత్,హోంగార్డు రవి తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాలలో కొనసాగుతున్న భూ సర్వే

**మర్కుక్ అక్టోబర్ 26 మీడియా టుడే**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి,శివారువెంకటాపూర్,అంగడికిష్టాపూర్ గ్రామాల్లో భూముల రీ సర్వే పై ఉత్కంఠ నెలకొంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ-భారతి కార్యక్రమంలో భాగంగా మూడు గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నారు .సోమవారం ఎర్రవల్లి గ్రామ రెవెన్యూ హద్దులు 4.2 కిలోమీటర్ల మేర సర్వే పూర్తి చేసినట్లు సమాచారం.అలాగే శివారు వెంకటాపూర్ గ్రామ హద్దులు,రోడ్డు కలిపి మొత్తం 7.5 కిలోమీటర్ల మేర సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగాఅంగడికిష్టాపూర్ గ్రామంలో ఎమ్మార్వో సరిత పర్యటించి భూ సర్వే క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రస్తుత రీ సర్వే పై కొందరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా,మరికొందరు మాత్రం నిబంధనల ప్రకారం సర్వే చేసి హద్దుల గొడవలు లేకుండా స్పష్టమైన పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరుతున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సర్వే పూర్తి చేస్తున్నామని సర్వేయర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలయ్య,సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ గిరి పర్వత గిరి ప్రదక్షిణ



**రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 26:**
రాయికల్ మండలం మైతాపూర్ శ్రీ గిరి పర్వతంపై కొలువుదీరిన శ్రీ కనుకదుర్గ దేవి ఆలయం వద్ద పౌర్ణమి సందర్భంగా సోమవారం అర్చకులు క్యాసునూరి మఠం జగదేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అమ్మవారి పాటలు, భజనలు చేసుకుంటూ.... మహిళలు మంగళహారతులతో కదలిరాగా ఆద్యాత్మిక వాతావరణంలో గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గోపి మాధవి, గోపి రాజరెడ్డి, దొంగ ప్రణయ్ రెడ్డి, శివనితి రమ్య, కిష్టయ్య, బుస గంగామల్లయ్య, అనుమల్ల రమ సత్యనారాయణ, నేమిళ్ల లత స్వామిరెడ్డి, పుర్రె శ్రీధర్, దొంగ లింగారెడ్డి, కొల్ల విజయ, కృష్ణ రెడ్డి, పాలడుగు సూర్యవ్వ, సంజీవ రెడ్డి, లింగారెడ్డి, గంప అనందం, కొల్ల వేణుగోపాల్, రాజేశం, బాలయ్య, సతీష్, స్వామిరెడ్డి, ఆనందం, చందు, జిల్లాల సుధాకర్, శివనందం, అనిల్, లత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# సన్మానం

**రాయికల్- మీడియా టుడే -అక్టోబర్ 26:**
రాయికల్ మండలం ఆలూరులో సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ కొండపల్లి రవీందర్ రావుతో పాటు ఉప్పుమడుగు పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లను గ్రామ పంచాయతీ పాలకవర్గం, మాజీ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లాల స్వామి, మాజీ సర్పంచులు కొండపల్లి భాగ్యలక్ష్మి భాస్కర్ రావు, మెక్కొండ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సోమిరెడ్డి సురేందర్ రెడ్డి, లాల్చవుల రాజన్న, ఉపసర్పంచ్ చల్ల మహేష్, నర్సారెడ్డి, జీవరత్నం, జ్యోతి, స్వాతి, రోజా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి



**రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 26:**
రాయికల్ మండలం తాట్లవాయి గౌడ సంఘ నాయకులు...జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మల్లేశం, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేందర్ నాయక్, గౌడ సంఘ అధ్యక్షులు బొమ్మకంటి శ్రీనివాస్, సభ్యులు బుర్ర రమేష్, గడ్డం మహేష్, రమేష్, బొమ్మకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 13వినతులు

**రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 26:**




రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణికి 13 వినతులు వచ్చినట్లు ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు. యువ నాయకులు మహమ్మద్ షాకీర్...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కుటుంబ సభ్యుల దృవీకరణ పత్రాల జారీ ప్రక్రియ మండలంలో అసలే ప్రారంభం కాలేదని...వెంటనే ధరఖాస్తు చేసుకున్న వారికి కార్డు అందించాలని, భారతీయ కిసాన్ సంఘ్ తరపున రైతులకు రెండు లక్షల రుణమాఫీ, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, రైతు భరోసా, రైతు కూలీలకు నగదు పథకం, రైతు బీమా, పంటల బీమా, పశువుల బీమాను అమలు చేయాలని, మూతబడ్డ నిజాం చెక్కర ఫ్యాక్టరీ, మెట్టుపల్లి, మెదక్, బోధన్ ఫ్యాక్టరీలను ప్రారంభించాలని వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సీజన్లో వరి సాగు చేయవద్దు

**మహబూబ్ నగర్, అక్టోబర్ 26(మీడియా టుడే ప్రతినిధి):-**
ప్రస్తుత యాసంగిలో ఎలినినో తీవ్ర కరువు నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ.

ప్రస్తుత యాసంగి సీజన్లో ఎలిమినో తీవ్ర కరువు ప్రభావం దృష్ట్యా మహబూబ్ నగర్ జిల్లాలోని రైతు సోదరులు ఈ యాసంగి సీజన్లో వరి సాగు చేయవద్దు. ప్రస్తుత సీజన్ లో ఎలినినో తీవ్ర కరువు ప్రభావం దృష్ట్యా ఎక్కువ ఉష్ణోగ్రతలు, వడగాల్పులు ఉంటాయి. ఏలినోవో పరిస్థితుల ప్రభావంతో మామూలు సీజన్లో కంటే ఇప్పుడు సాగు చేసి పంటలకు మూడు రెట్లు నీటి వినియోగం అధికంగా అవుతుంది తద్వారా భూగర్భ జలాలు తొరగా క్రిందికి ఇంకిపోతాయి. ఏలినినో తీవ్ర కరువు వలన వర్షాలు లేక రిజర్వాయర్ లో నీరు లేనందున పంటలకు ఈ సీజన్లో కాలువ ద్వారా నీటి సరఫరా ఉండదు మరియు వర్షాలు లేనందున జలవిద్యుత్ శక్తి ఉత్పత్తి లేక మరియు దానికి తోడు విధ్యుత్ వినియోగం చాలా ఎక్కువ అవడం, ఆ ఉన్న కొద్దిపాటి బోర్లలోని నీటితో పంటలు సాగు చేయాలంటే విద్యుత్ శక్తి అంతరాయం మోటార్స్ / పంపు సెట్లు పనిచేయవు. వరి పంట విషయానికి వస్తే ఏదో ఉన్న నీటితో ఇప్పుడు నాట్లు వేసిన, చిరు పొట్ట దశ నుండి నీటి అవసరం అధికంగా అవుతుంది తద్వారా నీరు లేక పంట ఎండిపోయి పూర్తి పంట నష్టం జరుగుతుంది. ప్రస్తుత పరిస్థితు పరిస్థితులలో ఎట్టి పరిస్థితి లో వరి సాగు చేయవద్దు తప్పనిసరిగా స్వల్పకాలిక ఆరుతడి పంటల సాగే శ్రీరామరక్షని మరువకండి.ఒకవేళ ఆరుతడి పంటల సాగు వీలుకానప్పుడు భూమిని పడవా ఉంచుకున్న పరవాలేదు కానీ ఎట్టి పరిస్థితుల్లో వరి పంట వేసి అది చేతికి అందక, కోరిక కష్టాలు నష్టాలు తెచ్చుకోవద్దని అందరు రైతు సోదరులకు విజ్ఞప్తి ప్రస్తుత కాలనుకున్నంగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.

# ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి



## ప్రతి ఒక్కరి బాధ్యత సర్పంచ్ బుల్లె రాణి మల్లేశం

**మర్కుక్, అక్టోబర్ 26, మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం లో మర్కుక్ గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంట్లో, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మర్కుక్ సర్పంచ్ బుల్లె రాణి మల్లేష్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న కామన్ సోక్‌పిట్స్ (సామూహిక ఇంకుడు గుంతలను) ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కామన్ సోక్‌పిట్స్‌తో పాటు ప్రతి ఇంటి వద్ద హౌస్ సోక్‌పిట్స్ ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇళ్ల నుంచి వృథాగా బయటకు వెళ్లే నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు భూగర్భ జలాలను పెంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో నీటి సంరక్షణకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

# న్యాయ అవగాహన సదస్సు

## “సురక్ష బచ్ పన్ అభియాన్-బాలల హక్కుల మరియు

## పిఓసి ఎస్ఓ చట్టం 2012 పై న్యాయ అవగాహన సదస్సు




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 26:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సోమవారం రోజు “సురక్ష బచ్‌పన్ అభియాన్ - బాలల హక్కులు మరియు పిఓసిఎస్ఓ చట్టం - 2012” పై న్యాయ అవగాహన సదస్సును అత్యంత ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ మరియు చైర్మన్, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ,రామన్నపేట శ్రీమతి జి. సవిత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే తమ హక్కులు, చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని,బాలికల భద్రత సమాజ బాధ్యత అని పిలుపునిచ్చారు.?ఈ సదస్సులో విద్యార్థినులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అంటే ఏమిటో వివరించడమే కాకుండా,ఆపదలో ఉన్నప్పుడు తక్షణ సహాయం కోసం చైల్డ్ లైన్ 1098,పోలీస్ హెల్ప్ మరియు 15100 నంబర్లను ఉపయోగించుకునే విధానాన్ని తెలియజేశారు.అలాగే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మరియు ఇంటర్నెట్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి మరియు ఇతర వక్తలు విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు చేస్తూ --- విద్యార్థులు సోషల్ మీడియాను కేవలం జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, భవిష్యత్తులో తమ జీవిత లక్ష్యాలను చేరుకోవడానికి మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు.ఎలాంటి డిస్ట్రాక్షన్స్ పెట్టుకోకుండా కేవలం చదువులపై పూర్తి శ్రద్ధ వహించి ఉన్నత చదువులు చదవాలని, తమ తల్లిదండ్రుల కోరికలను నెరవేర్చి ఒక మంచి వ్యక్తిగా సమాజానికి ఉపయోగపడాలని,దేశ పురోగతికి పాటుపడాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్, న్యాయవాదులు జినుకల ప్రభాకర్,మామిడి వెంకట్ రెడ్డి,సతీష్ రెడ్డి,కునూరు శ్రీనివాస్,పారా లీగల్ వాలంటీర్ కె.యాదగిరి, పారా లీగల్ ఎయిడ్ క్లినిక్ డిపార్ట్‌మెర్ కె.శ్రీశైలం, పోలీస్ శాఖ మరియు చైల్డ్ లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.? పాఠశాల,ప్రిన్సిపల్ వెలిమినేటి మల్లేష్,వైస్ ప్రిన్సిపల్ అస్మా,హాజరై, సదస్సు నిర్వహించిన మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నాగరాజు, ముత్యాలు, స్వామి, సాయివిద్యాసాగర్, సుధారాణి,శాంతి, సునీత,అనిత,రాజేశ్వరి, సరిత, పారిజాత, పావని, సాహితి,ఉమా,గాయత్రి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బుడగ జంగాల పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం

## -విద్యను అభ్యసించే వారికి అండగా ఉంటా --కమ్యూనిటీ హాల్‌ను అన్ని వసతులతో నిర్మిస్తాం

## -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, అక్టోబర్26(మీడియా టుడే):-**
బుడగ జంగాల కుటుంబాల ఐక్యతకు, అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, ప్రతి కుటుంబంలోని పిల్లలు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని న్యూ మోతినగర్‌లో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.30 లక్షలతో నిర్మించనున్న బుడగ జంగం కమ్యూనిటీ హాల్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బుడగ జంగాల కుటుంబాలన్నీ పండుగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల సమయంలో ఒకచోట చేరి ఆత్మీయంగా గడిపేందుకు అన్ని వసతులతో కూడిన విశాలమైన కమ్యూనిటీ హాల్ అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యమైన భవనాన్ని నిర్మిస్తామని, అవసరమైతే అదనపు నిధులు కూడా సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. నిర్మాణ వ్యయం పెరిగినా అదనపు నిధులు అందించే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. రాబోయే పండుగ నాటికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్‌కు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బుడగ జంగాల కుటుంబాలు తమ పిల్లలకు విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాలను అందించాలని ఎమ్మెల్యే సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానం, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, నర్సింగ్, బయోటెక్నాలజీ వంటి కోర్సుల్లో పిల్లలను చదివించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రోత్సహించాలని కోరారు. బుడగ జంగాల యువతలో మంచి ప్రతిభ, వాక్చాతుర్యం, నేర్చుకునే సామర్థ్యం ఉన్నాయని, వాటికి సాంకేతిక విద్యను జోడిస్తే వివిధ రంగాల్లో రాణించగలరని అన్నారు. పేద విద్యార్థులకు కేజీ నుంచి డిగ్రీ వరకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గురుకులాలు, ఎస్సీ హాస్టళ్లు, మోడల్ స్కూళ్లలో పిల్లలను చేర్పించి మెరుగైన విద్యను అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. మంచి కళాశాలల్లో ప్రవేశాలు పొందే విద్యార్థులకు కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సంప్రదాయ వృత్తులపై మాత్రమే ఆధారపడకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. పెద్దలు తమ పిల్లలు, మనవళ్లకు విద్య ప్రాధాన్యతను వివరించి, తమ తరానికి ఎదురైన ఇబ్బందులు భవిష్యత్తు తరాలకు ఎదురుకాకుండా చూడాలని అన్నారు. బుడగ జంగాల కుటుంబాలు ఐక్యంగా ఉంటూ విద్యకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ పేద కుటుంబాల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తోందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సొంతంగా చిన్న స్థలం ఉన్నవారు కూడా ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. సొంత స్థలం కుటుంబానికి శాశ్వత ఆస్తిగా నిలుస్తుందని, వీలైనంత వరకు స్థలం కొనుగోలు చేసుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు దేప్లీ మేఘ్యానాయక్, తిరుమల వెంకటేష్, మధు మోహన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్ అలీ, నాయకులు రాములు యాదవ్, మైత్రి యాదయ్య, జాజిమొగ్గ నర్సింహులు, అబ్దుల్ హక్, రఘువ, చంద్రమౌళి, సిరిగిరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి జీవితం ఆయన రచనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

## భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు




**భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే అక్టోబర్ 26**
మహర్షి వాల్మీకి జీవితం, ఆయన రచనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, జ్ఞానం, కృషి, మంచి ఆలోచనలతోనే మనిషి జీవితంలో గొప్ప మార్పు సాధ్యమవుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి ప్రాచీన భారతీయ సంస్కృతి, సాహిత్యానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. ఆదికవి వాల్మీకి రచించిన రామాయణ మహాకావ్యం ప్రపంచ సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిందని, ధర్మం, సత్యం, న్యాయం, నైతిక విలువలు, మానవతా దృక్పథం వంటి గొప్ప జీవన సూత్రాలను సమాజానికి అందించిందని తెలిపారు. వేల సంవత్సరాల క్రితం రచించిన రామాయణం నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు.మహర్షి వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలు, ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, అవకాశాలు కల్పిస్తూ సామాజిక సమానత్వం సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, జ్ఞానంతోనే మనిషి జీవితంలో ఉన్నతమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. జ్ఞానాన్ని సంపాదించడంతో పాటు దానిని ఆచరణలో పెట్టినప్పుడే వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మనిషిలో మంచి ఆలోచనలు, సానుకూల దృక్పథం పెరిగినప్పుడే సమాజంలో కూడా మంచి మార్పు వస్తుందని తెలిపారు.మహర్షి వాల్మీకి జీవితం నుంచి కరుణ, దయ, ప్రేమ, సహనం వంటి మానవీయ విలువలను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. మనుషులతో పాటు పశుపక్ష్యాదులు, సమస్త జీవరాశుల పట్ల దయ, ప్రేమ కలిగి ఉండాలని, ప్రతి జీవికి ఈ ప్రపంచంలో జీవించే హక్కు ఉందనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. మానవత్వం, నైతిక విలువలను జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నప్పటికీ మానవీయ విలువలు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎప్పటికీ శాశ్వతంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మన గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వాటిలోని మంచిఅంశాలనుభావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమలోని చెడు లక్షణాలను తగ్గించుకొని మంచి గుణాలను అలవర్చుకుంటూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు.మహర్షి వాల్మీకి ఆశయాలు, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని నైతిక విలువలు, మానవత్వం, సామాజిక సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఇందిర, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వాల్మీకి బోయ జిల్లా అధ్యక్షులు దేశెట్టి గోపాల్, పట్టణ అధ్యక్షుడు మేకల కనకయ్య, రేపాక గ్రామ సర్పంచ్ గుల్ల తిరుపతి, అంబటిపల్లి సర్పంచ్ గుజ్జల శంకర్, మాధవి, శ్రీను మరియు జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధి సత్యనారాయణ, జిల్లాలోని వివిధబీసీసంఘాలప్రతినిధులు పాల్గొని విజయవంతం చేసినందుకు జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కృతజ్ఞతలు తెలిపారు.

# లోధి సమాజం దేశ రక్షణలో ప్రాణాలర్పించే గొప్ప సమాజం

## హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

## విజయవంతంగా ముగిసిన అఖిల భారతీయ లోధి మహాసభలు

## రాణి అవంతీబాయి విగ్రహం నుంచి దూల్‌పేట్ వరకు కంటిపాపలా సాగిన భారీ శోభాయాత్ర



**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 26**
హైదరాబాద్, దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసే గొప్ప చరిత్ర లోధి క్షత్రియ సమాజానిదని, వీరనారి రాణి అవంతీబాయి త్యాగఫలమే దానికి నిదర్శనమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.జుమేరాత్ బజార్‌లోని రాణి అవంతీబాయి విగ్రహ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు బండారు దత్తాత్రేయతో పాటు కేంద్ర సహాయ మంత్రి బి.ఎల్. వర్మ, డాక్టర్ భగవంతరావు, మాజీ కార్పొరేటర్లు పరమేశ్వరి సింగ్, లాల్ సింగ్, జి. ముకేష్ సింగ్ తదితరులు హాజరయ్యారు. నాయకులు ముందుగా రాణి అవంతీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. “లోధి సమాజం కేవలం ఉద్యోగాలు చేయడం పైనే ఆధారపడకుండా, ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. సమాజంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటైతేనే దేశ సంపద పెరుగుతుంది” అని ఆకాంక్షించారు.అఖిల భారతీయ లోధి-లోధా-లోధి మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ సింగ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ మహాసభకు కేంద్ర సహాయ మంత్రి బి.ఎల్. వర్మ, జాతీయ అధ్యక్షుడు-ఎమ్మెల్యే విపిన్ కుమార్ వర్మ (డేవిడ్), మధ్యప్రదేశ్ మంత్రి ప్రహ్లాద్ పటేల్, ఉత్తరప్రదేశ్ మాజీ మంత్రి జాలిమ్ సింగ్ పటేల్, మాజీ మంత్రి డాక్టర్ రవి హాజరుకావడం గొప్ప విషయమని పేర్కొన్నారు.నేత్రపర్వంగా భారీ శోభాయాత్ర ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ సింగ్ మాట్లాడుతూ.. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రజాప్రతినిధులు, ప్రతినిధులు ఈ మహాసభకు విచ్చేసి విజయవంతం చేశారన్నారు.జుమేరాత్ బజార్‌లోని రాణి అవంతీబాయి విగ్రహం నుండి దూల్‌పేట్‌లోని రాణి అవంతీబాయి భవన్ వరకు గుర్రం బగ్గీలో రాణి అవంతీబాయి విగ్రహాన్ని ఉంచి భారీ శోభాయాత్ర నిర్వహించినట్లు తెలిపారు.యాత్ర పొడవునా నిర్వాహకులు స్వాగత వేదికల నుంచి పూల వర్షం కురిపించారు. మహిళలు, యువతీ యువకులు తలపాగాలు ధరించి “జై బోలో రాణి అవంతీబాయి” అంటూ చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి.ఈ కార్యక్రమంలో మహాసభ జనరల్ సెక్రెటరీ శైలేందర్ సింగ్, ఠాకూర్ జితేందర్ సింగ్, యూత్ ప్రెసిడెంట్ దీపక్ సింగ్, మహిళా అధ్యక్షురాలు లీనా సింగ్, జనరల్ సెక్రెటరీ నిషా సింగ్, కోశాధికారి అంజురాణి, ఉపాధ్యక్షురాలు పూజా సింగ్, దినేష్ సింగ్, పప్పు మాత్రే, ప్రశాంత్ సింగ్, రోహన్ సింగ్, సోమరాజు సింగ్, నరసింహ, గోవింద్ రాఠీ, ఉపేందర్ సింగ్ తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో లోధి సమాజ ప్రతినిధులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# విద్యుత్తు షాక్‌తో మహిళ మృతి

- నీళ్లు వేడి చేస్తుండగా విషాదం - స్టీల్ మగ్గుతో నీళ్లు తీస్తుండగా ప్రమాదం
- బోరబండలో ఆయేషా సిద్దిఖా దుర్మరణం - రెండేళ్ల క్రితమే వివాహం.. ఏడాది వయసున్న కుమారుడు

**హైదరాబాద్, అక్టోబర్ 26 :**
హీటర్‌తో నీళ్లు వేడి చేస్తుండగా విద్యుత్తు షాక్ తగిలి ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన హైదరాబాద్‌లోని బోరబండ ప్రాంతంలో చోటుచేసుకుంది. భరత్‌నగర్‌లోని ఉస్మాన్ ఇంట్లో అద్దెకు ఉంటున్న ఆయేషా సిద్దిఖా (26) సోమవారం నీళ్లు వేడి చేసుకునే క్రమంలో ప్రమాదానికి గురైంది. ఇంట్లో బకెట్‌లో నీళ్లు వేడి చేసేందుకు విద్యుత్తు హీటర్‌ను ఉపయోగిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. రోజువారీ పనుల్లో భాగంగా నీళ్లు వేడి చేసుకుంటుండగా అనుకోకుండా విద్యుత్తు ప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. నీళ్లు వేడెక్కిన తర్వాత బకెట్‌లోని నీటిని స్టీల్ మగ్గుతో తీసే ప్రయత్నం చేసిన సమయంలో ఆయేషాకు విద్యుత్తు షాక్ తగిలినట్లు తెలుస్తోంది. విద్యుత్తు హీటర్ వినియోగంలో ఉన్నప్పుడు నీటిని తాకడం, లోహపు వస్తువులతో నీటిని తీసేందుకు ప్రయత్నించడం ప్రమాదకరంగా మారవచ్చు. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర విద్యుత్తు షాక్ తగలడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. హీటర్‌లో విద్యుత్తు లీకేజీ జరిగిందా, విద్యుత్తు తీగలు లేదా ఇతర పరికరాల్లో లోపాలున్నాయా అనే అంశాలను పరిశీలించాల్సి ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో ఆయేషా భర్త అబ్దుల్ రవూఫ్ ఇంటి బయట ఉన్నట్లు తెలిసింది. ఇంట్లో భార్య విద్యుత్తు ప్రమాదానికి గురై మరణించిందన్న సమాచారం కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. స్థానికులు ఘటన గురించి తెలుసుకుని అక్కడికి చేరుకున్నారు. చిన్న వయసులోనే మహిళ ప్రాణాలు కోల్పోవడంతో పరిసర ప్రాంతాల్లో విషాదం నెలకొంది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించేందుకు పోలీసులు స్థానికులను, కుటుంబ సభ్యులను విచారిస్తున్నట్లు సమాచారం. ఆయేషా సిద్దిఖాకు రెండేళ్ల క్రితమే వివాహమైంది. ఈ దంపతులకు ఏడాది వయసున్న కుమారుడు ఉన్నాడు. చిన్నారి తల్లి మరణించడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబానికి ఆధారంగా ఉన్న మహిళ ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడంతో బంధువులు, స్థానికులు విచారం వ్యక్తం చేశారు. విద్యుత్తు పరికరాలను ఉపయోగించే సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారుతుందని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. ముఖ్యంగా నీరు, విద్యుత్తు ఒకేసారి ఉండే పరిస్థితుల్లో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యుత్తు హీటర్ పనిచేసిన తీరు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, ఇతర సాంకేతిక అంశాలపై విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. విద్యుత్తు హీటర్‌తో నీళ్లు వేడి చేసేటప్పుడు పరికరాన్ని ఆపివేసి, విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిన తర్వాతే నీటిని తీసుకోవాలి. తడి చేతులతో విద్యుత్తు పరికరాలను తాకకూడదు. నాణ్యమైన పరికరాలను ఉపయోగిస్తూ విద్యుత్తు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి.

# ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై వివాదం

- ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ ఫిర్యాదు
- ఓట్ల నమోదు ప్రక్రియలో అక్రమాలంటూ ఆరోపణలు
- రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిపై ఫిర్యాదు చేసిన నేతలు
- సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి



**హైదరాబాద్, అక్టోబర్ 26:**
ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయంటూ భారత రాష్ట్ర సమితి ప్రతినిధి బృందం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేసింది. హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఆయనను కలిసిన బీఆర్ఎస్ నాయకులు, ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి తమకు అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలను వివరించినట్లు సమాచారం. కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలు చోటుచేసుకోకుండా ఎన్నికల అధికారులు పర్యవేక్షించాలని కోరారు. ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఎన్నికల ప్రధానాధికారిని కోరింది. ఓటర్ల నమోదు విషయంలో ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం ఓటు హక్కు కల్పించాలని విజ్ఞప్తి చేసింది. అదే సమయంలో అనర్హుల పేర్లు నమోదు చేయడం లేదా నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ల జాబితాలో మార్పులు చేయడం వంటి చర్యలు జరిగితే వాటిని గుర్తించి అడ్డుకోవాలని పేర్కొంది. ఈ వ్యవహారంలో తమ ఆరోపణలపై ఆధారాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈ ప్రతినిధి బృందంలో బీఆర్ఎస్ న్యాయ విభాగం బాధ్యుడు సోమ భరత్‌కుమార్, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్, మాజీ వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రధానాధికారిని కలిసి ఫిర్యాదు అందజేసిన అనంతరం ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటున్న నేపథ్యంలో ఈ ఫిర్యాదు చర్చకు దారితీసింది. అయితే బీఆర్ఎస్ చేసిన ఆరోపణలపై సంబంధిత అధికారుల విచారణ అనంతరం వాస్తవాలు వెల్లడికావాల్సి ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల జాబితా కీలక పాత్ర పోషిస్తుంది. అర్హత కలిగిన ఓటర్ల పేర్లు నమోదు కావడం, దరఖాస్తుల పరిశీలన నిబంధనల ప్రకారం జరగడం, అభ్యంతరాలకు తగిన పరిష్కారం చూపడం ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమైన అంశాలు. ఈ నేపథ్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియపై రాజకీయ పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తే ఎన్నికల అధికారులు వాటిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఓటర్ల జాబితాలో తప్పులు ఉన్నాయనే ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత రికార్డులు, దరఖాస్తులు, ఆధారాలను పరిశీలించడం ద్వారా వాస్తవ పరిస్థితిని నిర్ధారించవచ్చు.బీఆర్ఎస్ ప్రతినిధి బృందం చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కోరింది. అయితే కాంగ్రెస్ అభ్యర్థిపై చేసిన ఆరోపణలు ఇంకా స్వతంత్రంగా నిర్ధారణ కాలేదు. ఎన్నికల అధికారులు పరిశీలన చేపట్టి వాస్తవాలను వెల్లడించిన తర్వాతే ఈ వ్యవహారంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగడం ప్రజాస్వామ్య ఎన్నికల విశ్వసనీయతకు కీలకమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అర్చన మృతి

**హైదరాబాద్, అక్టోబర్ 26:**



హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అర్చన చౌదరి మాలిక్ ఆత్మహత్య ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. అర్చన మరణానికి ముందు తనకు వీడియో కాల్ చేసిందని ఆమె ప్రియుడు భండారి విమల్ పోలీసుల కు తెలిపినట్లు తెలిసింది. ఆదివారం అర్ధరాత్రి సుమారు 2.30 గంటల సమయంలో ఈ కాల్ వచ్చినట్లు అతడు వెల్లడించినట్లు సమాచారం. తల్లితో కలిసి ఓ శుభకార్యం కోసం చేర్యాలకు వెళ్తున్న సమయ ంలో అర్చన నుంచి వీడియో కాల్ వచ్చిందని తెలిపాడు. ఆ సమయంలో ఆమె తనను పెళ్లి చేసుకోకపోతే ఉరివేసుకుంటానని హెచ్చరించినట్లు విమల్ పేర్కొన్నట్లు సమాచారం. ఈ పరిణామాలు అర్చన మృతి కేసులో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. విమల్ తెలిపిన వివరాల ప్రకారం, వీడియో కాల్‌లో అర్చన ఫ్యాన్‌కు చున్నీ కట్టినట్లు చూపిస్తూ తనను పెళ్లి చేసుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటానని చెప్పినట్లు వెల్లడించాడు. ఆ మాటలు చెప్పిన వెంటనే ఆమె కాల్‌ను ముగించిందని తెలిపాడు. అనంతరం తాను పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ అర్చన స్పందించలేదని పేర్కొన్నాడు. దీంతో ఆమె భద్రతపై ఆందోళనకు గురై వెంటనే మాదాపూర్‌లోని ఆమె నివాసానికి బయలుదేరినట్లు తెలిపాడు. ఈ వివరాలను పోలీసులు నమోదు చేసుకుని, అర్చన మరణానికి ముందు చోటుచేసుకున్న పరిణామాలపై విచారణ జరుపుతున్నట్లు సమాచారం. తెల్లవారుజామున సుమారు 5.30 గంటలకు అర్చన నివాసానికి చేరుకున్నానని విమల్ పోలీసులకు తెలిపినట్లు తెలిసింది. ఇంటి తలుపులు లోపలి నుంచి తాళం వేసి ఉండటంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించినట్లు వెల్లడించాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని తలు పులు తెరిచి లోపలికి వెళ్లగా అర్చన ఉరివేసుకున్న స్థితిలో కనిపించినట్లు తెలిపాడు. అనంతరం పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి అవసరమైన ఆధారాలను సేకరించారు. అర్చన మృతికి దారితీసిన పరిస్థితులు, ఆమె చివరిసారిగా ఎవరితో మాట్లాడింది, మరణానికి ముందు ఏం జరిగింది అనే అంశాలపై విచారణ కొనసాగిస్తున్నారు. అర్చనతో ఉన్న సంబంధం నేపథ్యంలో విమల్ తన భార్యకు విడాకులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. ఈ సంబంధానికి సంబంధించిన అంశాలు, వివాహం విషయంలో ఇద్దరి మధ్య ఏవైనా విభేదాలు ఉన్నాయా, అర్చన మానసిక పరిస్థితిపై ప్రభావం చూపిన ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణాల్లో పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. వీడియో కాల్‌కు సంబంధించిన వివరాలు, ఫోన్ సంభాషణలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించడం ద్వారా ఘటనకు ముందు చోటుచేసుకున్న పరిణామాలను నిర్ధారించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే విమల్ తెలిపిన వివరాలన్నీ స్వతంత్రంగా ధ్రువీకరించాల్సి ఉంది.మాదాపూర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. యువతి మరణానికి గల పూర్తి కారణాలను నిర్ధారించేందుకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. సంబంధాల నేపథ్యంలో తలెత్తిన విభేదాలు ఈ ఘటనకు కారణమయ్యాయా లేదా ఇతర పరిస్థితులు ఏమైనా ఉన్నాయా అనే అంశాలు విచారణలో తేలాల్సి ఉంది. అర్చన మరణానికి సంబంధించి ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక వివరాలను పరిశీలించిన అనంతరం పోలీసులు తదుపరి చర్యలు తీసుకోనున్నారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఘటనకు సంబంధించిన ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించరాదని గమనించాలి.

# హైదరాబాద్‌లో బాలిక అదృశ్యం

- 13 ఏళ్ల సమ్రీన్ బేగం కోసం గాలింపు
- అక్టోబర్ 24 నుంచి కనిపించకుండా పోయిన బాలిక
- మహిళతో కలిసి వెళ్లినట్లు సీసీటీవీలో గుర్తింపు
- కుమార్తె ఆచూకీ కోసం తల్లి విజ్ఞప్తి



**హైదరాబాద్, అక్టోబర్ 26:**
హైదరాబాద్ పాతబస్తీలోని యాకుత్‌పురా ప్రాంతంలో 13 ఏళ్ల బాలిక అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. రైనీ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమన్‌నగర్‌కు చెందిన సమ్రీన్ బేగం అక్టోబర్ 24వ తేదీ మధ్యాహ్నం నుంచి కనిపించకుండా పోయింది. తన కుమార్తె కనిపించడం లేదంటూ తల్లి అంబ్రీన్ బేగం పోలీసుల ను ఆశ్రయించారు. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ బాలిక ఆచూకీ లభించకపోవడ˘ంతో ఆందోళనకు గురయ్యారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక ఎక్కడికి వెళ్లింది, ఆమె అదృశ్యానికి దారితీసిన పరిస్థితులేమిటనే అంశాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. అక్టోబర్ 24వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సమ్రీన్ కనిపించడం లేదని ఆమె తల్లి అంబ్రీన్ బేగం ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలిక అదృశ్యమైన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసినవారి ఇళ్లలో వెతికారు. అయినప్పటికీ ఎలాంటి సమాచారం లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు బాలిక వివరాలను నమోదు చేసుకుని, ఆమె ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బాలికకు సంబంధించిన సమాచారం తెలిసినవారు పోలీసులకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు పరిసర ప్రాంతాల్లోని నిఘా కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. ఈ క్రమంలో మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో సమ్రీన్ ఓ మహిళతో కలిసి వెళ్తున్నట్లు దృశ్యాల్లో గుర్తించినట్లు సమాచారం. ఆ మహిళ ఎవరు, బాలికతో ఆమెకు ఉన్న పరిచయం ఏమిటి, వారు ఏ దిశగా వెళ్లారనే అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. అందుబాటులో ఉన్న దృశ్యాలను విశ్లేషిస్తూ బాలిక ఆచూకీ తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మహిళతో కలిసి వెళ్లినట్లు కనిపించినప్పటికీ, ఆమె వివరాలు, బాలిక అదృశ్యానికి సంబంధించిన పూర్తి కారణాలు ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది.తన కుమార్తెను గుర్తించేందుకు సహకరించాలని కోరుతూ అంబ్రీన్ బేగం ఓ వీడియో ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. తన కుమార్తె ఆచూకీ తెలిసినవారు ముందుకు వచ్చి సమాచారం అందించాలని ఆమె కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి కూడా ఈ విషయం చేరడంతో బాలికను గుర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు తమ కుమార్తె సురక్షితంగా తిరిగి రావాలని ఆశిస్తున్నారు. బాలిక అదృశ్యానికి సంబంధించిన సమాచారాన్ని వివిధ మార్గాల్లో సేకరిస్తూ పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.సమ్రీన్ బేగం ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు సమాచారం. నిఘా కెమెరాల దృశ్యాలు, స్థానికుల సమాచారం, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ బాలికను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. బాలికను ఎవరైనా చూసినట్లయితే లేదా ఆమెకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారుల అదృశ్యం వంటి ఘటనల్లో సమయానికి సమాచారం అందించడం, పోలీసులకు సహకరించడం ఎంతో ముఖ్యమని అధికారులు సూచిస్తున్నారు. సమ్రీన్ ఆచూకీకి సంబంధించి అధికారికంగా మరిన్ని వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

# తుమ్మిడిహెట్టి బ్యారేజీపై..

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ, మహారాష్ట్ర మధ్య చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు బలంగా ఉన్నాయని గుర్తుచేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతంలోని గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, కొమురం భీమ్ సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాటాన్ని గుర్తుచేశారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు సాగునీరు, తాగునీటి సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని, వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి రెండు రాష్ట్రాలు కలిసి పనిచేయాలని కోరారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయాల అభివృద్ధి కూడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు ప్రయోజనం కలిగిస్తుందని వివరించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కేవలం నీటిపారుదల ప్రాజెక్టు మాత్రమే కాకుండా రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే కీలక ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమం, వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రతిపాదనకు సహకరించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు..తెలంగాణ ప్రతిపాదనపై దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందిస్తూ బ్యారేజీ ఎత్తు పెంపు అంశాన్ని మరోసారి పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే మహారాష్ట్ర ప్రజలకు, వ్యవసాయ భూములకు ఎలాంటి ప్రతికూల ప్రభావం కలగకుండా సాంకేతిక, పర్యావరణ, పరిపాలనాపరమైన అంశాలను సమగ్రంగా అధ్యయనం చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీని ఏర్పాటు చేసి బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, ముంపునకు గురయ్యే భూముల విస్తీర్ణం, పరిహారం వంటి అంశాలను పరిశీలించాలని ప్రతిపాదించారు. అవసరమైన అధ్యయనాల్లో కేంద్ర జల సంఘం పాత్రను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అధికారులు, సాంకేతిక నిపుణులు పరస్పరం సంప్రదింపులు జరిపి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అభిప్రాయపడ్డారు. అయితే 152 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి తుది అనుమతి లభించినట్లు ఈ సమావేశం ద్వారా నిర్ధారణ కాలేదు. అధికారుల అధ్యయనం, తదుపరి చర్చల అనంతరం ప్రాజెక్టు విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.